శా|| శ|| 1474 (1551 క్రీ.శ.) విరోధికృతు - వైశాఖ - శు 15 శ్రీ పర్వత శ్రీ స్వయుంభూ శ్రీలింగల చక్రవర్తి శ్రీ మన్మల్లికార్జున మహారాజు దేవదివ్య శ్రీపాదపద్మారాధకులైన శ్రీ కైలాసంమీది దేవాపృథివి మహామహత్తు ముఖ్యమైన శ్రీ అజాతి వీరశైవ భిక్షావృత్తి అయ్యవారు కరివీరం వడెయ్యలకు పాలించి యిచ్చిన భూదాన ధర్మశాసన పత్రం. దానమొసంగబడిన భూమియొక్క సరిహద్దులు నిర్ణయింప బడినయున్నది. ఈ దానమునందు భక్తులకు అన్నశాంతి చేసికొనియుండ వలయునని చెప్పబడినది.

ఈ శాసనము కోటకు తూర్పున పేటలో శిద్దేశ్వర గుడికి దక్షిణ భాగమున నున్నట్లు చెప్పబడినది.

M.1297 నాగులుంటి (శిద్ధాపురం తాలుక)

(Nagulunti (Siddapuram Taluk))

Fol.75: In S.S. 1546 (1624 A.D.) Rakthakshi - Jyeshta Suddha Panchami) while Srimad Rajadhiraja Raja Parmeswara Sri Virapratapa Sri Vira Ramadeva Maharaja was reigning at Penugonda Bonthali Nagasetti son of Devisett and grandson of Nagasetti has endowed the following.

a. A Silamandapam near the eastern gopuram in the prakaram of Sri Virabhadra Devara of nagulunti.

b. Established the temples of Kasi Visveswara and Kalayan Basaveswara.

c. For conducting Nivedya Deeparadhana donated some lands, two copper vessels for Abhishekam and plates etc of Nivedya Samrpana, to the above said temples.

This sasanam is said to have been in the temple of Sri Viribhadra outside the gopuram.

శా॥ శ॥ 1546 (1624 క్రీ.శ.) రక్తాక్షి - జ్యేష్ఠ శుద్ధ శ్రీ మద్రాజాదిరాజ రాజ పరమేశ్వర శ్రీ వీరప్రతాప శ్రీ వీరరామ దేవరాయలు వారు పెనుగొండ పురమందు రాజ్యమేలుచుండగా వైశ్యకుల పవిత్రులు బొంతలి నాగిశెట్టి పౌత్రుడు, దేవిశెట్టి గారి పుత్రుడు నాగశెట్టిగారు చేసిన ధర్మశాసన క్రమం.

1. శ్రీశైల శిద్ధాపురం నాగులుంటి వీరభద్ర దేవర ప్రాకారమందు తూర్పుగోపుర సమీపమున శిలామండపమును కట్టించిరి.
2. కాపీ విశ్వేవ్వర, కల్యాణ బసవేశ్వర గుడి ప్రతిష్ఠచేసి నైవేద్య దీపారాధనలకు కొంత భూమి, రెండు రాగిబిందెలు, కంచుప ళ్ళెము, దూపాల్ని మున్నగునవి సమర్పించిరి. భూభాగము యొక్క వివరములిందు గలవు.

ఈ దానశాసనము నాగులుంటి వీరభద్ర గుడిద్వార గోడపురం వెలుపట నిట్లిందు పేర్కొనబడినది.

Fol.76: There is one broken sasanam. The particulars of which could not be understood.

ఇందు పగిలిన శాసనమొందు గలదు. అందు వ్రాయబడిన విషయములు తెలియుటలేదు.

ఈ శాసనము దేవాలయము దక్షిణ ద్వారమునకు వెలుపట నుండునట్లు చెప్పబడినది.

M.1298 శిద్ధాపురం గ్రామములోని శాసనములు (Siddāpuram Sāsanams)

In S.S. 1515 (1593 A.D.) Vijaya Sravana Suddha Panchami Sri Vira Saivasiddha Bhikshavritti Iyahvaru of Srisailam donated this Danasasanam to Gudivari Erracennappa. By this the donee was authorised to be the headman for the temple of Ankalamma of Siddapuram village and as such was entrusted some landed properly the produce of which he should utilise for conducting nitya puja

to the said deity. It is said here that this is only a renewal of the old authority, which was disturbed during the Muslim invasion of the country. The extent of gift land is mentioned herein with the respective boundaries.

This sasanam is said to have been in the temple of Sri Ankalamma towards east of the village on the way to Srisaila Parvatam.

శా॥ శ॥ 1515 (1593 క్రీ.శ.) విజయ శ్రావణ శుద్ధ శ్రీ మన్మల్లికార్జున దేవదివ్య శ్రీ పాదపద్మారాధకులైన శ్రీ వీరశైవ శిద్ధ భిక్షావృత్తి అయ్యవారు గుడిపాడి యర్రచెన్నప్పకు నొసంగిన దానపత్రము. ఇందు దాత ప్రతిగ్రహీతకు శ్రీ శిద్ధాపురం అంకాళమ్మకు దేవళమునకు జెందిన వీరమడి స్థళమున్ను మఱియు తత్సంబంధమైన దానికి కట్నముల వగైరాలున్ను, శిద్ధాపురమునకు చెల్లివచ్చె ఆ దేవళమునకు పెద్ద తనమున్ను, మతల నొసంగినట్లిందు గలదు. వరిమల్లి సరిహద్దులును వాని విస్తీర్ణమును నిందుగలవు. ఆ మర్యాదలను పొంది ప్రతిగ్రహీత ఆ దేవతలకు నిత్య నైవేద్య దీపారాధనలు చేయించ వలసినదని పేర్కొనబడినది. మరియు నీ మర్యాద మొదటనుండి నట్లును, తురకీల దాడిలో పోగొట్టబడినట్లును, ఇప్పుడు పునః నొసంగ బడినట్లును నిందు చెప్పబడినది.

ఈ శాసనము ఊరికి తూర్పున శ్రీశైల పర్వతమునకు బోవుమార్గమున అంకాళమ్మ గుడియందు గలదని వ్రాయబడినది.

M.1299 ఇందిరేశ్వరం (Indireswaram)

Fol.77: There are three sasanams on this folio. The first is a Kannada one. The others are incomplete and broken Telugu sasanams. No particulars could be ascertained from them. The following information could be given.

I Sasana (Kannada)

This sasanam is said to have been on the way to Srisaila inscribed on the stone of Basavanna.

II Sasana (Telugu)

This pertains to the village of Indireswaram.

III Sasanam (Telugu)

In this the date is available as S.S. 1439 (1517 A.D.) Eswara Bhadrapada Suddha Dasami. (Krishna devaraya)

It pertains to the village of Kariven Agraharam.

ఇందు మూడు శాసనములు గలవు. మొదటిది కన్నడ శాసనము. రెండు మూడు పగిలిన తెలుగు శాసనములు కన్నడ శాసనము శ్రీ పర్వత మార్గమున బసవన్న రాతికి ఉన్నట్లు చెప్పబడినది.

రెండవ శాసనము ఇందిరేశ్వర గ్రామమునకు జెందినది. వివరములు తెలియుటలేదు.
మూడవ శాసనమున కాలము.

శా॥ శ॥ 1439 (1517 క్రీ.శ.) ఈశ్వర భాద్రపద శుద్ధ 10యని తెలియుచున్నది. ఇది కరివెన అగ్రహారమునకు చెందినట్లు చెప్పబడినది. అందు శ్రీ చెన్నకేశ్వర స్వామి దేవాలయమున కలదట. వివరములు గానరావు. పగిలిపోయినది.

Fol.78: There are two broken sasanams and one complete sasanam on this folio. The first of them is a Telugu sasanam and the next a Kannada (Hala) one. In the Kannada sasana the date is given as S.S. 980 (1050 A.D.) Vilambi - Vaisakha Pournami Thursday. Nothing more could be understood.

M.1299 కరివెన గ్రామము (Karivena)

ఈ ఫోలియోలో 3 శాసనములు గలవు. మొదటిది తెలుగు శాసనము. ఇది పగిలియున్నదని చెప్పబడినది. ఇది కరివెన గ్రామమునకు తీరమున చెరువు కట్టమీద మహాదేవుని దేవాలయమునకు దూర్పుగా బసవన్న వుండేరాతిపై గల శాసనమని తెలుపబడినది.

M.1300 ఆత్మకూరు (Atmakuru)

రెండవది ఆత్మకూరి కుత్తరమున కురకుంది యనేగ్రామమునకు ఇందిరేశ్వర దేవాలయమునకు పశ్చిమ భాగమున శిథిలమైయున్న హళకన్నడ శాసనము. ఇందు కాలము మాత్రము శా.శ. 980 (1058 క్రీ.శ.) విళంబి - వైశాఖ - శుద్ధ పౌర్ణమి. బృహస్పతివారమని తెలియుచున్నది. మిగత వివరములు తెలియుట లేదు.

M.1301 (Third Inscription (Telugu)మూడవ శాసనము - ఇది తెలుగు శాసనము (Pedda Ananthapuram (Siddapuram) Sasanams)

This is dated as S.S. 1370 (1448 A.D.) Sarvadhari Vaisakha Suddha Pournami. This is dealing with the sale of lands in Pimnapuram to Devani Veerayya garu by a group of scholars. the boundaries for these lands are also given. It contains a condition that no others except Veerayya's family are entitled to eternal and hereditary enjoyment of these lands. In this inscription there is a defect that S.S. 1370 was Sarvadhari.

శా॥ శ॥ 1370 (క్రీ.శ. 1448) సర్వధారి సంవత్సర వైశాఖ శుద్ధ పౌర్ణమినాటిది. దెవని వీరయ్యగారికి విద్వన్ మహాజనాలు పింనాపురమందలి పొలములను క్రయమిచ్చిన విషయము ఇందుగలదు. ఈ పొలములకు సరిహద్దులను గూడ ఇయ్యబడి యున్నవి. ఈ క్షేత్రాలు ఆ చంద్రార్క స్థావిగాను వీరయ్యగారి పుత్ర పౌత్ర పారంపర్యంగాను నివ్వమడినది. ఈ శాసనమునక 1370కి సర్వధారి సంవత్సరమను విషయము విత్యాసముగా నున్నది.

M.1302 (Inscription of Cannolu village at Siddapuram)

Fol.79: The second inscription relating to Cannolu village is the inscription at Asvadda tree. In S.S. 1216 (1293 A.D.) Ananda Vaisaka Suddha Dasami Besthakathi Boyadu constructed a well and a water tub for the cows to drink water in the name of Veerapta Vodayal at Ananthapuram. He granted a paddy field to the persons undertaking the task of feeding the cows with water. This inscription too has given place to the difference in date.

ఈ శాసనము కన్నోలు గ్రామమందున్న అశ్వద్ధ వృక్షమువద్ద కలదు. శా.శ. 1216 (1293క్రీ.శ.) ఆనంద సంవత్సరము వైశాఖ శుద్ధ దశమినాడు జగదీశ్వర దేవరదివ్య శ్రీ పాద పద్మారాధకులైన బేస్తకాది బోయడు మోసలిమడువు వీరప్ప వొడయల్కు పుణ్యంగాను అనంతపురాన భావి తొవ్వించి ధర్మగాడిని పెట్టించెను. ఆ గాడికి పశువులకు నీళ్ళు పోసినవారి జీవనోపాయమునకు వరిమడిని దానముచేసెను. ఈ శాసనమునందు గూడ సంవత్సరము తఫావీతుగా నున్నది.

M.1303 (Inscription at Gangamma Temple)

This inscription is at the eastern side of Asvaddha inscription. The letters of the first portion of this inscription are in injured condition as much the date of this inscription is unknown. Narasappa's son built a temple at Ananthapuram in the surrounding of Mallikarjuna Deva and thereby he retained Dona Konda Ganga Devi in it. the particulars dealin with Thirthams are not clear. On the other side of the rock the names of Hajara Dasari and Putha Raju Dasan can be seen. The letters are not clear.

గంగమ్మగుడి శాసనం అశ్వద్ధ వృక్షశాసనమునకు తూర్పువైపున గలదు. ప్రథమ భాగం అక్షరాలు శిథిలమై పోయిఉన్నవి. నరసప్పని కొడుకు శ్రీ మల్లికార్జున దేవునికి మలోన అనంతాపురాన గుడికట్టించిన దొనకండ గంగాదేవతని నిలిపెను. ఊతి రెండవవైపు హాజరదాసరి, పుత్సరాజు దాసరి అని వ్రాయబడియున్నది. ఇచ్చట అక్షరములు చక్కగా గనుపించుటలేదు.

M.1304 Inscription of Kasapuram Village)

This is a broken inscription lying under a Margosa tree which is on the western side of Kasapuram village. In S.S. 1478 (1546 A.D.) Parabhava Pushya Syddha Shasti, while Rajadhiraj aRaja Parameswara Veera Pratapa Sadasiva Deva Maharayalu was ruling Vijayanagar, Thimmarajayya Deva Maharaju made the following Dharma sasanam. It records the donation of Kasapuram Agraharam to Tirumala Batlu and Venka Diskhitulu at the time of Makara Sankranthi for conducting Naivedyam to god Mallikarjuna Deva.

శా॥శ॥1478 (క్రీ.శ.1546) పరాభవ సంవత్సరము పుష్య శుద్ధ షష్టి రాజాధిరాజ, రాజపరమేశ్వర వీరప్రతాప సదాశివ దేవ మహారాయలుగారు విజయనగరమందు వజ్రసింహాసనారూఢులై యున్నప్పుడు తిమ్మరాజయ్య దేవ మహారాజులుగారు వేసిన ధర్మశాసన క్రమం మెట్లన్నను శ్రీ మల్లికార్జున మహాదేవుని అమృతపళ్ళకు కాసాపుర అగ్రహారమును తిరుమలభట్టుకు, వెంకదీక్షతల్కు మకరసంక్రాంతి పుణ్యకాలమందు ఇవ్వబడెను.

ఇది కాసాపురం గ్రామాన్కి పశ్చిమమున వున్న వేపమాని క్రింది పగిలియుండు శాసనము.

M.1305 కన్నోలుతాలూకు హవెలీతట్టు గ్రామాలలోని శిలాశాసనములు (Stone inscriptions of Havelithattu Village, Cannolu Taluk)

Fol.81: 1. Copy of the Stone inscription at Veerabhadra temple
In S.S. 1467 (1545 A.D.) Visvavasu Aswija thruthiya - Sri Manmahamandaleswara Vorukanti Narasingayya endowed a dharma sasanam. It records teh grant of lands to the worshippers of Narianuri village temples for conducting Nivedyam and deeparadhana for those temples. This is a transcript of stone inscription at the northern gate of Veerabhadra temple in Chenakanuru village of Haveli Kannolu Taluk.

శా॥ శ॥ 1467 (క్రీ.శ. 1545) విశ్వావసు సంవత్సరము ఆశ్వీజ తృతీయనాడు శ్రీ మహామండలేశ్వర వొరుకంటి నరసింగయ్య దేవమహారాజుగారు నరియనూరి గ్రామాల పూజనైవేధ్యం దీపారాధన నిమిత్తం ఆ దేవస్థానాల అర్చకులకు దానముచేసెను. ఇది చెనకనూరిలోని వీరభద్ర దేవాలయమున కుత్తర ద్వారమందున్న జాతిమీది శాసన నకలు అని చెప్పబడియున్నది.

M.1306 చెనకనూరు (Chenakanuru)

Fol.81-82: 2. This is also a transcript of the inscription at Siva temple which is on the eastern side of Chenakunuru of Haveli Cannolu Taluk. Some of the letters of it are injured. No further particulars are given.

చెనకునూరునకు తూర్పువైపున నున్న ఈశ్వర దేవాలయం వద్దయుండు శాసన నకలు ఇచ్చట ఇవ్వబడి యున్నది. అక్షరములు కొన్ని శిథిలమై పోయినది. దీనిని గురించిన తక్కిన విషయములు తెలియుటలేదు.

M.1307 నరయనూరు (Narayanuru)

Fol.83: 3. In S.S. 1457 (1535 A.D.) Manmadha while Sri Raja Raja Parameswara Veera Pratapa Sadasivadeva Maharayalu was reigning over Vijayanagar, Chuthayya Deva Maharajulu

instituted Narainuri Dharm Sasanam. It says that the income derived by way of taxes should be utilised for conducting Dupa Deepa Naivedyam to the deity of that place. It also says that persons violating this condition will become sinners. This is said to be a transcript of the broken stone inscription lying under a bayan tree at Kotadaravaja.

శా॥ శ॥ 1457 (క్రీ.శ. 1535) మన్మద సంవత్సరము శ్రీ మన్మహారాజాది రాజ రాజపరమేశ్వర శ్రీ వీరప్రతాప సదాశివ దేవ మహారాయలు విజయనగర రత్న సింహాసనారూఢులైయున్న కాలమందు శ్రీ మహామండలేశ్వర చుతయ్యదేవ మహారాజులు గారు నరియనూరి ధర్మశాసనమును ప్రవేశ పెట్టిరి. స్వామికి లభించు రాబడి వినియోగించ వలయునని ఈ శాసనము వలన దెలియుచున్నది. ఇదికోట దరవాజా వద్ద మఱ్ఱిచెట్టు క్రింద పడియున్న పగిలిన రాతిమీది శాసన నకలు.

M.1308 మాధవస్వామి ఆలయము (Madhava Swami Temple)

4. In Kilaka Aswija Suddha Pournami Gadda Yallappa gave a letter of assurance to sri Muruva Konda Thimmaraju regarding the bond transaction. The former lost the bond submitted by the latter as against the money borrowed from him. Hence Gadda Yallappa seems to have declared it as invalid irrespective of its existence. This is a transcript of stone inscription at Madhava Swami temple.

కీలక సంవత్సరము ఆశ్వీజ శుద్ధ పౌర్ణమినాడు శ్రీమతు మారువకొండ తిమ్మరాజుకు గడ్డ యల్లప్ప ఎదురెడ నొకటిని వ్రాసి ఇచ్చెను. ఈ క్రింద నుదహరింపబడు విషయములు ఎదురెడ నుండి తెలియ వచ్చుచున్నవి. తిమ్మరాజు వ్రాసియిచ్చిన పత్రము చెడియుండుటచే, మొదలు, వడ్డీయు కూడినధభము గడ్డ యల్లప్పకు చెల్లెను. అందుచే గడ్డ యల్లప్ప ఆ ప్రతము ఎచ్చటనున్నను తేడు పత్రమే అని చెప్పినట్లు తెలియుచున్నది. ఇది మాధవ స్వామి గుడి వద్దనుండు బండమీద శాసన నకలు.

5. Kilaka Aswija Suddha Pournami Gadda Yallappa gave a letter of assurance to the formers like Chinna Kasi Reddi, Paruvatha Basavaiah etc dealing with the bond transaction Gadda Yallappa

lost the bond submitted by his debtors. As an alternative to this Yallappa seemed to have written off their dues by declaring the bond void irrespective of it's existence. This is understood to be the transcript of the stone inscription which was south to the previous one.

కీలక సంవత్సరము ఆశ్వీజ శుద్ధ పౌర్ణమినాడు గడ్డ యల్లప్ప, వేముల చిన్నకేశి రెడ్డి, పరువతు బసవయ్య మొదలైన కాపులకు వ్రాసిన ఎదురెడ క్రింద వివరింప బడినది. కాపులు వ్రాసియిచ్చిన పత్రం చెడి ఉండగా అందుల వడ్డి, మొదలు చెల్లెను. గనుక ఆ పత్రము ఎచ్చటనుండినను లేదు పత్రం అని గడ్డ యల్లప్ప నిర్ణయము చేసినట్లు తెలియవచ్చుచున్నది. ఇది పైశాసనమునకు దక్షిణంగానున్న శాసన నకలు.

M.1309 భైరాపురము (Bairapuram)

Fol.84: S.S. 1469 (A.D.1547) Plavanga Ashada Suddha Ekadasi - during the reign of Veera Pratapa Sadasivaraya over Vijayanagar, Avubalayya Deva Maharaja contributed the village of Bairapuram to Sri Madhava Perumal Swami of Narianur. Further particulars are not available since the letters are injured. This is only a copy of an inscription at Anjaneya temple in Bairapuram village.

శా॥ శ॥ 1469 (క్రీ.శ.1547) ప్లవంగనామ సంవత్సరము ఆషాఢ శుద్ధ 11 - శ్రీ మన్మహారాజధిరాజా రాజపరమేశ్వర వీరప్రతాప సదాశివ దేవ మహారాయలుగారు విజయనగరమందు వజ్రసింహాసనారూఢులై పృథ్వి సామ్రాజ్యము ఏలుచుండగా, మహారాజులుగారి పుత్రుడైన అవుబళయ్య దేవమహారాజు బయికాపురం గ్రామమును, నరియనూరిలోని మాధవ పెరుమాళ్ స్వామికి దానము చేసిరి. అక్షరములు శిథిలము లైనందున మిగిలిన విషయములు తెలియుటలేదు. ఇది భైరాపురమనె గ్రామములోని ఆంజనేయ దేవాలయము కడనుండు శాసన నకలు.

M.1310 వోరవకల్లు గ్రామము (Voravakallu Village)

Fol.84-85: In S.S. 1476 (A.D. 1554 Ananda Vaisakha Suddha Pournmai) during the reign of Veera Pratapa Sadasiva Deva Maharayalu over Vidyanagar empire, Parvatayya,

Annatayya, Madhavayya, Ramachandrayya and Govindayya joined together and instituted a danasasanam to Vorvakanti Keswava Perumal. This donation was used to be given previously to Brahmins and amusers. The above mentioned donors emphasised in the sasanam that the donations have to be utilised in conducting Utsavams in the month of Vaisaka for the benefit of Brahmins and amusers. The persons misusing these donations are liable to become sinners. This is said to be the transcript of the inscription at Kesavaswami temple in Voruvakallu village Haveli Taluk.

శా॥ శ॥ 1476 (క్రీ.శ.1554) ఆనంద వైశాఖ శుద్ధ పౌర్ణమి - శ్రీ వీరప్రతాప సదాశివ దేవమహారాయల విద్యానగర పరిపాలన సమయమున కాస్యపగోత్ర విప్రవినోది మల్లయ్యగారి పౌత్రులైన పర్వతయ్య, అనంతయ్యలును, వల్లభయ్య పుత్రులైన మాదవయ్య, రామచంద్రయ్య గార్లతోను, గోవిందయ్య గారి పుత్రులైన గోవిందయ్యతో జేరి వోర్వకల్లు కేశవ పెరుమాళ్లకు ఒక ధర్మశాసనము ఏర్పరచిరి. ఇది పూర్వము విప్రవినోదులకు యిచ్చెడి త్యాగం. అందుచే విప్రవినోదుల పుణ్యంగాను కేశవ పెరుమాళ్ళకు వైశాఖ మాసమున పణ్యారానకున్ను, ఉత్సవములు జరిపించుటకును ఈ ధర్మమును ఆ చంద్రార్క స్థాయిగా బెట్టబడినది. ఈ ధర్మమును దుర్వినియోగము చేయబూనిన వారు పాపాత్ములగుదురు.

ఇది హవెలీ తాయికాలోని వోరువకల్లు గ్రామములోని కేశవస్వామి దేవాలయం వద్దవున్న శాసన నకలు.

M.1311 జంగమమఠము (Jangamatham)

Fol.85-86: S.S. 1660 (A.D. 1738) Kalayukthi Aswija Suddha Dasami - Veeranna garu granted to Mahantayya Devara a Thirtha Matham constructed at Voruvakanti by way of an offer to god Siva. The enjoyment of this grant is made an everlasting one. This is said to have been the transcript of an inscription opposite to Janga Matham.

శా॥ శ॥ 1660 (క్రీ.శ. 1738) కాళయుక్తి ఆశ్వీజ శుద్ధ దశమి పాలిశెట్టి నాగప్ప, చనమ్మల కుమారుడగు వీరణ్ణగారు శ్రీశైల తీర్థమఠం శిద్ధలింగయ్య కుమారుడగు మహంత్తయ్య దేవర వారికి వోరుకంటి వద్ద శివార్పితంగాను, ఆ చంద్రార్కస్థాయిగాను నిర్మింపబడిన తీర్థమఠమును యిచ్చెను. ఇది జంగమమఠం యదటి శాసన నకలు.

M.1312 కొంత్తలపాటు (Komtalapatu)

Fol.86 : In S.S. 1679 (A.D. 1757) Eswaranama Makha Suddha Shasti, a temple was constructed to the deity Amrutheswara Swami. During the time of first Rathotsava, a dharma sasanam came to be written regarding the pujas and Utsavams to be conducted for this deity. Ankanna, grandson of Surappa and the disciple of Vengalacharya issued the following order to raise income for conducting daily, fortnightly, monthly and yearly Utsavams to Amurtheswara Swami. One pie out of every rupee realised on the sale of the proceeds from the lands of that village must be given as a charity for conducting Akhanda Diparadhana and Nivedyam to this deity. Chando Desa Pande donated the western portion of Lakshmamma Chenu for conducting pujas to this deity. For meeting the annual expenses incurred in Akhanda Diparadhana, Rathotsavams etc, lands in Dulamgadda and Gandlamaniam were given as a donation to this deity.

This is said to be the transcript of the inscription at the Southern side of the Siva temple in Komthalapatu Village.

శా॥ శ॥ 1679 (క్రీ.శ. 1757) ఈశ్వరనామ సం. మఖ శుద్ధ షష్టి అమృతేశ్వర స్వామికి దేవాలయము కట్టి, ప్రథమ రథ మహోత్సవము జరుపించిన కాలమందు, ఉత్సవములను నెరవేర్చ వలసిన క్రమము ననుసరించిన శాసనము వ్రాయబడెను. సూరప్ప పౌత్రులైన, చిన్న అంకన్న పుత్రులైన తిరుమల తిరువెంగళాచార్యుల

శిష్యుడైన కొంత్తరపాటు మద్దు వెంటుగారు స్వాములకు నిత్యోత్సవ, పక్షోత్సవ, మాసోత్సవ, సంవత్సరోత్సవాలకు ఒక కట్టడను ప్రవేశ పెట్టేరి. గ్రామాన పండిన ధాన్యపు దినుసుల నమ్ముటచే లభించు ధనమునుండి రూపాయి ఒక్కటికి రువ్వచొప్పున నిత్యనైవేద్యానకు అమ్మకులు ఇవ్వవలయును. నాగోచి చందో దేశపాండేగారు లక్ష్మంమ్మ చేనులో పడమటిపం పును ఉనయదేవతా సేవలకు సమర్పణ చేసిరి. అఖండ దీపారాధనకు, రథోత్సవాలకు ప్రతి సంవత్సరమున వచ్చు ఖర్చుల నిమిత్తం ధూలంగడ్డ, గాడ్ల మణియంలలో క్షేత్రములు కొన్ని దానముగా నివ్వబడినవి.

ఇది పరంగణె వోరువకల్లు తాలూకా కొంత్తలపాటు గ్రామంలోని ఈశ్వర దేవాలయం ప్రాకారములోపల దక్షణవైపున్న శాసన నకలు.

M.1313 (కేశవస్వామి) (Keswavaswami Temple)

Fol.87-88: S.S. 1679 (A.D. 1757) Eswaranama Makha Suddha Shasti - this dharma sasanam belongs to the time of Chennakeswara swami's first Rathotsava celebration. Thakkalapatu Maddu Vitugaru made the following order to raise income so as to conduct daily, fortnightly, monthly and yearly Utsavas for Chennakesava Swami. A fixed sum out of every rupee realised on the sale of the proceeds from the lands of that village must be given up by the sellers for offering Nitya Nivedya to this deity. Dulagadda Chenu was donated for Akhanda diparahdna. The priest, the artist and the musicians received everlasting grants in the form of lands for this services to this deity.

శా॥ శ॥ 1679 (క్రీ.శ.1757) ఈశ్వరనామ సం. మఖ శుద్ధ షష్టి కొంత్తలపాటు శ్రీ చెన్నకేశ్వర స్వాముల ప్రథమ రథోత్సవ కాలమందు, ఈ ధర్మశాసనము వ్రాయబడినది. సూరప్ప పౌత్రులైన, అంక్కన్న పుత్రులైన, వెంగళాచార్యుల శిష్యులైన తక్కళ్ళపాటు మద్దువేటుగారు శ్రీ స్వాములకు నిత్యోత్సవ, పక్షోత్సవ, మాసోత్సవ, సంవత్సరోత్సవాలకై

ఒక కట్టడ చేసెను. అఖండ దీపారాధనకు దూలగడ్డ చేను ఇవ్వబడినది. గ్రామమందు పండిన ధాన్యము అమ్ముటచే లభించు ధనమునుండి రూపాయలకు రువ్వవంతున నిత్యనైవేధ్యానకు అమ్మకులు ఇయ్యవలయును. చెన్నకేశవ స్వామి దేవాలయమునకు సంబంధించిన అర్చకునకు, శిల్పి, మేళగాళ్ళు మొదలైన వారికి, కొన్ని చేనులు వారి సేవల నిమిత్తం దానముగా నివ్వబడినది.

ఈ శాసనము కేశవస్వామి దేవాలయమునకు దక్షణవైపున్న ప్రాకారమునందు న్నట్లు చెప్పబడినది.

M.1314 ఉయ్యాలవాడ (Uyyalavada)

Fol.88-89: S.S. 1457 (A.D. 1536) Manmadha Sravana - during the reign of Veerapratapa Achyutadeva Maharaya, Bunsappa Nayani of Vuyyalavada village granted Iddumu chenu for conducting Nivedyam and Diparadhan to Veerabhadra Deva. It is said that persons attempting to misappropriate this grant will welcome sinners.

This is said to have been the transcript of the stone inscription at Veerabhadra temple in Vuyyalavada village, Haveli Cannolu Taluk.

శా॥ శ॥ 1457 (క్రీ.శ. 1536) మన్మధ శ్రావణ శ్రీమద్రాజాధి రాజ రాజపరమేశ్వర వీరప్రతాప అచ్యుతదేవ మహారాయల పరిపాలనా సమయమందు బున్సప్పనాయనింగారు వీరభద్ర దేవుని నైవేధ్యానకును, దీపారాధనకును వుయ్యాలవాడ గ్రామమునకు నైరుతీ మూలనుండు ''యిద్దుము'' అను చేనును దానముగా నిచ్చెను. ఈ ధర్మమును దుర్వినియోగింప ప్రయత్నించువారు పాపాత్ములగుదురని చెప్పబడియున్నది.

ఇది హవెలీ కన్నోలు తాలుకాలోని వుయ్యాలవాడ గ్రామంలోని వీరభద్ర దేవాలయం వద్దఉన్న శాసన నకలు.

M.1315 Establishment of Sambasadasiva Temple)

S.S. 1686 (A.D. 1764) Chandrumāna Thāramanāma Chaitra Suddha Pournami - Guruvisetti, the grandson of Vengi setti and son of

Rangi setty is said to have installed the image of the deity Sambasadasiva in a temple constructed for this purpose. Karnams seems to have provided some ways and means for the conduct of Akhanda Diparadhana, Nitya Nivedyams and festivals on holy days like Amavasya.

శా॥ శ॥ 1686 (క్రీ.శ. 1764) చాంద్రమాన తారణనామ చైత్ర శుద్ధ పౌర్ణమి - వెంగిశెట్టి పౌత్రులైన, రంగిశెట్టి పుత్రులైన గురువిశెట్టి గారు శ్రీ సాంబసదాశివ విగ్రహమును దాని నిమిత్తం కట్టబడిన గుడియందు ప్రతిష్టగావించినట్లు తెలియుచున్నది. అఖండ దీపారాధనను, నిత్యనైవేధ్యాలకు, అమావాస్య ఉత్సవముల నిమిత్తం కరణాలు గ్రామము వారికి ఒక కట్టడిని చేసిరి. పాడుపడిన గుళ్ళను బాగుగాజేసిన వారికి గుళ్ళుకట్టినవారి కన్న రెండురెట్లు పుణ్యము వచ్చునను పద్యము ఇందు చెప్పబడినది.

M.1316 వెలదుర్తి (Veladurti)

Fol.90-91: In S.S. 1467 (A.D. 1545) Visvavasu while Sadasiva Maharaya was reigning over Vidyanagar, kaveti Rangaraju, the grandson of Potlapati Kumara Thimmaraju and son of Kārapa raju offered a Danasasana to Veldurti Raghunayakulu. It records the grant of Boyanipalle otherwise called Ramachandrapuram of Tholiseema for conducting puja performances on sacred Shasti days for Ramaswamy temple that was towards the south east of Veldurti village. This place seemed to have been under the reign of Amaranayaka at that time. Hand writing is not clear. Some details are found repeated more than twice. This is said to have been the copy of the stone inscription at Ramaswamy temple.

శా॥ శ॥ 1467 (క్రీ.శ.) విశ్వావసు సంవత్సరం. శ్రీ వీరప్రతాప సదాశివ దేవమహారాయలుగారు విద్యానగర సింహాసనారూఢులై యున్నకాలమున పొట్లపాటి కుమార తిం మ్మరాజుగారి పౌత్రులైన, కారపరాజుగారి పుత్రులైన కావేటి రంగరాజుగారు అమరనాయకుని పరిపాలనందుండిన దొళిసీమలోని బోయనిపల్లెకు ప్రతినామమైన రామచంద్ర పురమును షష్టి పుణ్యకాలమందు

రామస్వామి దేవునకు ఆరగింపుల నిమిత్తం సమర్పించిరి. ఇది కృష్ణగిరి తాలూకాలోని రామస్వామి దేవాలయము వద్దవున్న బండమీది శాసన నకలు. దీనియందు అక్షరములు చక్కగా గనపడుటలేదు.

M.1317 వీరభద్ర దేవాలయము (Veerabhadra Temple)

Fol.91: S.S. 1492 (A.D.1572) Prajothpati Ashada Ekadasi - This inscription is said to belong to the time of Veerapratapa Sadasivaraya's reign at Vijayanagar. A mention is made about Potlapati Kaveti Rangaraya, the grandson of Komara Thimmaraju and son of narappa Rajayya Deva. Since the boiled horse-gram used to be poured on the rock containing inscription, the rock came to be injured in due course. As a result of this, the letters are not clearly visible. The Christian Era given in this inscription corresponding to Salivahana Era appears incorrect. This is said to be the transcript of the stone inscription opposite to Veerabhadra temple.

శా|| శ|| 1492 (క్రీ.శ. 1572) ప్రజోత్పత్తి ఆషాఢ ఏకాదశి - ఈ శాసనము వీరప్రతాప సదాశివరాయల విజయనగర పరిపాలనా కాలమునకు సంబంధించినట్లు చెప్పబడినది. కొమార తిమ్మరాజుగారి పౌత్రులైన, నారపరాజయ్య దేవ మహారాజులుగారి పుత్రులైన కావేటి రంగరాయ దేవమహారాజులుగారు పేర్కొనబడిరి.

ఈ బండపైన తురకవాళ్ళు గుఱ్ఱాలకు ఉడికించిన ఉలవలను ఆరబోస్తూ వచ్చుటచే పిచ్చులు ఎగిరిపోయి అక్షరాలు పోయినవి. ఇది వీరభద్రదేవాలయం యదుట బండమీది శాసన నకలు.

Fol.92: S.S. 1423 Pramathi Makha Pournami. This is said to be a copy of the inscription on the stone 'Basavanna' planted opposite to Veerabhadra temple. This does not contain any christian era corresponding to Telugu eras though some letters pertaining to this inscription can be seen on the second side of the Basavanna rock, they are imperfect.

శా॥ శ॥ 1423 ప్రమాది మఖ పూర్ణిమ ఇది వీరభద్ర దేవాలయం యదుటపాతి వున్న బసవరాతిపై గలశాసన నకలు. దీనియందు క్రీస్తుశకము చెప్పబడలేదు. ఱాతికి రెండోవైపు అక్షరములు వ్రాయబడి యున్నను, అవి బొత్తిగా తెలియుటలేదు.

M.1318 నాయకల్లు (Nayakallu Village)

Fol.92: S.S. 1470 (A.D.1548) Kilaka Karthika Kondraju Ayya Deva Maharaju, the son of Annamraju, purchased a manyam from Anantabhatla chatha which formed one of the hundred and fifty manyams in Tippa Samudram village of Kandanavoli seema. He donated the same for the conduct of Nivedyams to Tippa samudram madhavrayaswami. Further one half of the garden with a well and gadi in Anugonda village was granted to Tippa samudram Madhavaraya while the other half to the brahmins of Tippasamudram in purification of Annama Raju and Rangacharya. This is said to be the transcript of the pillar inscription at Madhavaswami temple of Nayakallu village, Krishnagirir Paragana.

శా॥ శ॥ 1470 (క్రీ.శ.1548) కీలక కార్తికనాడు అన్నమరాజు కుమారుడైన, కొండ్రాజుఅయ్య, దేవ మహారాజులు గారు కందనవోలి సీమలోని తిప్ప సముద్రం అనే గ్రామమందున్న అగ్రహారములలోనున్న నూటయాభై వృత్తులలో నొకటిని అనంతభట్ల చాత వద్దనుండి కొని, దానిని తిప్పసముద్రం మాధవరాయ స్వామి నైవేధ్యాల నిమిత్తం సమర్పించినట్లు చెప్పబడియున్నది.

కొండ్రాజు అయ్యదేవ మహారాజులుగారు అనుగొండ పొలంలోను, ఊరిముందరి గాడిభావి తోట స్థళమున్ను, తిప్పసముద్రం మాధవరాయనికి సగమున్ను, తిప్పసముద్రం బ్రాహ్మణులకు మిగిలిన సగమున్ను అన్నమరాజుకున్ను, తన గురువులైన రంగాచార్యులకు పుణ్యముగాను సమర్పణ చేయబడినది.

ఇది కృష్ణగిరి పరగాణాలోని నాయకల్లు గ్రామంలోని మాధవ స్వామి దేవాలయ స్తంభానకు వున్న శాసన నకలు అని చెప్పబడియున్నది.

M.1319 ఈశ్వర దేవస్థానము (Iswara Devastanam)

Fol.92-93: 2. This is the transcript of the stone inscription at Eswara temple towards the west of Thippa samudram village. It is said that the cows happened to rub themselves against this rock as such the letters are faded away. No further information is given.

ఇది తిప్ప సముద్రం గ్రామానికి పశ్చిమ భాగమందున్న ఈశ్వరదేవస్థానం ఎదుట పాతిన స్తంభంమీది శాసన నకలు, ఈ రాయి బయట ఉన్నందున పశువులచే రాచుకోబడి అక్షరములు నశించిపోయినవి.

M.1320 (గోరింట్ల) (Gorintla)

Fol.93: In S.S. 1137 (A.P. 1215) Yuva Makha Suddha purnima Gorintla yallu on the name of his father installed the image of lakhsmeswara devara in a temple. He made a donation for the maintenance of Dupa Dupa nivedyam to this deity and upkeep of this temple. The nature of the donation is not mentioned. This is said to be the copy of Hale kannada stone inscription in Telugu language in a ruined temple of Gorintla village of Carnolu.

శా.శ. 1137 (క్రీ.శ. 1215) యువ మాఘ శుద్ధ పూర్ణిమనాడు గోరింట్లయల్లు తన తండ్రిపేరిట లక్ష్మీశ్వరదేవరను ప్రతిష్ఠించి, అతనికి ధూప దీపనైవేద్యాల నిమిత్తం దానము ఇచ్చినట్లు తెలియుచున్నది. దానమివ్వబడిన వస్తువు తెలియుటలేదు. ఇది కర్నూలు తాలుకాలో గోరింట్ల అను గ్రామమందు పాదుదేవాలయంవద్ద ఉన్న నల్లరాయి మీది హాళె కన్నడ శాసననకలు.

M.1321 మాధవస్వామి మంటపము (Madhava Swami Mantapam)

Fol.94: S.S. 1507 (A.D. 1585) Parthiva Makha Bahula Saptami Rangappa Rajayya Deva Maharaja, the son of Venkatadri Raja and grandson of Rangarajyya (Arveti Ramaraju) made a dharmasasanam. It records the donation fo Gorantla village Rangarajayya at Rungabadhra bank on a sacred saptami

day for the conduct of Nivedyams to Madhavarayaswami. it is said that this grant is made everlasting in view of into perfection. Persons trying to utilise this donation other than the purpose for which it is intended will become sinners.

This is said to have been the transcript of the Telugu inscription from a white stone very near to Madhavarayaswami's mantapam.

శా॥ శ॥ 1507 (క్రీ.శ.1585) పార్థివ మఖ బహుళ సప్తమినాడు రంగరాజయ్య (ఆర్వేటి రామరాజు) పౌత్రుడైన, వెంకటాద్రిరాజయ్య కుమారుడైన, రంగప్ప రాజయ్య దేవమహారాజులుగారు తుంగభద్రా తీరమున సప్తమి పుణ్యకాలమందు వెలుదూర్తి సీమలోని గోరంట్ల గ్రామమును మాధవరాయస్వామి ఆరగింపులకుగాను సమర్పించి యిచ్చెను. ఈ దానము అనుగుణమగుటచే ఆ చంద్రార్కస్థాయిగా జేయమడినది. ఈదాన నిర్ణయమును తప్పినవారు పాపాత్ములగుదురు.

ఇది మాధవస్వామి మంటపంవద్దవున్న తెల్లవారి యందుండు తెనుగు శాసన నకలు.

Fol.94-95: In S.S. 1457 (A.D.1535) Manmadha Aswija Bahula Saptami, during the reign of Sri Veerapratapa Achyutadevaraya, Ramappa Timmappa Nayanigaru, the son of Basavi Nayani granted the cotton and black soiled lands to Gorantla Madhavadevara in virtue of Peda tirumala. The grant is intended for adorning this deity with ornaments etc.

This is understood to be the transcript of the inscription at a temple north to the previous inscription.

శా॥ శ॥ 1457 (క్రీ.శ.1535) మన్మథ ఆశ్వీజ బహుళ సప్తమి - శ్రీ వీరప్రతాప అచ్యుతదేవ రాయలపరిపాలన కాలమందు, బసవి నాయని పుత్రుడగు, రామప్ప తిమ్మప్పనా యనిగారు రేగడి, మస్కపొలములను గోరింట్ల మాధవ

దేవరకు అంగరంగ వైభవాలకు, పేద తిరుమలకు పుణ్యంగా తుంగభద్రా తీరాన ధారవోసి యిచ్చినట్లు తెలియుచున్నది. ఇది పైశాసనమునకు ఉత్తరముగా నున్నగుడి వద్ద ఉన్నశాసన నకలు.

M.1322 వీరభద్ర దేవాలయము (Veerabhadra Temple)

Fol.95: In S.S. 1474 (A.D.1552) Pareedhavi Chaitra Sudda Thruthiya, Avadatha Kancha Veerayya, the son of Veeramusti Kencha Veerayyya on the order of Veera Saiva Siddha Bikshavrti ayya made a contribution of the amount due to them from Gorintla village of the Dhoniseema to Veerabhadraswami. The purpose underlying this is to conduct Diparadhana and Nivedyams to the said deity. This is said to be a copy of the inscription in Garuda pillar opposite to Veerabadhra temple.

శా|| శ|| 1474 (క్రీ.శ.1552) పరీధావి సంవత్సరము చైత్ర శుద్ధ తృతీయ సమయమున శ్రీ అద్భుత వీరశైవ శిద్ధ భిక్షవృత్తి అయ్యవారు ఆనతిపై వీరముష్టి కెంచ వీరయ్య కుమారుడగు ఆవడద కెంచ వీరయ్య శివ యోగి లింగనునతడు దోణిశీమలోని గోరంట్ల గ్రామాన వారికి చెల్లే వీర ముష్టి రొక్కమును వీరభద్ర దేవుని ఆరగింపు దీపారాధనలకు సమర్పించెను.
ఇది గ్రామము మధ్య వీరభద్ర దేవాలయము ఎదుటనున్న గరుడస్తంభము పైనిశాసన నకలు.

M.1323 దేవునిపాడు (Devunipadu)

Fol.95: S.S. 1484 (A.D.1562) Rudirodgari Aswija Suddha Dasami - Kondappa, the worker of Mukkutaraya Vadayal renewed the grants given to Gopathy Thimma chetty, Yamili Chetty, Thimma Chetty etc hitherto by Mattilakaraju. It is understood that persons carrying slander against others shall be punished severly.
This is said to be the white stone inscription at Hanumantaraya temple of Devunipadu village, Dhronachalam Paragana. The inscription seems broken.

శా॥ శ॥ 1484 (క్రీ.శ.1562) రుధిరోద్గారి ఆశ్వయుజ శుద్ధ దశమి - శ్రీరాయని కుమారుడు ముక[illegible] [illegible]వడయలుగారి కార్యకర్తలయిన కొండప్పగారు గోపతిమ్మశెట్టి, యమిలిశెట్టి, సలభుశెట్టి పుత్రుడైన తిమ్మశెట్టి, యల్లప్ప మొదలై సెట్టి ప్రజలకు మున్న మట్టిలకరాజు యిచ్చిన కవులు మరియాదను కాపాడుటకై బోడదేవునిపాటి గ్రామం పాడయి ఉండు సమయమున, కవులనిచ్చి వారిని గ్రామమున నిలిపిరి. ద్రోణాచాలం పరగాణాలోని దేవునిపాడు గ్రామమందున్న హనుమంతరాయని దేవస్థానము వద్దనున్న తెల్లజాతి శాసనము. యీ జాతికి కుడిభుజాన మరొక పాడవు, జానెడు వెడల్పు తునక పగిలిపోయినది.

M.1324 ఉడుమలపాడు (Vudumalapadu)

Fol.96: This inscription begins with a Sanskit poem. In S.S. 1582 Ananda Margasira Suddha Dasami Thimmareddi, the son of Karipi Reddy installed the image of deity Hanumantaraya in Vudumulapati village. Putta Reddi, the descendant of Thimma Reddi had a well dug on the eastern side of Hanumantaraya's temple in the name of that deity issued a Dharma sasanam. It records the grant of a manyam to Putta Reddi as a hereditary enjoyment during the reign of Saraparaju Khan Sahib over Khandamalipatnam. The corresponding christian era is omitted. The boundaries of the manyam are also given.

This is said to be the transcript of black stone inscription at Vudumulapadu village.

ఈ శాసనము పద్యముతో ప్రారంభమగుచున్నది. శా.శ. 1582 ఆనంద మార్గశిర శుద్ధ దశమియందు కరిపి కుమారుడైన తిమ్మారెడ్డి ఉడుమలపాడు గ్రామమందు హనుమంతరాయని ప్రతిష్ఠగావించినట్లును, తనకులస్థుడయిన పుట్టారెడ్డి హనుమంతరాయని కోవెలకు తూర్పున నడబావిని ఆస్వామి పుణ్యంగా త్రవ్వించినట్లు తెలియుచున్నది. కందనూలి పట్నమందు సరపరాజు ఖాను సాహెబు రాజ్యప్రతి పాలన కాలమందు

పుట్టారెడ్డికి పుత్రపార్యంగా ననుభవించుటకు ఒకమాన్యము ఇవ్వబడినది. క్రీస్తుశకము దీనియందు చెప్పబడలేదు. మాన్యము నకు సరిహద్దులు యివ్వబడినవి.
ఇది వుడుమలపాడు గ్రామమందున్న నల్లిజాలి శాసన నకలు.

M.1325 సుదాపల్లె (Sudapalle)

Fol.97: S.S. 1457 (A.D.1535) Manmadha Margasira Dasami - during the reign of Veera Pratapa Achyutadeva Maharaya, Dharavalam. Timmappa Nayani, the son of Glla Pasavi Nayani seems to have granted a land on Amavasya day at Tungabhadra for the benefit of Tirumalaraja to Tiruvengalanatha Deva. In chatu seema a land worth about forty varahas seems to have been granted for the performance of pujas to this deity.

This is said to be the transcript of the inscription at Tiruvengalanatha temple towards the west of Sudapalle village of Cannolu Taluk.

శా॥ శ॥ 1457 (క్రీ.శ.1535) మన్మథ మార్గశిర దశమి శ్రీ వీరప్రతాప అచ్యుత దేవమహారాయల పరిపాలనాసమయమందు గొల్ల పసవినాయని కుమారుడైన దాలం తిమ్మప్పనాయని సుదాపల్లెర గ్రామమందున్న వరబాల పాలమును అమావాస్య కాలమందు తుంగభద్రా తీరమున తిరుమల రాజుగారికి పుణ్యంగా తిరువెంగళ నాథ దేవునికి సమర్పించెను. చతుసీమలో నలపై వరహాల పాలమును తిరుమల రాజుగారికి పుణ్యంగా తిరువెంగళనాథ దేవునికి ఇవ్వబడినట్లుగ పడుచున్నది. ఇది కర్నోలు తాలూకాలోని సుదాపల్లె గ్రామమునకు పశ్చిమం వైపునున్న తిరువెంగళనాథ దేవాలయంవద్ద ఉన్న శాసన నకలు.

M.1326 పుల్లగుమ్మి (Pullagummi)

Fol.98: The inscription is dated as Vibhava Chaitra Suddha Dasami - Peda Thimmaraju, the son of Gabburi Sarasaraju granted Pullagummi village in Kandanavoli seema to Pulinuda

Tiruvengalanatha swami. The purpose of the grant is to adorn the deity. It is understood that the misusers of this grant will become sinners. This is said to be the transcript of the inscription in Pullagummi village of Cannolu Taluk.

ఈ శాసనము విభవ చైత్ర శుద్ధ దశమినాటిది. గొబ్బూరి సరసరాజు కుమారుడు పెద తిమ్మరాజు అనంతములైన దండములు సమర్పించి తిరువెంగళనాధ స్వామి అంగరంగ వైభవాలకు గాను కందనవోలి సీమలోని పుల్లగుమ్మి గ్రామమును యిచ్చినట్లు తెలియుచున్నది. ఈ పుణ్యానకు తప్పినడచువారు తల్లితదండ్రులును, గోవులను చంపిన పాపానబోవువారు అని చెప్పబడి యున్నది. ఇది కన్నోలు తాలూకాలో పుల్లగుమ్మి గ్రామములోని శాసన నకలు.

M.1327 పాలకొండ (Palakonda)

S.S. 1484 (A.D.1562) Dundubi Chaitra Suddha Dasami - Yadava Maharajulu gave a deed of gift to Bukkula Chinnatammi. It records the grant of land fetching the proceeds measuring one putty. This land is understood to have been under the reign of Vennappa Nayani. The granted land seems to be towards the east of Palakonda. A provision is made in this inscription for the eternal and hereditary enjoyment of this grant by the donee and his family.
This is said to be the transcript of the stone inscription at Palakonda being south to Kalugontla village, Cannolu Taluk.

శా॥ శ॥ 1484 (క్రీ.శ.1562) దుందుభి చైత్ర శుద్ధ దశమి - యాదవ మహారాజులుగారు, వెన్నప్పనాయనిగారి పరిపాలనందున్న పుట్టెడు చేనును బుక్కుల చినతమ్మికి పుత్ర పారంపర్యంగాను, ఆ చంద్రార్కస్థాయిగాను యిచ్చినట్లు తెలియుచున్నది. ఈ చేను గ్రామమునకు నైరుతి భాగమందున్న పాలకొండకు తూర్పున ఉన్నది.
ఇది కన్నోలు తాలూకాలోని కలుగొంట్ల గ్రామమునకు దక్షిణ భాగముందున్న పాలకొండవద్ద నున్న శాసనము నకలు.

Fol.98(a): A small slip contains the following particulars:-
Inscriptions of stone and copper in Cherkur, Chintakunta at Telugu - Pages 260 - lines 20.

Fol.99: Stone inscriptions of Cannolu seema.

కన్నోలుసీమ యందుండు శిలాశాసనములు.

M.1328 ఆయలూరు తాలూకా నంద్యాల (గ్రామంలో ఉండే శాసనాలు)

Inscriptions at Nandyala village of Ayalur Taluk)

Fol.100: 1. This inscription is at Nilakanteswara temple north to the fort. S.S. 1453 (A.D.1531) Kara Bhadrapada Sudda Ekadasi. No details are available except the name of Sri Veera Pratapa Achyuta deva.

ఈ శాసనము కోటకు ఉత్తరంగా వున్న నీలకంఠేశ్వర దేవాలయము వద్దనున్నట్లు చెప్పబడినది. ఇది శా.శ. 1453 (క్రీ.శ. 1531) ఖర భాద్రపద శుద్ధ ఏకాదశి నాటిది. శ్రీ వీరప్రతాప అచ్యుత దేవశాసనము తప్ప ఈ శాసనమునకు జెందిన తక్కిన వివరములు తెలియుటలేదు.

2. S.S. 1453 (A.D.1531) Kara Sravana Sudda Dwadasi during the reign of Achyutadeva Maharaya, Mandula Basavaiah on the order of Vibhuti Bhimanjam garu contributed the income which he shall get from Tamilians in the form of temple taxes to the deity at Ayalur. The grant is made in the name of VIbhuthi Bhimaya garu. The inscription seems to be on the eastern side of the previous inscription.

శా॥ శ॥ 1453 (క్రీ.శ.1531) ఖర సం.శ్రావణ శుద్ధ ద్వాదశి శ్రీ వీరప్రతాప అచ్యుతదేవ మహారాయల పరిపాలనా కాలమందు గణాచారి మందుల బసవయ్య విభూతి భీమయంగారి ఆ నీతిని ఆయలూరను గణాచారాన్కు తమిళవారు పెట్టె గుడిపన్ను వీరముష్టి పన్నును దేవునికి సమర్పించెను. ఇది విభూతి భీమయంగారికిని, చెన్నవీరయ్యగారికిని పుణ్యంగా నివ్వబడినది. ఈ శాసనము వెనుకటి శాసనమునకు తూర్పున ఉన్నట్లగుపడుచున్నది.

This is the stone inscription of Hale Kannada. The inscription seems broken at the beginning as well as in the end so the letters in the middle of this inscription seemed to be hazy. This is dated as S.S. 1120 (A.D.1199) Siddharthi. This is said to be towards the north of the previous inscription.

ఇది హళెకన్నడ శిలాశాసనము. ప్రథమ, అంత్య భాగములందు జాయి పగిలిపోయినందున మధ్య అక్షరాలు అసహ్యముగా గనపడుచున్నట్లు చెప్పబడినది. ఈ శాసన కాలము శా.శ. 1120 (క్రీ.శ.1199) శిద్ధార్థి. ఈ శాసనము వెనుకటి శాసనమున కుత్తరముగా నున్నది.

M.1329 కేశవ స్వామి దేవాలయము (Kesava Swami Temple)

Fol.100-101: S.S. 1450 (A.D.1528) Sarvadhari Karthika Sudda Prathama - during the reign of Veerapratapa Krishnadevaraya of Vijayanagar, Malli Devaraja, the son of Dommari Saraswati Devaraya issued a Dharma Sasanam. It records the grant of charitable money expected from the farmers, coolies etc of Ayalur otherwise known as Satagopapuram of Pedakanti seema to Kesava perumal and Nilakanteswara of that place for the benefit of the people of twenty five castes. This is said to be broken stone inscription at Kesavaswami temple.

శా॥ శ॥ 1450 (క్రీ.శ. 1528) సర్వధారి కార్తీక శుద్ధ ప్రథమ - శ్రీ వీరప్రతాప కృష్ణదేవ మహారాయలు విజయనగర పరిపాలనాకాలమందు, దొమ్మరి సరస్వతి దేవరాజు కొడుకు మల్లిదేవరాజు ఆయలూరి కాపులు, గాన్లవారు, కోలివారు ధర్మమునకు పెట్టి రొక్కమును చిన్నకేశవని వారు, గణసరి వారు మొదలైన ఇరివై ఐదు కులములకు పుణ్యంగా పెడకంటి సీమలోని ఆయలూరి ప్రతినామమైన శ్రీ శఠోగప పురమనె అగ్రహారమందున్న కేశవ పెరుమాళ్ళకు, నీలకంఠేశ్వరునికి సమర్పించినట్లు తెలియుచున్నది. ఇది కోటలో కేశవస్వామి దేవస్థానంలో నున్న పగిలిన జాతిశాసనము.

M.1330 నంద్యాల (Nandyala)

Fol.101: S.S. 1415 (A.D.1492) Paradhavi Makha Suddha Pournami Chamballi village of Nandyala seema is mentioned as a

grant in this inscription. The names of the donor as well as the donee are not mentioned. This inscription forms one among the Nandyala village inscription of Chabolu Taluk. This is seemed to be towards the west of Gopalaswamy temple.

శా॥ శ॥ 1415 (క్రీ.శ.1492) పరధావి మాఘ శుద్ధ పూర్ణిమ. నంద్యాల సీమలోని చాంబల్లి గ్రామమును దానము చేసినట్లు మాత్రము చెప్పబడియున్నది. ఇందు దాత, ప్రతిగ్రహీతల నామములు పేర్కొనబడలేదు. ఈ శాసనము గోపాలస్వామి దేవాలయమునకు పడమట నున్నట్లు తెలియుచున్నది. ఇది చాబోలు తాలూకాలోని నంద్యాల గ్రామశాసనములకు సంబంధించినది.

Fol.102: In S.S. 1580 (A.D. 1658) Vilambi Vaisaka Sudda Purnima, gudreddi Kesi Reddi built a well in Chamballi village and set aside a chenu on the border of Ayalur for its maintenance. The letters in this inscription appears to be imperfect. This inscription is said to be at a well south to the previous inscription.

శా॥ శ॥ 1580 (క్రీ.శ.1658) విళంబి వైశాఖ శుద్ధ పూర్ణిమ. గుడ్రెడ్డి కేశి రెడ్డి చంబల్లి గ్రామమందు ఒక బావిని కట్టించి, దాని రక్షణా నిమిత్తము ఆయలూరి పొలిమేరలో ఒక చేనును సమర్పన చేసినట్లు చెప్పబడినది. దీనియందు అక్షరములు శిథిలమై పోయినవి. ఈ శాసనము వెనుకటి శాసనమునకు దక్షిణవైపునున్న భావివద్ద ఉన్నట్లు చెప్పబడినది.

S.S. 1481 (A.D.1559) Siddarthi Pushya Sudda Makara Sankranthi - In the reign of Veera Pratapa Sadasivaraya over Vidyanagar, Krishnama Rajayya Deva Maharaja, the son of Murthi Rajayya Deva Maharaja and grandson of Arveti Bukkaraju Ramarajayya presented a Dharma sasanam to Chenna Kesava Perumal of Krishnaraya Samudram. It records the offer of the varahas derived from Krishnaraya Samudram Agraharam towards the conduct of Diparadhana and Akhanda Diparadhana for Chennakesava perumal

in the name of Murti Rajayya Maharaja. The grant is said to be an everlasting one. This inscription is north to the Chenn Kesava temple at fort. This seems to be in Nandyala village, Kanala Taluk.

శా|| శ|| 1481 (క్రీ.శ.1559) సిద్ధార్ధి పుష్య శుద్ధ ప్రథమ మకర సంక్రాంతి పుణ్యకాలము - శ్రీ వీరప్రతాప సదాశివరాయల విద్యానగర పరిపాలనా కాలమున ఆవేటి బుక్కరాజు పౌత్రుడైన మూర్తి రాజయ్య దేవమహారాజుల పుత్రుడైన కృష్ణమ్మ దేవమహారాజులు గారు కృష్ణరాయ సముద్రం చెన్నకేశవ పెరుమాళ్‌కు ఒక ధర్మశాసనము నిచ్చిరి. కృష్ణరాయ సముద్ర అగ్రహారము నుండివచ్చు పదివరహాలను మూర్తిరాజయ్య మహారాయలు గార్కి పుణ్యంగాను చెన్నకేశవ పెరుమాళ్ళ అఖండ, ద్వారాల దీపారాధనలకు నిమిత్తం సమర్పించ బడినట్లు తెలియవచ్చుచున్నది. ఈ శాసనకోటలో చెన్నకేశవ స్వామిదేవాలయ ఉత్తర భాగమందు గలదు. ఇది కేనాలో తాలూకాలోని నంద్యాల గ్రామములోని శాసనములకు జెందినది.

Fol.103: S.S. 1469 (A.D.1547) Plavanga Karthika Suddha Dwadasi - while Sri Veera Sadasiva Deva Maharaya was ruling Vijayanagar Empire, Venkatadri Deva Maharaja gave some grants in the form of lands to the scholars of Krishnaraya Samudram Agraharam of Kandanavoli seema on the order of Sadasivamaharaya. The grant is made in the name of donor's father, Sriranga Raju on Utthama Dwadasi. The inscription contains a condition prohibiting the execution officers from the acceptance of bribes from the donees. This is a broken stone inscription towards the south of Chennakesava Perumal temple.

శా|| శ|| 1469 (క్రీ.శ.1547) ప్లవంగ కార్తీక శుద్ధ ద్వాదశి శ్రీ వీరప్రతాప సదావివ దేవమహారాయలు విజయనగరము ఏలుచుండిన కాలమున, వెంకటాద్రి దేవ మహారాజులుగారు కందనవోలి సీమలోని కృష్ణరాయ సముద్ర అగ్రహారమందున్న విద్వాన్ మహాజనాలకు తనతండ్రికి పుణ్యంగా వుత్తాన ద్వాదశి నిచ్చినట్లు తెలియుచున్నది. ఈ దానము సదాశివ మహారాయుల ఆనతిపై చంద్రార్క స్థాయిగా నివ్వబడుట వలన, రాజ

కరణాలు లంచములు పుచ్చుకొనకూడదను నిబంధన ఏర్పడెను. ఇది చెన్నకేశ్వర దేవాలయమునకు దక్షిణంగా పగలి వుండె శిలాశాసనము.

S.S. 1230 (A.D.1308) Kilaka Karthika Sudda Purnima - at the time of Kakatiya Prataparudra Deva Maharaja's reign over Vorakanti pattanam, Kalunganti Kota Vidi Komma Nayadu for the benefit of his father gave eternal grants to Naganatha Devara. Letters on the inscription seems injured. This is said to be to the east of Nageswara temple.

శా|| శ|| 1230 (క్రీ.శ.1308) కీలక కార్తీక శుద్ధ పూర్ణిమ - కాకతీయ ప్రతాప రుద్రదేవ మహారాజులుగారు ఓరకంటి పట్టణము ఏలుచుండగా, కలుగంటి విడికొమ్మనాయడు తనతండ్రికి పుణ్యంగాను నాగనాథ దేవరకు కొన్నభూములను ఆ చంద్రార్క స్థాయిగా సమర్పణ చేసినట్లు తెలియుచున్నది. ఈ శాసనము నాగేశ్వర దేవాలయమందు తనకు తూర్పున ఉన్నట్లగుపడుచున్నది. ఈ శాసనమందలి అక్షరములు కొంతవరకు శిథిలమై పోయినవి.

M.1331 హవాలి కన్నోలు (Haveli Cannolu)

Fol.104: S.S. 1512 (A.D.1590) Vikruti Makha Suddha Ekadasi - this inscription seems to be dealt with the offer of Dharma sasanam to Veeroju, the son of Devanur Vada Basunabatthu. The donor of this sasanam has modified an ordinary well near Tiruvengalanatha temple in Devanur (Rangamambapuram) into a well with steps. He seems to have set apart a chenu for its upkeep. The boundaries of it are given. This inscription is said to be at a well south to Haveli Cannolu village of Devanur Taluk.

శా|| శ|| 1512 (క్రీ.శ.1590) వికృతి మాఘ శుద్ధ ఏకాదశి - దీనియందు దేవనూరి వడ బాసున బత్తుని కుమారుడగు వీరోజుకు నివ్వబడిన ధర్మశాసన విషయము కలదు. ఈ శాసనదాత దేవనూరికి ప్రతినామమైన రంగమాంబపురమున, తిరువెంగళనాథుని గుడివద్ద వుండిన నిళభావిని, వడభావిగాను కట్టించి దాని పోషణార్థము, ఒక చేను దానముగా నిచ్చినట్లు చెప్పబడినది.

ఈ శాసనము దేనూరి తాలూకాలో, హవెలీ కన్నోలు గ్రామాన్కి దక్షణవైపు భావివద్ద ఉన్నట్లు తెలియుచున్నది.

M.1332 హనుమంత దేవాలయము (Hanumanta Temple)

S.S. 1469 (A.D. 1547) Plavanga Karthika Suddha Dwadasi - at the time of Veerapratapa Sadasivaraya's reign of Vijayanagar, Venkatadri Ayya Deva Mahraja gave some grants in the form of lands, grains etc to the scholars of Bannurigudipati (Kondasamudram) of gani seema under the order of Sadasivaraya. The donation seems to have been given as an eternal and hereditary one on behalf of donor's father on Uthara Dwadasi day near Vittaleswara Deva temple. The sasanam contains a clause warning the revenue officials against bribary and corrpution. This is said to be a broken inscription near Hanumantaraya's temple in Haveli Cannolu village Banur Taluk.

శా॥ శ॥ 1469 (క్రీ.శ.1547) ప్లవంగ కార్తీక శుద్ధ ద్వాదశి శ్రీ వీరప్రతాప సదాశివ దేవమహారాయల విజయనగర పరిపాలనా కాలమందు, వెంకటాద్రి అయ్యా దేవమహారాజులుగారు గని సీమలోని బన్నూరిగుడి పాటిప్రతి నామమైన కొండసముద్రం గ్రామంలోని విద్వన్మహాజనులకు తనతండ్రియగు రంగరాజుగారికి పుణ్యంగాను ఉత్తానద్వాదశి రోజున భూమి ధాన్య దానములను జేసినట్లు చెప్పబడినది. ఈ దానము రాజు ఆనతిపై ఇవ్వబడుటచే రాజకరణాలు లంచములు పుచ్చుకొన కూడదను నియమము ఏర్పడెను. ఇది బన్నూరు తాలూకాలో హవెలి కన్నోలు గ్రామంలోని హనుమంతరాయ దేవాలయం వద్ద పగిలిన శిలాశాసనము.

M.1333 చవుటకూరు (Chavatakuru)

Fol.105: S.S.1432 (A.D.1512) Amgirasa Aswija Bahula Ekadasi - Varadayya garu seems to have reconstructed Srijanardhan Perumal nagar in Chavutukuru on the order of Kandala Bhavacharya and issued a fresh grant with an addition of ten Khandikas of land to the previous one in the name of Edam Ayyam garu. The grant was an everlasting

one. The inscription is said to be towards the east of Kesava Swami temple. This belongs to Chavutakuru Haveli Kandanolu inscription. The christian era given in this inscription seems incorrect.

శా॥ శ॥ 1432 (క్రీ.శ.1512) అంగిరస ఆశ్వీజ బహుళ ఏకాదశి - శ్రీ వరదయ్యగారు కందాల భావచార్య ఆనతిపై యెదం అయ్యగారికి పుణ్యంగాను శ్రీ జనార్దన పెరుమాళ్ళనగరు కట్టించి, దాని పూర్వమాన్య మునకు క్రొత్తగా పది ఖండికల భూమిని ఆ చంద్రార్క స్థాయిగా సమర్పించినట్లు తెలియుచున్నది. ఈ శాసనమందున్న క్రీస్తుశక సంవత్సరమందు భేదమున్నట్ల గపడుచున్నది. ఈ శాసనము చెన్నకేశవ దేవాలయమునకు తూర్పున ఉన్నట్లును, చవుటకూరు, హవెలికందనోలు గ్రామ శాసనములకు సంబంధించినట్లు చెప్పబడినది.

S.S.1469 (A.D.1547) Plavanga Karthika Sudda Dwadasi - At the time of Veerapratapa Sadasivadeva Maharaya's reign over Vijayanagar, Vekatadri Ayya Deva seems to have presented a Dharma Sasanam to Rangacharya with compliments. It records the donation of the lands, grains etc to vedic Brahmins of chavutakuru village in Gani seema on behalf of the donor's father on Utthama Dwadasi day. Thi grant is subjected to hereditary and eternal enjoyment of the donees. The revenue officials are understood to have been warned against the receipts of bribes. This inscription is said to be towards the north of previous inscription.

శా॥ శ॥ 1469 (క్రీ.శ.1547) ప్లవంగ కార్తీక శుద్ధ ద్వాదశి - శ్రీవీరప్రతాప సదాశివ దేవమహారాయలుగారు విజయనగరమును ఏలుచుండిన కాలమున వెంకటాద్రి అయ్యదేవ మహారాజులుగారు గని సీమలోని చవుటకూరు గ్రామమందున్న శ్రోత్రియులని రాజానతిపై, తన తండ్రి శ్రీరంగ రాజుగారికి పుణ్యంగా భూ, ధాన్యదానములు వుత్తాన ద్వాదశినాడు సమర్పించినట్లు తెలియుచున్నది. రాజకరణాలు ప్రతిగ్రహీతల నాశ్రయించి లంచములు పుచ్చుకొనకూడదను నిబంధన ఏర్పడెను. ఈ శాసనము వెనుకటి శాసనానికి ఉత్తరంగా నున్నది.

M.1334 హవెలికన్నోలు (Haveli Cannolu)

Fol.105-106: S.S.1469 (A.D.1547) Plavanga Karthika, Sudda Dwadasi - at the time of Veera Pratapa Sadasivaraya's reign of Vijayanagar Venkatadri Ayya Deva Maharaja gave a Dharma sasanam to Sarva Bhatta Basuvabhattu. It mentions the donation of lands to vedic brahmins of Vupula Dadiya Agraharam in Gani seema. The donation is made on behalf of the donor's father on Utthama. Dwadasi day under the orders of Sadasivarya. A ban seeman to have been placed on the Revenue officials with regard to the receipt of bribes from the donees of this grant. This inscription is said to be north to Veerabhadra temple.

శా॥ శ॥ 1469 (క్రీ.శ.1547) ప్లవంగ కార్తీక శుద్ధ ద్వాదశి - శ్రీ వీరప్రతాప సదాశివ మహారాయలు గారు విజయనగరమును ఏలుచుండిన కాలమున రామరాజు వెంకట్రాది అయ్యదేవ మహారాజులుగారు సర్వాభట్ట బసువాభట్టుకు ఒక దానశిలాశాసనమును సమర్పించెను. వెంకటాద్రి అయ్యగారు గనిసీమలని వుపుల దడియ అగ్రహారంమందుండు సోత్రియము లకు రాజానతిపై, తనతండ్రికి పుణ్యంగా వుత్తాన ద్వాదశినాడు భూములను ధారవోసి యిచ్చినట్లు తెలియుచున్నది. రాజకరణాలు దానగ్రహీతల నాశ్రియించి లంచములు పుచ్చుకొన కూడదను నిబంధన ఏర్పడెను. ఈ శాసనము వుపులదడె తాలుకాలో హవెలి కన్నోలు గ్రామాన్కి- దక్షణమున వీరభద్ర దేవాలయానికి ఉత్తరవైపున నున్నట్లు చెప్పబడినది.

M.1335 గాడ్యమల్లి (Gadyamalli)

Fol.106: The letters of this inscription at Veerabhadreswara temple seems to have been injured. It relates to inscriptions of Gadymalli vilage. The inscription gives nothing except its date S.S.1212 (A.D.1290) Vikruti.

ఈ శాసనము వీరభద్ర దేవాలయమందున్నది. దీని అక్షరములు శిథిలమై ఉన్నట్లు చెప్పబడినది. ఈ శాసనము గాడ్యమల్లి శాసనములకు

సంబంధించినది. ఈ శాసనకాలము. శా.శ.1212 (క్రీ.శ.1290) వికృతి అని తెలియుచున్నది. దీనిపై వివరములు తెలియటలేదు.

S.S.1473 (A.D.1551) Virodhi Kruthu Vaisakha Bahula Thrayodasi - Veera Saiva Siddi Biksha Vruthi Ayyavaru endowed Mallikarjuna Deva with the amount due to him from Gadidamalla village by way of charity. This is said to be towards the north of Veerabhadreswara temples.

శా॥ శ॥ 1473 (క్రీ.శ.1551) విరోధికృతు వైశాఖ బహుల త్రయోదశి - వీరశైవ శిద్ధి బిక్షావృత్తి అయ్యవారు గాడిదిమళ్ళ గ్రామంనుండి వచ్చేముష్టుల పన్నును మల్లికార్జున దేవునికి సమర్పించినట్లు తెలియుచున్నది.

ఈ శాసనము వీరభద్రేశ్వర దేవాలయమునకు ఉత్తరంగా నుండునట్లున్నది.

M.1336 కేశవస్వామి ఆలయము (Kesavaswami Temple)

Fol.106-107 : S.S.1469 (A.D.1547) Plavanga Karthika Suddha Dwadasi - during the time of Veerapratapa Sadasivaraya's reign over Vijayanagar, Venkatadri Ayya Deva Maharaja seems to have endowed Srinivasacharya with a Dana sasanam. It records the donation of Chilarayalu lands to vedic brahmins of Srirangaraju Samudram Agraharam (Gadithimallu) in Kandanavoli seema on Utthana Dwadasi day on behalf of his father Rangaraju. The donation is made under the orders of Sadasivadevaraya. The revenue officials are understood to have been warned against the acceptance of bribes. The inscription is said to be at Kesavaswami temple.

శా॥ శ॥ 1469 (క్రీ.శ.1547) ప్లవంగ కార్తీక శుద్ధ ద్వాదశి - శ్రీ వీరప్రతాప సదాశివ దేవమహారాయలు గారు విజయనగరమును ఏలుచుండిన కాలమున రామరాజు వెంకటాద్రి అయ్యదేవ మహారాజులుగారు శ్రీనివాసాచార్యకు ఒక దాన శాసనమును సమర్పించెను. ఈ శాసనదాత కందనవోలి సీమలోని గాడిదిమల్లు ప్రతినామమైన శ్రీరంగరాజు సముద్రమను అగ్రహార

శ్రోత్రియులకు రాజానతిపై ఉత్తాన ద్వాదశినాడు తనతండ్రికి పుణ్యంగా చిల్లరరాయల క్షేత్రములను దారవోసి యిచ్చినట్లు తెలియుచున్నది. రాజకరణాలు లంచములు పుచ్చుకొనకూడదను నిబంధన ఈశాసన మందుకలదు.

ఈ శాసనము కేశవస్వామి దేవాలయము వద్ద ఉన్నట్లు చెప్పబడినది.

Fol.107: Inscriptionf of Cannolu:

1. The script of this inscription seems Urdu. It is dated as Hijaree 1052 (A.D.1642). It is said to be towards the south of Adavanidaja.

M.1337 కన్నోలు శాసనములు

ఈ శాసనము ఉర్దు లిపిలో ఉన్నది. ఈ శాసనకాలము హిజరి 1052 (క్రీ.శ.1642) అని చెప్పబడినది. ఈ శాసనము ఆదవాని దరజావద్ద ఉన్నట్లగ పడుచున్నది.

2. This is also an Urdu inscription at Asabulla Sahab Mashid being east to the previous inscription. This is dated as Hijara 1151.

ఇది కూడ ఉర్దు శాసనమే. ఈ శాసనము అసబుల్లా సాహెబు మశీదు వాకిలిలో నున్నది. ఈ మశీదు వెనుకటి శాసనమునకు తూర్పున నున్నట్లు చెప్పబడినది. ఈ శాసనకాలము హిజరి 1151.

3. This urdu inscription is said to be on Yahu Saheb masjid. The time of construction of this masjid is given as Hijaree. 1151 (A.D.1741) Yahuba Sahab's time of death is given as Hijaree 1188 (A.D.1778).

ఈ ఉర్దుశాసనము యాహు సాహెబు మశీదుపై నున్నట్లు చెప్పబడినది. ఈ మశీదు నిర్మాణకాలము హిజరి 1151 (క్రీ.శ.1741) అని చెప్పబడినది. యాహుసాహెబు హిజరి 1188 (క్రీ.శ.1778) నందు కాలమైనట్లు ఈ శాసనమందు గలదు.

Fol.108: This is said to be an injured stone inscription near the fort wall outside the Chittae Khanadaravaja. Nothing is known from this inscription.

చిత్తె ఖానాదరవాజా వెలపటి కోట గోడకు శిథిలమై ఉండె ఊాతిశాసనమిది. ఈశాసనము శిథిలమైనందున, దీనియందలి వివరములు తెలియవచ్చుటలేదు.

Fol.108-109: S.S.1482 (A.D.1560) Raudri Chaitra Suddha Navami - during the reign of Veerapratapa Sadasiva Deva Maharaja over Vidyanagar, Tipparaju Panimaraju, the son of Ramraju and grandson of Pachiraju established a dharma sasanam. He seems to have made a donation of everlasting nature at the first Rathamahothsava of Raghunayaka on Srirama Navmi day to the brahmins of Kannamadakala Agraharam of Muddanur Kaluva seema pertaining to Anantacharya, Venkatacharyulu. This inscription is said to be at Hanumantaraya temple near Muddanur Kaluva of Kannamadakala Taluk.

శా॥ శ॥ 1482 (క్రీ.శ.1560) రౌద్రి చైత్ర శుద్ధ నవమి శ్రీ వీరప్రతాప సదాశివ దేవమహా రాయలుగారు విధ్యానగరము నేలుచుండగా, పాచిరాజు తిప్పరాజు పౌత్రులైన రామరాజు పుత్రులైన తిప్పరాజు పాణిమరాజు ఒక ధర్మశాసనమును కల్పించెను. ఈ శాసనకర్త శ్రీరామనవమి నాడు రఘునాయకుల ప్రథమ రథోత్సవ పుణ్యకాలమందు అనంతాచార్యులు వెంకటాచార్యులకు చెల్లివచ్చే ముద్దునూరు కాలువ సీమలోని కన్నమడకల అగ్రహార శోత్రియులకు ఆ చంద్రార్క స్థాయిగా దానమిచ్చినట్లు చెప్పబడినది. ఈశాసనము కన్నమడకల తాలూకాలోని ముద్దనూరు కాలువ వద్దనున్న హనుమంతరాయ దేవాలయమునందున్నట్లు చెప్పబడినది.

S.S.1465 (A.D.1543) Bakruthu Karthika Sudda Ekadasi - due to the decay of the letters of this inscription, only the names of Yaturi Tirumala Thiruvengalacharya Anantacharya and Gopalaswami are mentioned. This is said to be towards the north of previous one.

శా॥ శ॥ 1465 (క్రీ.శ.1543) భకృతు కార్తీక శుద్ధ ఏకాదశి ఈ శాసనమందలి అక్షరములు శిథిలమైయుండుటచే, యటూరి తిరుమల

తిరువెంగళాచార్య అనంతాచార్యులు, గోపాలస్వామి నామములు తప్పతక్కిన వివరములు తెలియుటలేదు. వెనుకటి శాసనమునకు ఇది ఉత్తరంగాను న్నట్లున్నది.

Fol.109-10: S.S.1469 (A.D.1547) Plavanga - At the time of Veera Pratapa Sadasivaraya's reign of Vijayanagar, Venkatadri Ayya Maharaja seems to have endowed Tirumala Tiruvenlgacharya with a Dharma sasanam. It records the donation of Chilarayalu lands to vedic brahmins of Kannamadakala Agraharam of Muddanuru Kaluva seema. The donation seems to have been made on behalf of Rangaraju on the order of Sadasivaraya at the time of Utthana Dwadasi day. This seems to contain a clause prohibiting the revenue officials from the receipt of bribes from the donees. This is said to be towards the south of Gopalaswamy temple.

శా॥ శ॥ 1469 (క్రీ.శ.1547) ప్లవంగ - శ్రీ మద్రాజాధి రాజ రాజపరేమశ్వర శ్రీ వీరప్రతాప సదాశివ దేవ మహారాయల విజయనగర పరిపాలనాకాలమందు, వెంకటాద్రి అయ్యదేవ మహారాజుగారు, యటూరి తిరుమల తిరువెంగళాచార్యులకు ఒక ధర్మశాసనమును సమర్పించి నట్లగపడుచున్నది. శాసనదాత సదాశివ దేవరాయల ఆనతిపై రంగరాజుగా రికి పుణ్యంగా చిల్లరరాయల క్షేత్రాలను ముద్దనూరి శీమలోని కన్నమడక అగ్రహారమందలి శ్రోత్రియులకు ఉత్థాన ద్వాదశినాడు ఆ చంద్రార్కస్థాయిగా నిచ్చినట్లు చెప్పబడినది. రాజకరణాలు వారివద్దనుండి లంచములు పుచ్చుకొన కూడదను నిర్బంధన విధించినట్లు ఈ శాసనము నుండి తెలియుచున్నది. ఈ శాసనము గోపాలస్వామి దేవాలయమునకు దక్షిణంగా నున్నట్లు చెప్పబడినది.

M.1338 శిరవాళ్ళ (Siravalla)

S.S.1469 (A.D.1547) Plavanga Sravana Bahula Amavasya - during the Vijayanagar reign of Sadasivadevaraya, Nandala Chinna Avubalayya Deva Maharaja seems to have entrusted Ramachandra Somayaji

and Venkatadri Bhatlu with a Dharma sasanam. It records the donation of everlasting and hereditary nature to the vedi brahmins of Valampati Agraharam in Siravalli seema for the benefit of Narasingaraju Raghypati Raju Avubalaraju.
This inscription is said to be towards the south of Gopalaswamy temple. It belongs to Siravalla inscriptions of Valampadu Taluk.

శా॥ శ॥ 1469 (క్రీ.శ.1547) ప్లవంగ శ్రావణ బహుల అమావాస్య శ్రీ వీరప్రతాప సదాశివ దేవమహారాయల విజయనగర పరిపాలన కాలమందు, నరసింగరాజుగారి పుత్రులైన నందెల చిన్న అవుబళయ్య దేవమహారాజులు గారు యాదవల్లిమల్లు సోమయాజుల పుత్రులగు రామచంద్ర సోమయాజల కున్ను ఆమల్లు సోమయాజుల పౌత్రులగు వెంకటాద్రి భట్లకున్ను, ధర్మశాసన మిచ్చినట్లు చెప్పబడినది. ఈ శాసనకర్త శిరవాళ్ల సీమలోని వల్లంపాటి అగ్రహారమందుండు శోత్రియులకు, నరసింగరాజు రఘుపతిరాజు అవుబళ రాజుగారికి పుణ్యంగా ఆచంద్రార్క స్థాయిగా దానమిచ్చినట్లు తెలియుచున్నది. ఈ శాసనము గోపాల స్వామి గుడికి దక్షిణంగా నున్నది. ఇది వల్లంపాడు తాలూకాలోనుండు శిరవాళ్ల గ్రామ శాసనములకు చెందినట్లున్నది.

Fol.111: S.S. 1477 (A.D.1555) Rakshasa Aswija Suddha - the reign of Veera Pratapa Sadasivadeva Maharaya witnessed the drafting of this sasanam in favour of scholars of Pallmapati (Veera Narasingarayapura).
It is understood that this donation is applicable to scholars, brahmins and entertainments. Govindayya, Chinna Madhavayya and Govindayya are said to be the donors of this sasanam. The nature of the grant is not mentioned. This is said to be a broken inscription corresponding to and towards the west of the previous inscription.

శా॥ శ॥ 1477 (క్రీ.శ.1555) రాక్షస ఆశ్వీజ శుద్ధ శ్రీ వీరప్రతాప సదాశివ దేవ మహారాయల విజయనగర పరిపాలనాకాలమందు ఈ ధర్మశాసనము చేయబడినది. పిన్నవీరయ్య పుత్రుడైన గోవిందయ్య

చిన్నగురువయ్యా పుత్రుడైన గోవిందయ్యను, మాతయ్యా పుత్రుడైన చిన్నమాధయ్యా చేరి, శివవాళ్ళ సీమలోని వల్లంపాటికి ప్రతినామమైన వీర నరశింహరాయ పురంలోని విద్మన్మహాజనులకు, విప్రవినోదముల నిమిత్తం దానమిచ్చినట్లు చెప్పబడినది. ఱాయి పగిలిఉండుటచే, దానవస్తువు తెలియుటలేదు. ఈ శాసనము వెనుకటి శాసనమునకు పొందినట్టుగా పశ్చిమాన ఉన్నట్లు చెప్పబడినది.

S.S.1469 (A.D.1547) Plavanga Ashada Sudda Ekadasi - During the reign of Veerapratapa Sadasivadeva Maharaya, Avubaladeva Maharaja seems to have given a grant to barbers of Mallampati of Sivavalla seema. This is said to be north to the previous one.

శా॥ శ॥ 1469 (క్రీ.శ.1547) ప్లవంగ ఆషాఢ శుద్ధ ఏకాదశి - శ్రీ వీరప్రతాప సదాశివరాయల కాలమందు, అవుబళ దేవమహారాజు శివవాళ్ళ సీమలోని మల్లంపాటి మంగళవాళ్ళకు మాన్యము ఇచ్చినట్లు ఇందు చెప్పబడినది. ఈ శాసనమందు అక్షరములు శిథిలమగుటచేత, తక్కిన వివరములు తెలియుటలేదు. ఈ శాసనము వెనుకటి శాసనానికి ఉత్తరంగా నున్నట్లున్నది.

Fol.112: S.S.1449 (A.D.1528) Sarvadhari Makha Sudda Saptami - In the reign of Veera Pratapa Krishnadevaraya, Vuptaluru village of Siravolla seema seems to have been granted to the scholars. perfect details are not available as the letters are injured. This inscription is said to be under a Cal tree in Siravolla village of Vuptaluru Taluk.

శా.శ.1449 (క్రీ.శ.1528) సర్వధారి మాఘ శుద్ధ సప్తమి - శ్రీ వీరప్రతాప కృష్ణదేవరాయల కాలమందు విద్వన్మహాజనాలకు శిరవాళ్ళ సీమలోని వుప్తలూరి గ్రామమును సర్వమాన్యంగా నిచ్చినట్లు తెలియుచున్నది దానదాత పేర్కొనబడలేదు. అక్షరములు శిథిలమగుటచే వివరములు చక్కగా తెలియుటలేదు. ఈ శాసనము వుప్తలూరి తా. శిరవాళ్ళ గ్రామమునకు ఈశాన్య భాగమందుండు జమ్మిచెట్టు వద్దనున్నట్లు చెప్పబడినది.

S.S.1469 (A.D.1547) Plavanga Sravana Bahula Amavasya - Chinna Avubalayya Deva Maharaja seems to have given a Dana sasanam to the shcolars of Chadulla Dinne Agraharam during the reign of Veerapratapa Sadasiva deva Maharaja. The sasanam records the grant of Chadula Dinne Agraharam given by the donor on behalf of his father before Panduranga Vittaleswara Sannadhi. The donees are entitled by this sasanam to eternal and hereditary enjoyment of this grant. This is said to be at a ruined temple of Anjaneya towards the south of Siravalla village of Chedulla Dinne Taluk.

శా.శ.1469 (క్రీ.శ.1547) ప్లవంగ శ్రావణ బహుళ అమావాస్య - శ్రీ సదాశివ దేవమహారాయలుగారు విజయనగర రాజ్యమేలుచుండగా శ్రీ నరసింగరాజుగారి పుత్రులైన అవుబళయ్య దేవ మహారాజులుగారు విద్వన్మహాజనులకు ఒక ధర్మశాసనము ఇచ్చెను. విద్వన్మహాజనులకు శిరవాళ్ళ సీమలోని చదుళ్ళదిన్నె అగ్రహారమును నరసింగరాజు రఘుపతి రాజు అవుబళరాజు గారికి పుణ్యంగాను పాండరంగ విఠలేశ్వర సన్నిధిని సర్వమాన్యంగా ధారవోసినట్లు చెప్పబడినది. దానగ్రహీతలు ఈమాన్యమును పుత్ర పారంపర్యంగాను, ఆచంద్రార్కస్థావిగాను అనుభవించునట్లు ఇవ్వబడినది.

ఇది చెదుళ్ళదిన్నె తాలూకా శిరవాళ్ళ గ్రామానికి తూర్పుననుండి పాడుపడ్డ ఆంజనేయ దేవాలయం వద్దఉండు శాసనము.

Fol.113: S.S.1482 (A.D.1560) Roudri Chaitra when Veerapratapa Sadasivadevaraya was ruling Vijayanagar, Chinniah, the son of Kesavaiah and Lakshmayya, the brother of Marri Veeraiah are mentioned as the donors of this sasanam. Scholars and Sham priests of Chadulla Dinne are the donees. The donors are understood to have purchased the Chadulla Dinne Agraharam and contributed the same for the conduct of Nivedyam to Hanumanta Perumal temple of that place. The sasanam calls the persons acting in contravention of its rulers as sinners.

The sasanam is said to be towards the west of previous one.

శా.శ.1482 (క్రీ.శ.1560) రౌద్రి చైత్ర - శ్రీ వీరప్రతాప సదాశివ మహారాయలుగారు విజయనగరమును ఏలుచుండగా కేశవయ్య కుమారుడు చన్నయ్యను, వీరయ్య తమ్ముడు లక్ష్మయ్యను విద్వన్మహాజనులకు సమర్పించిన ధర్మశాసనమ క్రమము క్రింద వివరంపబడినది. ఈ శాసనకర్తలు చదుళ్ళదిన్నె అగ్రహారమునుకొని దానిని ఆచంద్రార్కస్థావిగా చదుళ్ళదిన్నె హనుమంత పెరుమాళ్ళకు నైవేద్య నిమిత్తం విప్రవినోదులకల్లాను ధారవోసి సమర్పించినట్లు చెప్పబడినది. ఈ ధర్మమును తప్పినవారు పాపములకు లోనగుదురు.

ఈ శాసనము వెనుకటి శాసనమునకు పడమట ఉన్నట్లు చెప్పబడినది.

S.S.1469 (A.D.1547) Plavanga. this sasanam belongs to the reign of Sadasivadevaraya of Vijayanagar. Nandala Chinna Avubalayya deva Maharaja is mentioned as the other. The donees are said to be the scholars of Peruru.

This is said to be a damaged inscription under a Margosa tree on the eastern side of Siravalla village of Perur Taluk.

శా.శ.1469 (క్రీ.శ.1547) ప్లవంగ - ఈ శాసనము శ్రీ వీరప్రతాప సదాశివరాయల విజయనగర రాజ్య పరిపాలన కాలము నాటిది. దీనియందు నందెల శింగరాజుగారి పౌత్రులున్ను, నరశింగరాజుగారి పుత్రులైన నందెల చిన్నఅవుబళయ్య దేవమహారాజు దాతగా బేర్కొనబడినాడు. పెరూరు విద్వన్మహాజనులు ఈ ధర్మశాసనమునకు ప్రతిగ్రహీతలు. ఈ శాసనము శిథిలమగుటచే తక్కిన వివరములు తెలియుటలేదు. ఇది పెరూరు తాలూకా శిరవాళ్ళ గ్రామమునకు తూర్పుననున్న వేపమాను క్రింది శాసనము అని చెప్పబడినది.

M.1339 కేశవస్వామి దేవాలయము (Kesavaswami Temple)

S.S.1440 (A.D.1518) Bahudhanya Ashada Suddha Pournami - Nallakatla Duggasani Yellireddi, Nemalitanna Kasi Reddi, Kagineni Timmaya, Yerramaneni Chinna Timmayya etc joined together and seemed to have constructed a mantapam outside the Chennakesava temple of Nallagatla in Kandukuri seema. It is understood that Bukka Raju Thimmayya granted a chenu for this purpose. It is

said that persons undertaking to safeguard this mantapam from destruction are entitled to eternal and hereditary enjoyment of this grant. The boundaries of this chney are given in detail. The sasanam considers the misusers of this grant as sinners.

This is said to be at Kesavaswami temple in Nallagatla Taluk.

శా.శ.1440 (క్రీ.శ.1518) బహుధాన్య ఆషాఢ శుద్ధ పూర్ణిమ - నల్లకట్ల దుగ్గసాని యెల్లిరెడ్డి, కసిరెడ్డి, కాగినేని తిమ్మయ్య, తిమ్మారెడ్డి, నాగన్న మొదలగువారు కంకూరి సీమలోని నల్లగట్టన చెన్నకేశ్వరునికి వెలుపట కట్టిన మంఠపమునకు బుక్కరాజు తిమ్మయ్య దేవమహారాజు ఒకచేనును సమర్పించెను. మంఠపము శిథిలము కాకుండ రక్షించువారు ఈ చేనును పుత్రపౌరం పర్యంగాను, ఆచంద్రార్కస్థావిగాను అనుభవించవచ్చునని నిర్ణయింప బడినది. చేను సరిహద్దులు విశదముగా నివ్వబడినది. ఈశాసన ధర్మమును తప్పినవారు పాపాత్ములగుదురు.

ఇది నల్లగట్ట తాలూకాలో కేశవస్వామి దేవాలయము వద్దనుండు శాసనము.

Fol.114: S.S.1460 (A.D.1538) Vilambi Vaisakha Suddha Pournami. This belongs to the reign of Achyuta Devaraya over Vijayanagar. Achyuta Devaraya had the idols of twelve Alwars made and placed in Nallagatla Chennakeswara perumal sannahi by Kasa Ramoju. He seemed to have granted a Chenu as a hereditary one to Kasa Ramoju in token of his service.

This is said to be towards the north of previous one.

శా.శ.1460 (క్రీ.శ.1538) విళంబి వైశాక శుద్ధ పూర్ణిమ - ఈ శాసనము అచ్యుతదేవరాయల రాజ్య పరిపాలనా కాలమునాటిది. అచ్యుత దేవరాయలు గారు నల్లగట్ట చెన్నకేశ్వర పెరుమాళ్ సన్నిధియందు పన్నెండు ఆళవార్ల విగ్రహములను కాశరామోజు చేతచేయించి ఉంచినట్లు చెప్పబడినది. అతడు రామోజుసేవ నిమిత్తంగాను కందకూరి సీమలోని నల్లగట్టలో ఒకచేనును పుత్రపౌరం పర్యంగాను, ఆచంద్రార్కస్థావిగాను ఇచ్చినట్లు చెప్పబడినది. ఇది వెనుకటి శాసనమునకు ఉత్తరముగా నుండునట్లు తెలియుచున్నది.

Kalayukti Margasira Bahula Amavasya Nambi Veeramayya is understood to have built a graint pit. He is said to be the worshipper

of Nallagatta Chennakeswara. This is said to be the stone inscription towards the west of the previous one.

Another inscription is said to be towards the east of the previous one. No details regarding this are not available as the letters on this inscription are not clear.

కాలయుక్తి మార్గశిర బహుళ అమావాస్య నల్లగట్ట చెన్నకేశ్వరుల దాసుడగు నంబివీరమయ్య ఆచంద్రార్క-స్థాయిగా పాతర కట్టించినట్లు చెప్పబడినది. ఇది వెనుకటి శాసనమునకు పడమటనున్నట్లు చెప్పబడినది.

ఈ శాసనమునకు తూర్పున మఱియొక శాసనమున్నట్లు చెప్పబడినది. దీని లిపిని అక్షరములు శిథిలమై ఉండుటచే ఈశాసన మందలి వివరములు తెలియుటలేదు.

M.1340 Hanumantaraya Temple

S.S.1470 (A.D.1547) Kilaka Makha Suddha Saptami - in the reign of Veerapratapa Sadasiva devaraya over Vijayanagar, Chinna Timmayya Deva Maharaju, the son of Timmaraju and grandson of Ramaraju seems to have given a grant to village clerks (Karnams) of Hera and Chintakunta villages in Avuku seema as the means of their livelihood. The nature of the grant is not clear. The grant is understood to have been given as an everlasting and hereditary one on Ratha Saptmi day.

This is said to be at Hanumantaraya temple being west to Siravalla fort of Pedda Chintakunta Taluk.

శా.శ.1470 (క్రీ.శ.1547) కీలక మఖ శుద్ధ సప్తమి - శ్రీ వీరప్రతాప సదాశివదేవ రాయల విజయనగర రాజ్యపాలన కాలమందు, రామరాజు పౌత్రుడైన, తిమ్మరాజు పుత్రుడైన చిన్నతిమ్మయ్య దేవమహారాజు అవుకు సీమలోని హెరగ్రామం, చింతకుంటగ్రామ కరణాలకు రథసప్తమి పుణ్య కాలమందు ఇచ్చిన మాన్యములు చెప్పబడి యున్ని. ఇది పుత్రపౌరం పర్యంతం ఆచంద్రార్క-స్థాయిగా నివ్వబడినది.

ఇది పెద్దచింతకుంట తాలూకా విరవాల్ళ కోటకు పశ్చిమాన హనుమంత రాయ దేవాలయం వద్దవున్నట్లు తెలియుచున్నది.

M.1341 రామేశ్వర దేవాలయము (Rameswara Temple)

Fol.115: S.S.1638 (A.D.1442) Durmathi Pushya Suddha Pournami - Saluva Kampayya Deva Maharajulu, the son of Avubalya Deva Maharaja and Vobayamma and grandson of Langampayya Deva Maharaja and Kandayamma issued a Dana sasanam. It speaks about the grant of all vrithis previously belonging to temples to vedic brahmins as an everlasting manyam in memory of donor's parents on Lunar Eclipse day. It is said that any attempt to tax those donees in contradiction to this sasanam will be a sin.

This is said to be a broken inscription at Rameswara temple towards the west of previous sasanam.

శా.శ.1368 (క్రీ.శ.1442) ధుర్మతి - పుష్య - శుద్ధ పౌర్ణమి - లంగంపయ్య దేవమహారాజులకున్ను కందాయమ్మకున్ను పౌత్రుడైన, అవుబళయ్యదేవ మహారాజులకున్ను, వోబాయమ్మకున్ను పుత్రుడైన సాలువ కంపయ్య దేవమహారాజులుగారు పూర్వము దేవస్థానాలకు ఇవ్వబడిన వృత్తుల నన్నిటిని శోత్రియులకు ఆచంద్రార్కస్థావిగాను, తల్లిదండ్రులకు పుణ్యంగాను సోమగ్రహణ పుణ్యకాలమందు సర్వమాన్యముగా నిచ్చినట్లు చెప్పబడినది. ఈదాన గ్రహీతలను ఇవ్వబడిన మాన్యముపై పన్నులు వసూలు చేయకూడదని చెప్పబడినది.

ఈ శాసనము రామేశ్వర దేవాలయమందున్నట్లును, వెనుకటి శాసనమునకు పడటమ ఉన్నట్లు తెలియుచున్నది.

Vilambi Ashada Bahula Saptami - Tammala Paruvathu had the idol of Ganesa made by Kamamali Kommana. The formers seems to have given a chenu for this purpose. The sasanam says that the persons acting against the provisiosns of the sasanam will have to be considered as traitors of god.

This is said to be on a pillar in Rameswara temple.

విలంభి - ఆషాఢ - బహుళ సప్తమి - తమ్మల పరువతు, కమమలి కొమ్మనచేత గణేశుని చేయించినందుకు, ఆ చేనును దానముగా నిచ్చినట్లు

చెప్పబడినది. ఈ శాసనధర్మమును తప్పినడుచవారు దేవతాద్రోహులగుదు రని దీనియందుగలదు.
ఈ శాసనము రామేశ్వర దేవాలయములోని స్తంభముపై నున్నట్లు చెప్పబడినది.

Akshaya - Karthika - Bahula - Amavasya - Mallisetti, the son of Srinranga Puranganula Vallabhi setti who was the resident of IBjeti seems to have Kunduruvagu by way of charity. The writer of this sasanam seems to be papayya, the son of Tipparaju Nagaiah. The sculptor for this sasanam seems to be Basavoju, the son of Nagabathu of Injeti.
This is sasanam is said to be on the second side of the pillar in Rameswara temple.

అక్షయ - కార్తీక - బహుళ అమావాస్య శ్రీరంగ పురంగానుల వల్లభిశెట్టి కొడుకు మల్లిశెట్టి ధర్మాన్కి చింతకుంట నడిపొలాన, కుందురువాగు తూర్పున ఒకగుంట కట్టెను. ఈశాసనమును వ్రాసిన వాడు కరణం తిప్పరాజు కొడుకు పాపయ్య దీనిని మలభిన వాడు యింజేటి నాగబత్తుని కొడుకు బసవోజు.
ఇది రామేశ్వర దేవాలయములోని స్తంభముపై రెండవ ప్రక్క వ్రాసియున్న శాసనము.

Sukla Ashada Suddha Pournami - One fourth of the portion of Chintakunta Ramaya Sthanam belonging to Siravolla Annajiyya seems to have been sold to Chakavemula Nagajiah. The sons of Annajiaj certified the sale transaction undertaken by their father Pachama Reddi, Kasavi Reddi etc are mentioned as witnesses to this effect. The writer of the sasanam is Jogaraju Vobalaraju. The task of engraving the words on stone is attributed to Barojumalu.
This is said to be on the pillar north to the previous pillar.

శుక్ల - ఆషాడ - శుద్ధ పౌర్ణమి చింతకుంట రామయదేవరస్థానంలో శిరివోళ్ళ అన్నజియ్యకు చెల్లు నాల్గన పాలు చాకీవెముల నాగజియ్యకు క్రయముగా నిచ్చినట్లు చెప్పబడినది. అన్నజియ్యా కొడుకులు తమ తండ్రి

క్రయముగా నిచ్చినదానిని నాగజియ్య ఆచంద్రార్క తారకరెగాను అనుభవించుటకు సమ్మతినిచ్చిరి. ఇందుకు పాచమరెడ్డి, కసవెరెడ్డి మున్నగువారు సాక్షులుగా బేర్కొనబడిరి. ఈశాసనము వ్రాసినవారు జోగరాజు వోబళరాజు. ఈ శాసనము మలచినవాడు బరోజమలు. ఇది వెనుకటి స్తంభశాసనమునకు ఉత్తరంగా నుండే స్తంభముపై నున్నది.

M.1342 గోపాలస్వామి దేవాలయము (Gopalaswami Temple)

Fol.116: This inscription is dated as S.S.1473 (A.D.1552) Paridhavi Karthika Suddha Dwadasi. Nothing is known from this inscription except it's origin in the reign of Sadasivadeva Maharaya over Vijayanagar.

This is said to be a damaged inscription in Gopalaswamy temple.

ఈ శాసనము శా.శ.1473 (క్రీ.శ.1552) పరిధావి కార్తీక శుద్ధ ద్వాదశి. ఈ శాసనము సదాశివ దేవమహారాయల విజయనగర పరిపాలన కాలమందు ఏర్పడినదనుట తప్ప తక్కిన వివరములు తెలియుటలేదు.
ఇది గోపాలస్వామి దేవాలయములో శిథిలమైవున్న శాసనము.

S.S.1469 (A.D.1546) Plavanga Sravana Bahula Amavasya - In the reign of Sri Veerapratapa Sadasivadeva Maharaya over Vijayanagar, Avubalayyadeva Maharaju, the son of Narasingaraju and grandson of Nandala Singaraju gave a Dana patta to the scholars of Devarayapura Agraharam. It records the grant of entire Devarayapura Agrahara to them on a sacred day in memory of Narasingaraju. Raghupathy Raju Avubalaraju. The grant seems to have given at Panduranga Vittaleswara Sannadhi as everlasting and hereditary. The sasanam views the misusers of this grant as sinners. The given christian era seems incorrect.
This is said to be in Hanumantaraya temple towards the west of Siravollu village of Chintakunta Taluk

శా.శ.1469 (క్రీ.శ.1546) ప్లవంగ - శ్రావణ - బహుళ అమావాస్య - శ్రీవీరప్రతాప సదాశివదేవ మహారాయల విజయనగర పరిపాలన

సమయమందు నందెలసింగరాజు గారి పౌత్రులైన, నరసింగరాజు గారి పుత్రులైన నందెలచిన్న అవుబళయ్య దేవమహారాజులుగారు దేవరాయ పురాగ్రహారములోని సమస్త విద్వన్మహాజనులకున్ను ఇచ్చిన దానపత్ర వివరములు నిందుగలవు. ఈదానదాత శిరవోళ సీమలోని దేవరాయ పురాగ్రహారము నందలి సమస్తమును మాన్యంగా నరసింగరాజు రఘుపతిరాజు అవుబళరాజుగార్కి పుణ్యంగాను ఆచంద్రార్కస్థాయిగాను పాండురంగ విఠలేశ్వర సన్నిధిని విద్వన్మహా జనులకిచ్చినట్లు చెప్పబడినది. ఈధర్మ మును తప్పినవారు పాపములకు లోనగుదురు అని చెప్పబడి ఉన్నది. ఇది చింతకుంట తాలూకా శిరవోళ్ళు గ్రామమునకు పడమట వున్న హనుమంతరాయ దేవాలయములో నున్నట్లు తెలియుచున్నది.

Fol.117: S.S.1466 (A.D.1544) Roudri Karthika Suddha Dwadasi - This sasanam belongs to the reign of Veerapratapa Sadasivadeva Maharaya over Vijayanagar. It records the offer of Gubagundam Agraharam of Avuku seema to all scholars of that place under the orders of Sadasivaraya by Chinna Timmaya Deva Maharaju, the son of Timmaraju and grandson of Ramaraju. The recipeints of this grant are allowed to eternal and hereditary enjoyment of it. The over-riders of this sasanam are termed as shameless persons.

This is said to be in existence opposite to Ashavatha tree of Siravolla village of Gubagundam Taluk.

శా.శ.1466 (క్రీ.శ.1544) రౌద్రి కార్తీక శుద్ధ ద్వాదశి ఈ శాసనము శ్రీవీరప్రతాప సదాశివ దేవమహారాయల రాజ్యపాలనము నాటిది. అవుకు శీమలోని గూబగుండం అగ్రహారమును రామరాజుగారి పౌత్రుడైన, తిమ్మరాజు గారి పుత్రుడైన చిన్నతిమ్మయ్య దేవ మహారాజులు గారు సదాశివరాయల ఆనతిని గూబగుండంలోని విద్వన్మహా జనులకందటికి పుత్రపౌత్ర పారంపర్య ఆచంద్రార్కస్థాయియైన మాన్యంగానిచ్చినట్లు చెప్పబడి నది. దీనిని తప్పినవారు మానలేని వారు అని చెప్పబడియున్నది.

ఈ శాసనము గూబగుండం తాలూగా శిరవోళ్ళ గ్రామంలోని రావిచెట్టున కెదురుగా నున్నట్లు తెలియుచున్నది.

M.1343 చింతకుంట తాలూకాలోని శిలా శాసనములు
(Stone inscription of Chintakunta Taluk)

Fol.118 :

M.1344 కొఱ్ఱపాడు (Korrapadu)

Fol.119 : S.S.1472 (A.D.1551) Virodhi Kruthu Ashada Suddha Dwadasi - this sasanam seems to have been issued during the reign of Veera Pratapa Sadasivadeva Maharaya. Avubaleswara Deva Maharaja, the son of Chinna Avubaleswaradeva Maharaja and grandson of Nandala Pedda Avubaleswara Deva has granted a chenu to Narayana Jiyyaru garu, the disciple of Gopajiyya in Korraptu village being west to Mandikota seema of Udayagiri on Prathama Dwadasi at the bank of Pinakini (Pennar) river. The grant is given eternally to the donee and the disciples succeeding him.

This is said to be a stone inscription opposite to Chenna Kesava Swami temple in Korrapati village of Chintakunta Taluk.

శా.శ.1472 (క్రీ.శ.1557) విరోధికృతు - ఆషాఢ - శుద్ధ ద్వాదశి ఈశాసనము వీరప్రతాప సదాశివ రాయల రాజ్యపరపాలనా కాలమునకు సంబంధించినది. నందెల పెద్ద అవుబళేశ్వర దేవ పౌత్రులైన, చిన్న అవుబళేశ్వర పుత్రులైన అవుబళేశ్వర దేవమహారాజులు గారు గోపజియ్యగారి శిష్యులైన నారాయణజియ్య గారికి ఉదయగిరి రాజ్యమునకు చెల్లునుండి కోటసీమకు పడమట ఉన్న కొఱ్ఱపాటు గ్రామములో ఒకచేనును ఆచంద్రార్కస్థావిగాను, శిష్యపారంపర్యంగాను సమర్పించినట్లు తెలియ వచ్చుచున్నది.

ఈ శిలాశాసనము చింతకుంట తాలుకాలోని కొఱ్ఱపాటి గ్రామాన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం యెదుట కలదని వ్రాయబడినది.

Fol.120 : This is said to be an eye-copy of the inscription being opposite ot the shrine of the temple.

In one half of the ornamented hall of that temple appears

another sasanam with the figures of Conch, discuss, the weapons of Vishnu and Anjaneya. This is timed as Rakshasa Karthika Bahula Ekadasi Somavaram only Channama Nayani, the son of Chandinayani is mentioned.

మొదటిది గర్భగుడి యదుటనున్న శాసన నకలు. రెండవ శాసనము ఈగుడి రంగమంటపములో సగము తునక పైనున్నట్లు చెప్పబడినది. దీనియందు శంఖు చక్రము, ఆంజనేయుల చిత్రవర్ణన కలదు. ఈశాసన కాలము రాక్షస - కార్తీక బహుళ ఏకాదశి సోమవార చండినాయని కొడుకు చన్నమనాయని నామము తప్పతక్కిన వివరములు కానరావు.

The two Hale-Kannada inscriptions are said to be in ruins at Siva temple being south to this temple.

ఈ దేవాలయమునకు దక్షిణం శివాలయము వద్దయుండు రెండు ప్రాచీన హళెకన్నడ శాసనములు శిథిలమై వున్నట్లు చెప్పబడి యున్నది.

M.1345 వేమవరము (Vemavaram)

Fol.120(b)-121(a): S.S.1476 (A.D.1555) Rakhasa Margasira during the reign of Veerapratapa Sadasiva Deva Maharaya. Chennappa, the son of Sivayya and grandson of Veerayya seems to have sanctioned an yearly grant to all scholars and sham priests of Vemavaram Agraharam. The grant is made for the benefit of sham priests in order that Sankranti Mahotsavam may be carried out continuously. A convention that every resident of Vemavara Agraharam has to contribute money to the value of six Rukhas yearly for the conduct of Sankranti Mahotsava to Perumalswamy.

This is said to be at Vemavaram.

శా.శ.1476 (క్రీ.శ.1555) రాక్షస - మార్గశిర - శ్రీ వీరప్రతాప సదాశివ దేవమహారాయల రాజ్య పరిపాలనాకాలమందు వీరయ్యగారి పౌత్రులైన, శివయ్య గారి పుత్రులైన చన్నప్పగారు పెరుమాళ్ళకు సంక్రాంతి

మహోత్సవం ఆచంద్రార్కముగా నడిచేటందుకు, వేమావరం అగ్రహారంలోని విప్రవినోదులకును, విద్వన్మసా జనులకున్ను, యేటేట యిచ్చువృత్తిని ఏర్పఱచెను. ఇది విప్రవినోదులకు పుణ్యంగా నివ్వబడినది. ఈ ధర్మమును తప్పిన విప్రవినోదులు పాపములకు లోనగుదురు. ఈ అగ్రహారంలోని ప్రజలు ఒక్కొక్కరు 6 రూకలు చాం. పెరుమాళ్ళ సంక్రాంతి మహోత్సవమునకు ఏటేట ఇవ్వవలయునను నిర్ణయము ఏర్పడినట్లు వ్రాయబడినది.
ఇది వేమావరంలో వున్నట్లు చెప్పబడినది.

M.1346 మవుజబొందల (Mavuja Bondala)

S.S.1433 (A.D.1510) Pramodhuta Palguna Suddha Dasami - During the reign of Krishna Devarya, Bommi Nayani, the son of Mulikilakki Nayani seems to have dug a stepped well on behalf of Raya. He handed over it to Navi setti, the son of Tippisetti and a chenu for its maintenance.
This sasanam is said to be a broken one being at a well towards the east of Mavuja Bondala Kutta village.

శా.శ.1433 (క్రీ.శ.1510) ప్రమోధూత ఫాల్గుణ శుద్ధ దశమి - శ్రీ కృష్ణ దేవమహారాయల పరిపాలనా సమయమునందు, ములిక్కలి నాయని కొడుకు బొమ్మినాయని రాయలవారికి పుణ్యంగా ఒక నడ బావిని త్రవ్వించి, దానిని తిప్పశెట్టి కుమారుడగు నావిశెట్టికి ఒప్పగించిన నిమిత్తం ఒకచేనును అతనికి ఆచంద్రార్కస్థాయిగా నిచ్చినట్లు చెప్పబడినది.
ఈ శాసనము మవుజ బొందులకుట్ట గ్రామ శాసనములకు సంబంధించినది. ఈశాసనము ఊరి వెలుపట తూర్పుననున్న భావివద్ద పగిలియున్నట్లు చెప్పబడినది.

M.1347 చెన్నకేశ్వర ఆలయము (Chennakeswara Temple)

Fol.121-122: S.S.1466 (A.D.1544) Roudri Makha Suddha Saptami - During the reign of Sri Veerapratapa Sadasivadevara-ya, Singarayya Deva Maharaja, the sons of Timmayya Deva and grandson of Anantaraja Deva seems to have granted a chenu eternally in Bondukanti village

of Mandikota seema to Nandela Timmaya Deva Maharaja for the conduct of Dwipa Naivedyam to Chennakeswara swami. The boundaries of the Chenu are given.

This is said to be at Chennakeswara temple being outside this village.

శా.శ.1466 (క్రీ.శ.1544) రౌద్రి - మాఘ శుద్ధ సప్తమి - శ్రీ వీరప్రతాప సదాశివ దేవరాయల పరిపాలనా కాలమందు అనంత మహారాజుల పౌత్రుడైన, తిమ్మయదేవ మహారాజుల పుత్రుడైన శింగరయ్య దేవమహారా జులు గారు, నందెల తిమ్మయదేవ మహారాజులు గార్కి, శ్రీ చెన్నకేశ్వరుని ధూపదీప నైవేద్యం నిమిత్తం బొందులకుంట గ్రామమందు ఒక చేనును ఆచంద్రార్కస్థాయిగా నిచ్చినట్లు చెప్పబడియున్నది. చేనునకు సరిహద్దులు కూడ నివ్వబడినవి.

ఈ శాసనము చెన్నకేశ్వర దేవాలయమందున్నట్లు చెప్పబడినది.

M.1348 హనుమంతరాయ దేవాలయము (Hanumantaraya Temple)

S.S.1467 (A.D.1545) Visvavasu - Sravana - Bahula - Ashtami - This sasanam relates to the reign of Sri Veerapratapa Sadasivadeva Maharaya. Krishnayya Deva Maharaja, the grandson of Gadyamayya Deva Maharaja is mentioned as the donor. Chennkesvara seems to be the recipient of this grant. Nothing is known beyond this.

This sasanam is said to be at a pillar opposite to Hanumantaraya temple towards the south of the village.

శా.శ.1467 (క్రీ.శ.1545) విశ్వావసు - శ్రావణ - బహుళ అష్టమి - ఈశాసనము శ్రీ వీరప్రతాప సదాశివ దేవమహారాయల పరిపాలనా కాలమునకు చెందినది. గద్యయ్య దేవ మహారాజుల పౌత్రుడగు కృష్ణయ్య దేవమహారజులు గారు చెన్నకేశ్వరులకు దానము యిచ్చినట్లు దీనినుండి తెలియుచున్నది. ఇది అసంపూర్ణమగుటచే తక్కిన వివరములు కానరావు. ఇది ఊరికి తూర్పున హనుమంతరాయని దేవాలయము యదుటగల ధ్వజస్తంభము వద్దనున్నట్లు చెప్పబడినది.

M.1349 వీరభద్ర దేవాలయము (Veerabhadra Temple)

Fol.122-123: S.S.1480 (A.D.1558) Kalayukti Badhrapada Bahula Amavasya Vaira Siddha Bikshavrti Ayya seems to have entrusted a Dana pattra with the following persons. They are 1. Motha Veerayya, the son of Lingayya, 2. Nanjayya, the son of Aragada Veerayya, and 3. Veerappa, the son of Pulli Veerayya regarding the performance of Sivaratri festival. It records the grant of the amount received yearly from the people at the rate of three Rukhas to the above said persons for the celebration of Sivarathri festival in Bondala Kunta Veereswara temple yearly. This sasanam is said to be near Veerabhadra temple.

శా.శ.1480 (క్రీ.శ.1558) కాళయుక్తి - భాద్రపద - బహుళ అమావాస్య. (శ్రీ) వీరప్రతాప సదాశివ దేవమహారాయల రాజ్యకాలమందు వైరశుద్ధ భిక్షావృత్తి అయ్యవారు లింగయ్యకుమారుడగు మోత వీరయ్యకును, అరగడ వీరయ్య కొడుకు నంజయ్యకున్ను, పులి వీరయ్య కొడుకు వీరప్పకున్ను దానపత్ర మొకటిని సమర్పించెను. ఈదాన ప్రతిగ్రహీతలు జనులు శివరాత్రి నాళకు యేటేట మూడేశి రూకల చొప్పున యిచ్చు వీరముష్టి పన్నుతో బొందులకుంట వీరేశ్వరునికి శివరాత్రి ఉత్సవము జరుపించవలయునని చెప్పబడి యున్నది.

ఈ శాసనము వీరభద్ర దేవాలయము దగ్గరవున్నట్లు తెలియుచున్నది.

M.1350 బొందలగుంట (Bondalakunta)

Fol.123: S.S.1469 (A.D.1547) Plavanga - Margasira Bahula Panchami - in the reign of Veerapratapa Sadasiva Deva Maharaya, Ramaraja Deva Maharaja seems to have set up this stone inscription on the order of the former. The details of this sasanam are not clear.

This is said to be a stone inscription towards the east of Bondalakunta village.

శా.శ.1469 (క్రీ.శ.1547) ప్లవంగ - మార్గశిర - బహుళ - పంచమి - శ్రీ వీరప్రతాప సదాశివరాయల రాజ్యకాలమందు రామరాజు దేవమహారాయలు, సదాశివరాయల ఆనతిని ఈశిలాశాసనమును వ్రాయించిన టుల వ్రాయబడియున్నది. ఇది ఊరికి తూర్పున వున్న శిలాశాసనము.

This sasanam is said to be on the eastern side of the village. Nandala Timmarayajjay garu seems to have given a chenu close to Mimosa tree in Bondalakunta village to Kesiraju Chnnappa. Any act of violating the conditions of this sasanam is said to be a sin. The period of this sasanam is not given.

ఈ శాసనము ఊరికి తూర్పున వున్నట్లు చెప్పబడినది. నందెల తిమ్మయ్య దేవమహారాజులుగారు కేశిరాజు చెన్నప్పకు జంభిమాని సమీపమున నుండు చేనును దానముగా సమర్పించినట్లు తెలియుచున్నది. ఈ ధర్మమును తప్పినవారు పాపాత్ములగుదురని కలదు. ఈ శాసనకాలము తెలియుటలేదు.

M.1351 ముద్దనూరు (Muddanuru)

S.S.1503 (A.D.1581) Vsihamakrutha - Vaisakha Bahula Ekadasi Chappidi Siddha Reddi's son Tippa Reddy seems to have given a chenu to Chennakeswara Perumal of Muddhanuru.

This sasanam is said to be at Chennakeswara temple towards the south of Mujjakuru village.

శా.శ.1503. (క్రీ.శ.1581) విషమకృతు - వైశాఖ - బహుళ ఏకాదశి - చప్పిడి శిద్దారెడ్డి కుమారుడగు తిప్పారెడ్డి ముద్దనూరి చెన్నకేశవ పేరుమాళ్ళకు ఒకచేను యిచ్చినట్లు చెప్పబడినది.

ఈశాసనము ముద్దనూరి గ్రామానికి ఉత్తరమున చెన్నకేశవ దేవాలయంవద్ద వున్నట్లు వ్రాయబడినది.

Fol.124: The probable date of this sasanam is given as A.D.1568 Prabhava Makha Suddha Dwitiya, Maddanur and Timmayya garu, the son of Nagaya Deva Maharaja are only mentioned in it.

This is an incomplete inscription being on the eastern side of the previous inscription.

ఈశాసనము 1568 క్రీస్తు శక సంవత్సరమునందు ప్రభవ మాఘ శుద్ధ ద్వితీయ నాటిదైయుండ వచ్చునని చెప్పబడియున్నది. తిమ్మయ్యగారును, మద్దనూరు గ్రామమును తప్పతక్కిన వివరములు కానరావు.
ఈ శాసనము అసంపూర్ణమై వెనుకటి శాసనమునకు తూర్పుననున్నట్లు చెప్పబడి యున్నది.

M.1352 కోశినపల్లె (Kosinapalle)

S.S.1476 (A.D.1554) Anandha - Sravana - Suddha Dwadasi - This Dharma sasanam had its creation in the reign of Sri Veerapratapa Sadasivadeva Maharaya. The donors are said to be Govindayya, the son of Rachayya and grandson of Gondindayya, Vallabhayya, the son of Veeraya and grandson of Vallabhayya and Veerayya and Mallayya, the sons of Lingayya and grandsons of Alingayya. They seemed to have diverted the donation hitherto given to Shan priests by the residents of Kosinepalle of Channur seema to Kona Tiruvengalanatha for the conduct of his utsavama. Any sort of misuse of this sasanam shall be a sin.
This is said to be one of the inscriptions of Kosinepalle village being at Chennakeswara temple.

శా.శ.1476 (క్రీ.శ.1554) ఆనంద శ్రావణ శుద్ధ ద్వాదశి ఈశాసనము శ్రీవీరప్రతాప సదాశివ దేవరాయల పరిపాలన కాలమునందు సృష్టింపబడినట్లు తెలియుచున్నది. గోవిందయ్య పౌత్రుడైన, రాచయ్య పుత్రుడైన గోవిందయ్యను, వల్లభయ్య పౌత్రుడైన వీరయ్య పుత్రుడైన వల్లభయ్యకు, ఆలింగయ్య పౌత్రులగు, లింగయ్య పుత్రులగు వీరయ్య, మల్లయ్యలను వారు ఈశాసన దాతలుగా బేర్కొనబడిరి. వీరు చన్నూరు సీమలోని, కోశినపల్లె మహాజనాలు విప్రవినోదులకు యిచ్చె త్యాగ వర్తనలను కొన తిరువెంగళనాధుని తిరునాళ్ళకు సర్వమాన్యంగాను, విప్రవినోదులకు పుణ్యంగాను సమర్పించినట్లు చెప్పబడినది. ఈ ధర్మమును తప్పినవారు తల్లిదండ్రుల వధించిన పాపాన బోవువారు అని వ్రాయబడియున్నది.
ఈశాసనము కోశినెపల్లె గ్రామములోని చెన్నకేశ్వర దేవాలయమందు కలదు.
ఇది కోశినెపల్లె గ్రామశాసనములకు చెందినది.

Fol.125: Siddharti Nama - Chaitra - Bahula - Saptami - This dharm sasanam seems to have been established by Bandari Nayani, nagi Nayudu, tali Nayudu and Hanumappa Nayani and given to Mallajiyyalu. Further details are not clear. This is said to be an incomplete stone inscription facing the Siva temple being south to the previous inscription.

శిద్ధార్థి - చైత్ర - బహుళ - సప్తమి - మందారినాయని, నాగినాయుడు, దెలినాయుడు, హనుమప్పనాయని గార్లను వారు ఈ ధర్మశాసన కర్తలు అని వ్రాయబడియున్నది. ఈ శాసన ప్రతిగ్రహీత తమ్మళమల్ల జియ్యలు. శాసనమందు తక్కిన వివరములు తెలియుటలేదు. ఈ శాసనము గతశాసమునకు పశ్చమవైపు శివాలయయదుట పాతిన జూతిపై వున్నట్లు తెలియుచున్నది.

M.1353 మవుజెనల్ల పల్లెగ్రామ శాసనములు

(Mavujae Nallapalle village inscriptions)

Fol.125(b)-126(a): S.S.1478 (A.D.1556) Khara - Ashtami - Somavaram - In the reign of Sri Veerapratapa Sadasivadeva Maharaa, Vontipulli Veerappa, the disciple of Rudraya seems to have offered this Danapatra to Nallaballi Veereswara Swamy of Mandikota seema in memory of his teacher. The purpose of this offer is to conduct the Dupa Dipa Nivedyam to the latter. The sasanam records the transfer of Jangam beggars' dues. Persons who had hitherto been paying Jangam beggar's tax at the rate of one Mada (1/2 varaha) are aksed by this sasanam to contribute the same for the conduct of Dupa Dipa Nivedyam of Veereswaraswamy. The sasanam is understood to view the Jangam beggars acting otherwise as sinners. The extent of sin is also defined.

This is said to be a stone inscription towards the south-west of Chennakeswara temple.

శా.శ.1478 (క్రీ.శ.1556) ఖర - అష్టమి - సోమవారము శ్రీ వీరప్రతాప సదాశివ దేవ మహారాయల విజయనగర పరిపాలనా కాలమందు రుద్రయ శిష్యుడు వొంటిపులి వీరపు తనగురువులకు పుణ్యంగాను మందికోట సీమలోని నల్లబల్లి వీరేశ్వరస్వామికి దానపత్రమును సమర్పించినట్లు చెప్పబడి యున్నది. ఇది వీరేశ్వరస్వామి దీపనైవేద్యముల నిమిత్తం ఇవ్వబడినది. ఏటేటా ఒక మాడలెక్కను నల్లబల్లి వీరముష్టి పన్ను యిచ్చినవారు వీరేశ్వరునికి దూపదీప నైవాధ్యాలకు యిచ్చుచుండ వలయునని ఈ శాసనమందు తీర్మానము కలదు. ఈ ధర్మమును తప్పినడచిన వీరముష్టులు పాపములకు పాత్రులగుదురు.

ఇది చెన్నకేశ్వర దేవాలయమునకు నైరుతి మూలనున్న శిలాశాసనము.

Fol.126(a)-127(a): S.S.1476 (A.D.1554) Ananda - Sravana Suddha Dwitiya. This sasanam belongs to the reign of Sri Veerapratapa Sadasiva Deva Maharaya. Malla-kayya Siddhayya, the son of Kesaviah and grandson of Peda Kesaviah, Govindaiah, the son of Rudrayya and grandson of Govindagiri, Govindayya, the son of Rachappa and grandson of Govindiah and Vellabhayya, the son of Veerayya and grandson of Vallabhayya joined together and rendered this sasanam. Consequent on the creation of this sasanam, the yearly grant of Sham priests has turned to be an eternal grant to Chennakeswara Perumal of Nallaballi village in Mandikota seema for the celebration of Krishna Jayanti Mahotsavam. Residents of the village have been asked to contribute to Krishna Jayanti annually at the rate of six rukhas per head. Sham priests who act against this will be treated as sinners. The acceptance of this sasasanam can be evidenced by a number of signatures at the end of it.

This is said to be a stone inscription opposite to ornamented hall of the people.

శా.శ.1476 (క్రీ.శ.1554) ఆనంద - శ్రావణ శుద్ధ ద్వితీయ ఈశాసనము శ్రీవీరప్రతాప సదాశివి దేవమహారాయల రాజ్యపరిపాలనా కాలమునకు చెందినది. పెదకేశవయ్య గారి పౌత్రులైన, కేశవయ్యగారి పుత్రులైన మలకయ్య శిద్ధయ్యను, గోవిందగిరి పౌత్రులైన, రుద్రయ్యపుత్రులైన గోవిందయ్యను, గోవిందయ్య పౌత్రులైన, రాచప్ప పుత్రులైన గోవింద య్యను, వల్లభయ్య పౌత్రులైన, వీరయ్యపుత్రుడైన వల్లభయ్యతో కలసి యేటేట విప్రవినోదుల కందరికిని పుణ్యంగాను నల్లబల్లి కేశవపెరుమాళ్ళకు శ్రీకృష్ణజయంతి ఉత్సవం నిమిత్తం ఆచంద్రార్కస్థావిగాను దారవోసి యిచ్చినట్లు వ్రాయబడి యున్నది. గ్రామములోని మహాజనాలందఱును ఏటేట ఆరా రూకలు చొప్పున శ్రీకృష్ణజయంతి ఉత్సవమునకు ఇయ్యవలయును. ఈ ధర్మమునకు విప్రవినోదులెవరైన తప్పినడచిన పాపాత్ములగుదురను విషయమందు కలదు. ఈశాసనమందు కొందఱి చేవ్రాలు కానవచ్చు చున్నవి.

ఇది రంగమంఠపము ఎదుటనున్న రాతిశాసనము.

Rakshasa year is only mentioned as the date of this sasanam. This sasanam records the chenu given on lease to Nallaballi Reddi Karnams by the tenants of Rangapati Raju. The located place of the chenu and its boundaries are given. Further details are not clear.

This is said to be towards the south of previous one.

ఈ శాసనకాలము రాక్షస సంవత్సరములోనిది అని చెప్పబడినది. దీనియందు శాలివాహన, క్రీస్తుశకములు కానరావు. శ్రీరంగపతి రాజుగారి కర్తలు నల్లబల్లె రెడ్డికరణాలకు చేనును గుత్తువకు ఇచ్చినట్లు దీనియందు చెప్పబడియున్నది. ఈచేను వున్నచోటు, దానిసరి హద్దులు కూడ నివ్వబడినవి. ఈ శాసనమందలి అక్షరము చక్కగా లేనందున, తక్కిన వివరములు తెలియవచ్చుట లేదు.

ఈ శాసనము వెనుకటి శాసనమునకు దక్షిణమున వున్నట్లు తెలియుచున్నది.

Fol.128: S.S.1545 Prabhava - Magha - Suddha - Panchami. This sasanam records the grant of Garuda Sthambam to Nallaballi

Chennaraya by Guruvireddi, the son of Malla Reddi.

This is said to be on a wall towards the west of previous one.

శా.శ.1545 - ప్రభవ - మాఘ - శుద్ధ - పంచమి - మల్లారెడ్డి పుత్రుడైన గురివిరెడ్డి నల్లబల్లి చెన్నరాయణికి గరుడస్తంభమును సమర్పించిన విషయము యిందు కలదు.

ఈ శాసనము వెనుకటి శాసనమునకు పశ్చిమమున ఉండు గోడపై వున్నట్లు తెలియుచన్నది.

S.S.1456 (A.D.1533) Vijaya - Margasira - Suddha - Prathama - Wednesday. This sasanam speaks about the grant of Garuda Sthambam to Hanumanta Deva by mallaya.

This is said to be a stone inscription towards the east of Anjaneyaswami's Garuda Sthambam.

శా.శ.1455 (క్రీ.శ.1533) విజయ మార్గశిర శుద్ధ ప్రథమ బుధవారము మల్లయ హనుమంతదేవునికి గరుడస్తంభమును సమర్పించినట్లు ఈ శాసనమందు వ్రాయబడియున్నది.

ఈ శాసనము ఆంజనేయస్వామి గరుడస్తంభమునకు తూర్పున నున్నరాతిపై ఉన్నట్లు తెలియవచ్చు చున్నది.

Fol.128(b) : S.S.1469 (A.D.1547) Plavanga Margasira Bahula Chaturthi - This sasanam dates back to the reign of Sri Veerapratapa Sadasivadeva Maharaa. On the order of Sadasivadevaraya, Nandyala Timmaraju had the sasanam written in the presence of Ramrajayya Deva. By this sasanam Kondroju is exempted from the barber's tax while Siddhayya from Dommari tax.

This is said to be a stone inscription towards the south of previous one.

శా.శ.1469 (క్రీ.శ.1547) ప్లవంగ - మార్గశిర - బహుళ - చతుర్థి - ఈ శాసనము శ్రీవీర ప్రతాప సదాశివ దేవమహారాయలు రాజ్యము చేయుచుండిన కాలమునాటిది. రామరాజయ్య ముందట సదాశివ దేవరాయల

ఆనతిని నంద్యాల తిమ్మరాజు ఈ శాసనము వ్రాయించినట్లు చెప్పబడినది. ఈ శాసనమువలన కొండ్రోజు మంగలివాండ్ల పన్నునుండియు, సిద్దయ్య దొమ్మరి పన్ను నుండియు తప్పింపబడిరి.
వెనుకటి శాసనమునకు దక్షిణవైపు వున్నరాతిపై ఈ శాసనమున్నట్లు చెప్పబడియున్నది.

S.S.1355 (A.D.1433) Pramata Karthika Suddha Thrutiya - Appaya Deva Maharajulu, the son of Rachaya Deva Maharaja and Pandavayya garu are said to be the donor and donee of this sasanam respectively. Further details are not available for the letters on this inscription are lost.
This is said to be a stone inscription towards the north of a well.

శా.శ.1355 (క్రీ.శ.1433) ప్రమాద - కార్తీక - శుద్ధ తృతీయ - రాచయ్య దేవమహాజుల కుమారుడైన అప్పయ దేవమహారాజులు ఈ శాసనమునకు దాతగాను, పాండవయ్యగారు ప్రతిగ్రహీతగాను పేర్కొనబడిరి. అక్షరములు పోయినందున ఈ శాసనము నుండి తక్కిన వివరములు తెలియుటలేదు.
ఈ శాసనము చేదభావికి ఉత్తరంగా నున్న రాతిపై కలదని తెలియవచ్చు చున్నది.

M.1354 దుద్యాల గ్రామంలో వుండె శాసనాలు (Inscriptions of Dudyala Village)

Fol.129: S.S.1466 (A.D.1544) Krothi - Magha - Suddha Saptmi - This sasanam seems to have originated in the reign of Sri Veerapratapa Sadasivadevamaharaya. It deals with the grant of lands belonging to Varadaraju in Dudyala village to Mummayya, Papanambi, Peda Bodayya Gumma Nambi etc. by Nandela Timmayya Deva Maharaja for the conduct of Nivedyams and diparadhana to Varadaraja swamy. The disobedience to this sasanam is considered as a sin. The donation seems to have been given on

sacred Saptami day at the bank of Pinakini (Penna) river. This is said to be a stone inscription near Varadaraja temple towards the west of the village.

శా.శ.1466 (క్రీ.శ.1544) క్రోధి - మాఘ - శుద్ధ సప్తమి - ఈ శాసనము శ్రీ వీరప్రతాప సదాశివ దేవమహారాయల రాజ్యపరిపాలనా కాలములోనిది. ఘండికోట సీమలోని దుద్యాల వరదరాజులకు చెల్లె భూములను ముమ్మయ్య, పాపానంబి, పెద బోదయ్య, గుమ్మనంబి మొదలైనవారికి నందెల తిమ్మయ్య దేవమహారాజులు గారు సప్తమి పుణ్యకాలమందు పినాకిని నదీ తీరమందు సమర్పించినట్లు చెప్పబడియు న్నది. ఆ స్వామికి దీపారాధన, నైవేద్యముల నిమిత్తం ఈ దానము సర్వమాన్యముగాను, ఆచంద్రార్కస్థావిగాను ఇవ్వబడినది.
ఇది ఊరికి పశ్చిమమున వరదరాజుల దేవాలయమువద్ద వున్న రాతిశాసనము.

S.S.1635 Swabhanu Badhrapada Bahula Pournami - This sasanam deals with the contribution of Chenna Mallappa and others belonging to fifty six places for the performance of Thaliga Diparadhan to Dudhela Varadharaja Swamy.
This sasanam is said to be at the ornamented hall of the temple.

శా.శ.1635 స్వభాను - భాద్రపద బహుళ పౌర్ణమి చన్నమల్లప్ప మొదలైన యాభైఆరు దేశములవారు శ్రీ వరదరాజస్వామి తళిగె దీపారాధన నిమిత్తం ఇచ్చినదానమును ఈ శాసనమందు చెప్పబడినది.
ఈశాసనము రంగమంతపము నందున్నట్లు వ్రాయబడియున్నది.

This sasanam is dated as Krodhana - Magha - Bahula - Thridasi - Monday - Sri Varadarajulu garu seems to have constructed a big lake in memory of Nandela Narapuraju.
This is said to be towards the west of previous one.

ఈశాసన కాలము క్రోధన సం. మాఘ - బహు - త్రిదశి సోమవారము అని కలదు. శ్రీపతికొండ వరదారాజులుగారు నందెల నారపు రాజుగారికి పుణ్యంగాను ఒక పెద్దచెరువును కట్టించినట్లు యిందు చెప్పబడియున్నది.
ఈశాసనము వెనుకటి శాసనమునకు పశ్చిమవైపు వున్నట్లు తెలియుచున్నది.

S.S.1387 (A.D.1465) Parthiva Chaitra Suddha Purnima Thursdaya. Since the sasanam is an injured one, nothing except the name

of Sri Mallikarjuna Deva Maharaya, the son of Veerapratapa Sadasivadeva Maharaya can be seen on it.

This is said to be a stone inscription near a well towards the east of the temple.

శా.శ.1387 (క్రీ.శ.1465) పార్థివ చైత్ర శుద్ధ పూర్ణిమ - గురువారం. ఈ శాసనము శిథిలమైయుండుటచే శ్రీ వీరప్రతాప సదాశివ దేవమహారాయల కుమారుడైన మల్లికార్జున దేవ మహారాయల పేరుతప్ప తక్కిన వివరములు ఏవియును కానరావు.

ఇది దేవాలయమునకు తూర్పున భావి దగ్గర నున్నరాతి శాసనము.

M.1355 పెనికలపాడు (Penikalapadu)

Fol.130: S.S.1438 (A.D.1518) Bahudhanya - Vaisakha Suddha Dwitiya - Sri Baturaju seems to have given this Dharma sasanam to Malli Reddi Basi Reddi. The donor seems to have had a temple constructed for Mahadevara in Penikalapeta village in the name of Vallabharaju for the maintenance of which he set apart a chenu to the eternal and hereditary enjoyment of the donee. The extent of this chenu is also given.

This is said to be a stone inscription south to Siva temple on the eastern side of Penikalapati village.

శా.శ.1438 (క్రీ.శ.1518) బహుధాన్య వైశాక శుద్ధ ద్వితీయ శ్రీభటురాజు, మల్లిరెడ్డి బాపిరెడ్డికి ఈ శాసనమును సమర్పించినట్లు చెప్పబడినది. ఈ శాసనదాత పెనికలపాటి గ్రామమందు వల్లభరాజుకు పుణ్యంగా మహాదేవరకు ఒక గుడిని కట్టించి, దాని నిమిత్తం ఒక చేనును ఆచంద్రార్కస్థావిగాను, పుత్రపౌరం పర్యంగాను యిచ్చినట్లు తెలియవచ్చుచున్నది. ఈచేను సరిహద్దులు ఇవ్వబడినవి.

ఇది పెనికలపాటి గ్రామమునకు తూర్పున శివాలయమునకు దక్షిణవైపునగల రాతిశాసనము.

The date of this sasanam is Nandana Vaisakha Bahula Panchami. The six sons of Nandavarama Tippa Reddi appears to have joined

together and established a Dharma gadi (water tub) in memory of their parents.

This is said to be a stone inscription being west to gadi on the northern side of the village.

ఈశాసనకాలము :- నందన వైశాఖ బహుళ పంచమి. పెనికలపాటి గ్రామాన నందవరం తిప్పారెడ్డి కుమారులు ఆరుగురు ఒకటిగాచేరి తమతల్లి తండ్రులకు పుణ్యంగా ధర్మగుడి కట్టించినట్లు తెలియ వచ్చుచున్నది. ఇది ఊరికి వుత్తరం ధర్మభావి గాడికి పశ్చిమాన వుండు రాతిశాసనము.

M.1356 వేలుపుచర్ల (Velupucharla)

S.S.1468 (A.D.1545) Visvavasu Vaisakha Suddha Panchami Wednesday. This sasanam belongs to the reign of Sri Veerapratapa Sadasivadeva Maharaya. Three villages have been granted to Amkala Parameswari Velupu Charla. They are Velupu Charla of Chagala Marri seema, Vuppuluru of Gandikota seema and Dudela. It is specified that the money derived from these villages have to be utilised for the conduct of Dupa Dipa Nivedyam and Utsavamas to this deity. This grant has been given in memory of the rulers of those villages. Persons who overlook the purpose of this sasanam are considered as sinners.

This seems to be a stone inscription at Velupu Charla village.

శా.శ.1468 (క్రీ.శ.1545) విశ్వావసు వైశాఖ శుద్ధ పంచమి బుధవారం ఈ శాసనము శ్రీ వీరప్రతాప సదాశివ దేవమహారాయల రాజ్య పరిపాలన కాలములోనిది. చాగల మర్రిసీమలని వేలుపు చెర్ల, ఘండికోట సీమలోని వుప్పులూరు, దుద్దెల అను మూడు గ్రామములు వెలుపుచెర్ల అంకాళ పరమేశ్వరికి ఆచంద్రార్కస్థావిగాను, ఆ సీమలనేలు రాజులకు పుణ్యంగాను ఇయ్యబడినవి. ఈగ్రామముల నుండి వచ్చు రూకలను అంకాళ పరమేశ్వరికి దూపదీప నైవేధ్యములకును, మహోత్సవములు జరిపించుటకును వినియోగి ంచ వలయునని యిందు చెప్పబడినది.

ఇది వెలుపుచర్ల గ్రామములోని రాతిశానము.

M.1357 పోతురాజకట్ట (Poturajakatta)

Fol.131: The inscription is dated as Vikrama - Ashada - Suddha - Panchami - the names of Pothu Raju, Jagati Peda Raju

etc are mentioned. The purpose of this sasanam is not clear.

This is said to be at Pothurajukatta.

ఈశాసన కాలము విక్రమ సం. ఆషాఢ - శుద్ధ - పంచమి ఈ శాసనమందు పోతురాజు, జగతిరాజు మొదలైన వారిపేర్లు తప్ప తక్కిన వివరములు గోచరింపవు.
ఇది పోతురాజుకట్టకున్న శాసనం.

M.1358 తొండూరు (Thonduru)

S.S.1467 (A.D.1546) Visvavasu - Karthika - Suddha Ekadasi - Duriing the Vijayanagar reign of Sri Veera Pratapa Sadasiva Devamaharaya, Sri Tirumala Tiruvengala Charya of Pulivendula seema in Udayagiri seems to have had the donation given to Singaracharya by Narasingadeva Maharaya for rendering Diparadhana to Chennakeswaradeva of Velamakuri Agraharam in memory of twenty four castes. This is said to be a transcript of the stone inscription at Thonduri village of Chintakunta in Mallela Samuthu Taluk.

శా.శ.1467 (క్రీ.శ.1546) విశ్వావసు - కార్తీక - శుద్ధ ఏకాదశి - శ్రీవీరప్రతాప సదాశివ దేవరాయల విజయనగర పరిపాలనాకాలమందు, ఉదయగిరి రాజ్యము పులివెందుల సీమలోని తిరుమల తిరువెంగళాచార్యులు శింగరాచార్యుల అయ్యవారికి, నరశింగదేవ మహారాయల చేత వెలమకూరి అగ్రహారమందున్న చెన్నకేశ్వర దేవునికి దీపారాధన నిమిత్తం యిరువై నాలుగు కులాలకు పుణ్యంగా దానము చేయించినట్లు చెప్పబడినది.
ఇది మల్లెలసముతు తా. చిందకుంటలోని తొండూరి గ్రామములో వుండె శిలాశాసన నకలు.

M.1359 గోపాలస్వామి దేవాలయము (Gopalaswami Temple)

S.S.1467 (A.D.1554) Ananda - Vaisakha - Suddha Ekadasi. This sasanam is issued during the time of Sri Veera Pratapa Sadasivadeva Maharaya. This sasanam seems to deal with the chenu granted to Marakapuram Chennarayaswamy of Thonduru by Narasaraju garu, the son of Anantaraju Timmaraju. The grant is an everlasting one

given in memory of Mandela Timma Narapuraju garu. The description of this chenu too is given.

This inscription is said to be under the Garuda Sthambam of Gopalaswamy temple.

శా.శ.1476 (క్రీ.శ.1554) ఆనంద - వైశాఖ - శుద్ధ ఏకాదశి - ఈశాసనము శ్రీవీరప్రతాప సదాశివ దేవమహారాయల రాజ్యపరిపాలనా కాలమందు సృష్టింప బడినది. అనంతరాజు తిమ్మరాజు పుత్రులైన నరసరాజు గారు ఘండికోటకు చెల్లె కొండూరిలో మారకపురం చెన్నరాయస్వామికి నందెల తిమ్మ నరసరాజుగారికి పుణ్యంగా ఒక చేనును ఆచంద్రార్కస్థాయి గాను సమర్పించినట్లు ఇందుకలదు. చేనుకు సంబంధించిన వివరములు వర్ణింపబడి యున్నవి.

ఈ శాసనము గోపాలస్వామి దేవాలయములో గరుడస్తంభమునకు దిగువ వున్నట్లు వ్రాయబడినది.

Fol.132: The inscription is said to be dated Sowmya - Ashada - Suddha Ekadasi - It deals with the donation of chenu by Anantaraju Rangaraju, in return for the act of kindness extended to Kondroju by Chennaraya swamy. The extent of the chenu is described. The existing place of this sasanam is not given.

ఈ శాసనకాలము సౌమ్య - ఆషాఢ - శుద్ధ - ఏకాదశి అని చెప్పబడినది. వెలటూరి కొండ్రాజు గారికి చన్నరాయలు ప్రసన్నమై వుండగా అనంతరాజు రంగరాజు ఒకచేనును దానము చేసనిట్లు చెప్పబడియున్నది. ఈచేనునకు సరిహద్దులు యివ్వబడినవే కాని శాసనముండిన స్థలము ఇందు యివ్వలేదు.

M.1360 ఇనగలూరు (Inagaluru)

S.S.1478 (A.D.1556) Nala - Vaisakha. This sasanam is made during the reign of Sri Veerapratapa Sadasivadeva Maharaya. Narasayya Deva Maharaja and Bhadroju Parvatoju are said to be the donor and donee of this Dharma sasanam respectively. It records the eternal donation of chenu by way of artist manyam in return for making Hanumanthadeva's idol. It is said that persons acting against

this sasanam will become sinners.

This is said to be a stone inscription facing Anjaneyaswami temple in Mavumcheyinagalur village.

శా.శ.1478 (క్రీ.శ.1556) నల - వైశాఖ

శ్రీ వీరప్రతాప సదాశివ దేవమహారాయల రాజ్య పరిపాలనా కాలమందు ఈశాసనము చేయబడినది. దీనికి నరసయ్య దేవమహారాజు దాతగాను, భద్రోజు పర్వతోజు ప్రతిగ్రహీతగాను పేర్కొనబడిరి. హనుమంతదేవుని చేసినందుకు ఒకచేనును శిల్పి మాన్యంగానా ఆచంద్రార్కస్థాయిగాను యిచ్చినట్లు వ్రాయమడి యున్నది. చేను పరిమాణము విశదముగా నివ్వబడినది. ఈ ధర్మమునకు తప్పినవారు తల్లిదండ్రుల వధించి పాపానబోవు వారు అనియిందు కలదు.

ఇది మవుంచెయినగలూరి గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయము యదుట వున్నరాతి శాసనము.

M.1361 అగుదూరు (Aguduru)

S.S.1266 (A.D.1544) Krodhi - Karthika - Suddha - Dwadasi - This sasanam belongs to the reign of Sri Veera Pratapa Sadasiva Deva Maharaya. The donor of the sasanam is Rangayya Deva Maharaja, the son of Tippaya Deva Maharajulu. He gave the donation to Avuduri Penta Kumkumu Deva in the name of Rama Rajayya for conducting Dasami and Dwadasi Utsavams to the latter.

This is said to be a stone inscription opposite to Chennakeswara temple in Aguduru village.

శా.శ.1266 (క్రీ.శ.1544) క్రోధి - కార్తీక - శుద్ధ - ద్వాదశి. ఈ శాసనము శ్రీ వీరప్రతాప సదాశివ దేవమహారాయల రాజ్యకాలమునకు చెందినది. తిప్పయదేవ మహారాజులు కుమారుడు రంగయ్య దేవమహారాజు ఈశాసనదాత. అతడు అవుదూరి పెంట కుంక్కుముదేవుని దశమి, ద్వాదశి తిరునాళ్ళ మహోత్సవాల నిమిత్తం రామరాజయ్యగారికి పుణ్యంగా దానమిచ్చినట్లు యిందు కలదు.

ఇది అగుదూరు గ్రామంలోని చెన్నకేశ్వర దేవాలయమునకు యదుట వున్న రాతిశాసనము.

M.1362 (మోపూరి భైరవేశ్వరుని దేవాలయమందున్న శాసనములు

(Bhairaveswara temple inscriptions of Mopuru)

Fol.133 : S.S.1265 (A.D.1355) Parthiva - Palguna - Suddha Pournami - Sri Veera Kampana Vadiyalu seems to have granted the villages of Alavala Patu and Palle Goturu eternally as a vedic brahmin manyam to Bairavadevara for meeting his needs of day time. The Christian era quoted in it seems incorrect.

This is said to be the Sthambam facing Bhairava's temple at Mopuri hill towards the north of Cheruvu palle.

శా.శ.1265 (క్రీ.శ.1354) పార్థివ - పాల్గుణ - శుద్ధ పూర్ణిమ - శ్రీవీర కంపణ వడియలు శ్రీమోపూరి భైరవేశ్వర దేవరకు పగలు అవసరాన్కు దక్షణమున వున్న అలవలపాటు గ్రామమును, మోపూరికి నైరుతిని వున్న పల్లెగొటూరు గ్రామమును శోత్రియ మాన్యముగాను ఆచంద్రార్కస్థాయిగాను భైరవదేవరకు సమర్పించినట్లు ఇందు చెప్పబడినది. ఈ శాసనమందలి క్రీస్తుశక సంవత్సరము తఫావత్తుగా నున్నది.

ఇది చెరువుపల్లె గ్రామానకు వుత్తరం మోపూరి కొండమీద భైరవేశ్వరుని దేవాలయమునకు యదుట వున్న స్తంభశాసనము.

S.S.1347 (A.D.1425) Visvavasu - Aswija - Bahula - Thrtiya - Sunday - In the reign of Sri Veerapratapa Komaradevaraya, Tirumalarayanimgaru had a gopuram (dome) constructed towards the west of Bhairavadevara sannadhi to Vemula Tippi Nayani in the name of his mothers and sister.

This is said to be a stone inscription at the eastern side of gopuram.

శా.శ.1347 (క్రీ.శ.1425) విశ్వావసు - ఆశ్వీజ - బహుళ - తృతీయ - ఆదివారం శ్రీవీర ప్రతాప కొమారదేవరాయల రాజ్యకాలమందు, తిరుమల రాయనింగారు తమతల్లులకును, అక్కకును పుణ్యంగాను మోపూరి భైరవదేవర సన్నిధికి పశ్చిమభాగమందు తమ బిందూడు వెముల తిప్పనాయని చేతను ఆచంద్రార్కస్థాయిగాను గోపురము కట్టించినట్లు వ్రాయబడినది.

ఇది గోపురానకు తూర్పువైపున వున్న రాతిశాసనము.

This is said to be outside the eastern gopuram.

శా.శ.1371 విభవ సంవత్సరకాలము నాటి దీశాసనము. ముక్తిశాంత భిక్షావృత్తి అయ్యగారు వారి దినాలలో యాత్రకు వచ్చె యద్దులు, గుర్రాలు, గాడిదలు, సరకులు మొదలయిన వాటికి పూర్వంతీసే సుంకాన్ని తక్కువ చేసిన నిర్ణయం యిందు కలదు. భిక్షావృత్తి వారైన జంగాలు దేవునికి యీ దేశమందు గ్రామములకు, ముఖ్యులై వుండిరి. వీరికి రాజుల మర్యాదను, గురువుల మర్యాదను నడుస్తూవుండినట్లు చెప్పబడి యున్నది.

ఇది తూర్పు గోపురం వెలుపటనుండు శాసనము.

The sasanam is said to be on the copper Dwaja sthambam with gilding on some of it's parts. The date of dwajasthambam established by Sri Tirumaladeva Maharaju, son of Goapyadeva Mahraju at

parvateswara Sannadhi is given as S.S.1378 Dhatu. The same person appears to have also written some slokams in Telugu, and Tamil.

ఇది దేవుని దక్షణభాగాన రాగి రేకులపైన బంగారు మొలాము చేశివుండె ధ్వజస్తంభానికి వ్రాశివుండెది. శుభమస్తు శ్రీ గోపయ దేవమహారాజులు కుమారుడు సాలువ తిరుమల దేవమహారాజు శ్రీ పర్వతేశ్వరుని సన్నిధిని ప్రతిష్టచేసిన ద్వజస్తంభ శకం 1378 ధాతు సంవత్సరము అని వున్నది. యిదిగాక ఈ రాజు తెనుగులో, నాగరములో, అరవములో శ్లోకాలున్ను వ్రాశినారని చెప్పబడినది.

In Vikruti Ashada Suddha Pournami Sri Chandrasekhara who saw the ruined Dwajasthambam present at Srigiri at the time of his visit, made the consecration of it. The Saka era quoted in it is not visible. This is said to be the side of the above pillar inscription.

ఈ శాసనమందు శా.శకము యివ్వబడి యున్నను అక్షరముల శైథిల్యముచే చక్కగా గోచరించుటలేదు. వికృతి సంవత్సరము ఆషాఢ శుద్ధ పౌర్ణమి నాడు కృష్ణరాయల అవసరం దేవరసు అల్లుడు చంద్రశేఖరుండు శ్రీ గిరికి వచ్చి యీ ధ్వజస్తంభం ఖిలమైపోయివుండగా పునఃప్రతిష్ట చేసినట్లు తెలియుచున్నది.

ఈ శాసనము పైనచెప్పబడిన స్తంభ శాసనమునకు ప్రక్కన వున్నట్లు వ్రాశియున్నది.

Fol.20 : This is said to be a pillar inscription at mantapam towards the east of the shrine of the temple. (garbagudi). This is dated S.S.1379 Eswara. It is said that a land was purchased and given for Nivedyam at the time of Proudadevaraya. The names of the donor and donee are not known.

దేవుని గర్భగుడికి తూర్పు మంటప స్తంభానికివున్న శాసనమిది. శా.శ.1379 ఈశ్వర సంవత్సరమందు ప్రౌఢ దేవరాయల దినాలలో నైవేద్య నిమిత్తం కొంత భూమిని క్రయంకొని యిచ్చినట్లు యిందు కలదు.

This is said to be the pillar inscription towards the south of the above one. Maji ayya seems to have donated a land purchased

for the purpose to Gandapandya Perumal in S.S.1381 Pramadi. The contents of sasanam are in Kannada.

ఇది వెనుకటి శాసనమునకు దక్షణముగానుండు స్తంభ శాసనము. శా.శ.1381 ప్రమాథీచ సంవత్సరమందు మాజి అయ్య ఒక క్షేత్రమును కొని గండపాండ్య పెరుమాళ్ళకు యిచ్చినట్లు కన్నడ భాష మూలమున తెలుప బడియున్నది.

This is said to be the Sthamba inscription at Mantapam facing the eastern entrance of garbagudi. Major portion of this sasanam seems to be occupied by a Telugu slokam. In S.S.1434 Prajothpati, Parakaram came to be built around the deity with gopurams over it. Some copper pieces with gilding are said to have been pasted around the Vimana mantapam. This work is attributed to Lingayya. It belongs to the reign of Sri Krishnadevaraya.

శా.శ.1434 ప్రజోత్పత్తి సంవత్సరమందు దేవునిచుట్టు ప్రాకారమును దానిపై విచిత్రములుగా గోపురాలు కట్టించి విమానమండపం చుట్టు మంటపానికి రాగిరేకులు అతికించి దానిపైన లింగయ్య బంగారు మొలాము చేశినట్లు చెప్పబడియున్నది. ఈ శాసనమందు తెనుగు శ్లోకము వర్ణతము. ఇది కృష్ణదేవరాయల రాజ్యపాలనము నాటిది. ఇది గర్బగుడికి తూర్పు ద్వారమందు ముఖమండప స్తంనానికి వుండె శాసనము.

This is said to be the copper plate inscription covered with gilding at the southern side of garbagudi. S.S.1435 Srimukha appears to be the date of this sasanam. It contains a slokam in Telugu.

ఇది గర్బగుడికి దక్షణభాగం తాంబ్రరేకు వేసిన దానిపై మొలాము చేశివుండె దానిపై మొలాము చేశివుండె దానిపై వ్రాసియుండె శాసనము. ఈ శాసనకాలము శా.శ.1435 శ్రీముఖ సంవత్సరము దీనియందు తెనుగశ్లోకము వ్రాయబడి యున్నది.

This is said to be a copper inscription by the side of the previous one. In S.S.1452 Vikunta, Sri Chandrasekhara, minister of Krishnadevaraya seems to have applied gildiing over the Vimanam of Sri Sailapureswara.

ఇది వెనుకటి శాసనమునకు ప్రక్కనున్న తాంబ్రరేకు పైకల శాసనము. శా.శ.1452 వికృత సంవత్సరమందు శ్రీ కృష్ణరాయలవారి మంత్రి చంద్రశేఖరుండు శ్రీశైల పురీశ్వరుని వినామంపై బంగారు మొలాముకొంత యిచ్చినట్లు వ్రాయమడి యున్నది.

Fol.21: This seems to be an incomplete inscription. Gambiri Tippayyamalla, the grandson of Bhakthasesha nayani seems to have given a village for the sake of Nivedyam to Sri Sailapureswara to the eastern entrance of that temple, the golden door was also attached by him.

ఈ దేవుని ముఖమంటపం తూర్పు వాకిలి ద్వారబంధనమునకు బంగారు తలుపుచేసి, నైవేద్యానికి భక్తశేఖనాయని పౌత్రుడగు తిప్పయ్యమల్ల ఒక గ్రామం యిచ్చినట్లు చెప్పబడినది.

This sasanam is said to be near the above one. Kondapathudu, son of Nagapattudu is said to be the goldsmith who rendered his serivces to the making of Vimanam and other gold works. The names of Chennammagaru, Mallaya garu and Malli Nendu etc are said to be written in the sasanam.

ఈ శాసనము పైదానికి సమీపమున వున్నట్లు చెప్పబడినది. కంసలి నందికుంట నాగపత్తుని కుమారుడు కొండాపత్తుడు విమానం మొదలైన బంగారు పనులు చేశినట్లు యిందు పేర్కొనబడినది. యిందు చన్నమ్మగారు, మల్లయ్యగారు, మల్లినెండు మొదలగు వారిపేర్లు వ్రాయబడి యున్నది.

M.1382 కృష్ణరాయల దినాల శాసనములు

(Inscriptions of Krishnadevaraya's period)

This is said to be on a pial towards the north of the eastern Mukha Mantapam of the deity. In S.S.1438 Yuva Sri Krishnadevaraya seems to have conquered Gajapati Raja and put him in prison. His conquest resulted in the capture of Udayagiri and other places. He had the Tula Purusha, Rathna Dhenu (donation of a cow adorned with diamonds) and Sapta Sagara danams rendered by Tirumaladevi,

Chennama devi and Tirumaladevamma respectively at Amareswara Sannadhi. During his stay at Sriparvatam he is said to have erected sila mantapams and donated the villages of Atakuru and Paru Manchala on Srimukha - Vaisakha - Suddha - Ekadasi - Thursday for the conduct of Nivedyam to the deity. He removed the taxes imposed over the donkeys, horses, bullocks and men visiting the sacred places.

శా.శ.1438 యువ సంవత్సరమందు కృష్ణదేవరాయలు గజపతి వారిని జయించి, వారిని చెఱబెట్టి, ఉదయగిరి మొదలగు స్థలాలను ఆక్రమించుకొని నట్లును, అమరేశ్వర సన్నిధానమందు తులాపురుష మహాదానం తిరుమల దేవిచేతను, రత్న ధేనుమహా దానం చన్నదేవి చేతను, సప్తసాగర మహాదానము తిరుమల దేవమ్మ చేతను చేయించినట్లు యిందు చెప్పబడియున్నది. వారు శ్రీ పర్వతమందు శిలామంటపాలను కట్టి, శ్రీ ముఖ సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి గురువారం నాడు దేవుని నైవేద్యానికి పారు మంచాల, ఆతకూరు అను గ్రామములను సమర్పించినట్లు తెలియుచున్నది. వారు గుఱ్ఱాలు, ఎద్దులు, గాడిదెలు, మనుష్యులు మొదలగు వారికి సుంకం తియ్యకుండా పాలించిరి.

The sasanam appears to be connected with the grant of villages to the deity on Virodhi Sravana Amavasya. This is said to be an injured inscription at the southern side of garbagudi. In the same year Anapayyagaru established the performance of Nityanivedyam to Mallikarjuna and bramaramba. The works of construction of Siddheswara Mukha mantapam, reconstruction of the broken battlements of the Fort, planting of a new iron pillar in the place of the damaged and the replacement of broken stones on southern gopura mantapam by sapphires are attributed to him.

ఇది విరోధి సంవత్సరమందు శ్రావణ అమావాస్య రోజున దేవునికి గ్రామములనిచ్చిన విషయము కల శాసనము. ఇది కొండ శిథిలమై గర్భగుడికి దక్షణ భాగమందున్నట్లున్నది. పైన చెప్పబడిన కాలమందే అనపయ్యగారు శ్రీ మల్లికార్జున దేవునికి, భ్రమరాంబకు నిత్యనైవేద్య నిమిత్తం ధర్మము చేసినట్లు చెప్పబడియున్నది. అనపయ్యగారు శిద్దేశ్వర ముఖమంటపమును కట్టించినట్లును, దేవుని ప్రాకారం దక్షిణపు దిక్కున

కోట కొమ్ములు పడిపోయి వుండగా చక్కపెట్టినట్లును, యినుప స్తంభమును నాటించినట్లును, దక్షిణ గోపుర మంటపము రాళ్ళు విరిగివుండగా మరల కప్పు రాళ్ళు వేయించినట్లు తెలియుచున్నది.

This is said to the one of the injured inscriptions. The gilded pieces of copper are said to have been fixed around the Vimanam of Mallikarjuna swami.

ఇది శిథిలమైన శాసనములలో నొకటి. శ్రీ మల్లికార్జునస్వామి విమానంచుట్టు తాంబ్రరేకులు వుంచి వాటిపై బంగారు మొలాము చేశినట్లు యిందు చెప్పబడియున్నది.

This sasanam is said to be on the gilded dwaja sthambam on the eastern side of the deity. In S.S. 1458 Manonadha Nallaraju pina Tirumalayyadeva maharaju seems to have had the Yajnasala mantapam constructed and the gilded dwajasthambam made by pachina Narayyagaru.

ఇది దేవుని తూర్పు భాగమందు బంగారు మొలాము చేశియుండు ద్వజ స్తంభముపైయున్న శాసనమని చెప్పబడియున్నది. శా.శ. 1458 మన్మథ సం.మందు నల్లరాజపిన తిరుమలయ్యదేవ మహారాజుల కార్యకర్తలైన పచ్చిన నారయ్యగారు యజ్ఞశాల మంటపం కట్టించి బంగారు మొలాము వేయబడిన ద్వజ స్తంభమును చేయించినట్లు యిందు వ్రాయబడినది.

This sasanam appears to be on Basavanna bell towards the south of dwajasthambam inscription above mentioned. The contents are in Kannada with Telugu script. Sri Veerayyadeva maharaja, son of srikantirajayya of Nandaraja Battanam is said to have made this bell in S.S. 1512 Vikruta.

Fol. 22: ఈ శాసనము స్తంభానికి పశ్చిమ బసవన్న ఘంటపైనున్నట్లు చెప్పబడియున్నది. శా.శ. 1512 వికృత సం.మందు నందరాజు పట్టణరాజగు శ్రీ కంఠిరాజయ్య కుమారుడగు వీరయ్య దేవమహారాజు యీ ఘంటను చేయించినట్లు యిందు తెలుపబడిన విషయము కన్నడ భాషలోనున్న యీ శాసన విషయములు తెనుగు లిపిలో వ్రాయబడియున్నవి.

The sasanam is said to be inscribed on the plated dwajasthambam on the north. Machila Chinta Sukhanuni garu, son of Madineni garu and grandson of Bachineni garu of Valmiki gotram appears to have caused the gold pillar made in S.S. 1516 Vijaya.

ఉత్తరంగా మొలాము చేసివుండె ధ్వజ స్తంభముపైనుండు శాసనమిది. వాల్మీకి గోత్రోద్భవులైన బచ్చినేనిగారి పౌత్రులగు, మాదినేనిగారి పుత్రులగు జిలచింతా సుఖానునిగారు బంగారు స్తంభమును శా.శ. 1516 విజయ సంవత్సరమందు చేయించినట్లు యిందు వ్రాయబడియున్నది.

The sasanam is dated S.S. 1524. It belongs to the reign of Venkatapati rayalu. Mudiyapanayaka appears to have had the iron deepa malika made with a view to become the ruler of permanent kingdom. This sasanam is said to be on the iron deepa malika towards the south of the deity in the temple.

ఇది దేవుని దక్షిణభాగమందున్న యినుప దీప మాలికెపైని వ్రాసియున్న శాసనము. శా.శ. 1524 సం.మందు శ్రీ వెంకటపతిరాయల కాలమందు ముదియపనాయకుని స్థిర రాజ్యము కలుగవలయుననుటకుగాను యీ యినుప దీపమాలిక చేయించినట్లు తెలియుచున్నది. దీనియందు అక్షరములు కొన్ని శిథిలమైయుండుటచే శాసనములో కొన్ని వివరములు తెలియవచ్చుటలేదు.

This sasanam is paid to be in a mantapam on the way to gopuram towards the south of southern mantapam. The date of the sasanam is S.S. 1525 sobhakrutu. Devappanayani garu seems to have built a mantapam.

ఇది దేవుని దక్షిణమంటపాన్కు దక్షిణ గోపురానికిపోవు మార్గంలో సదరిమంటపములో వుండె శాసనము. దేవప్పనాయనిగారు యీ పాలు గుళ్ళను, మంటపమును కట్టించిరి.

This sasanam is said to be on the gilded dwajasthambam towards the west of the deity. In S.S. 1556 Srimukha, Sri Annamraju seems to have set up a golden pillar infavour of sambasadasiva. The donor is said to be the son of sarvaraju and grandson of palatla Annamraju.

ఈ శాసనము దేవున్కి పశ్చిమంగా నుండు ధ్వజ స్తంభంపైన మొలాము చేశినదానిపై వున్నట్లు వ్రాయబడినది. శా.శ. 1556 శ్రీ ముఖ సం. మందు యజుశాఖాద్యాయులైన ఆప స్తంభ సూత్రులైన పాలాట్ల అన్నరాజు పౌత్రులైన, సర్వరాజు పుత్రులైన అన్నంరాజు సాంబసదాశివునికి కనక స్తంభము ప్రతిష్ట చేసినట్లు చెప్పబడియున్నది.

In S.S. 1476 Ananda Ramaraju Nalla Timmaraju appears to have exempted the barbers of velugodu from the payment of taxes to which they were subjected at that time. The sasanam belongs to the reign of Sadasivadevaraya. This is said to be in Kesavaswami temple at Velugodu.

శా.శ. 1476 ఆనంద సం.మందు సదాశివ దేవరాయల దినాలలో శ్రీ రామరాజునల్ల తిమ్మరాజుగారు వెలుగోడులోని మంగలివాండ్రకు పన్ను తియ్యకుండా మన్నించినట్లు, యీ శాసనమందు తెలుపబడినది. ఇది వెలుగోడు ప్యాటలో కేశవస్వామి దేవాలయంలో వున్నట్లు చెప్పబడియున్నది.

This is said to be a broken inscription at the door way of the Fort. S.S. 1476 Ananda is given as the date of this sasanam. The creation of this sasanam is attributed to the time of Sadasiva devaraya. Ramaraju Nalla Timmaraju who is mentioned in the sasanam appears to be it's donor.

ఇది కోటవాకిలియందు పగిలియుండిన శాసనము. శా.శ. 1476 ఆనంద సం.మందు సదాశివదేవరాయల ముగియుటచే దినాలలో రామరాజు నల్లతిమ్మరాజు అని దీనియందలి వివరములు అసమగ్రముగానున్నవి.

M.1383 వేల్పునూరిలో శాసనములు (Velpunuri inscriptions)

This sasanam appears to be a broken one on the South of Siddheswara temple. In S.S. 1240 Kalayukti Asuja suddha Dasami during the reign of Kakatiya prataparudra Maharaja over Varangal, Sri Maheswara Reddy is said to have given to Siddhanatha at velpunuru. The write consists of the glant of certain extent of Regadi lands at the south eastern and western sides of velpunuru. This write is given towards the angarangavibhavamu of this deity.

ఇది వెల్పునూరిలోని శిద్దేశ్వర దేవాలయమందు పగిలియున్న శాసనము. శా.శ. 1240 కాళయుక్తి సం. ఆశ్వీజ శుద్ధ దశమినాడు కాకతియ్య ప్రతాపరుద్ర మహారాజు ఓరుగంటి పట్టణము నేలుచుండిన కాలమందు మహేశ్వరరెడ్డివారు వెల్పునూరి శిద్ధనాధదేవర అంగరంగ వైభవాలకుగాను వెల్పునూరికి ఆగ్నేయ భాగమందును, పడమటి భాగమందును కొన్ని రేగడి భూములను, నమ్రాతుకూరి పొలిమేరను ఖండినేల భూమిని యిచ్చినట్లు యిందు వ్రాయబడియున్నది.

Fol. 23: This sasanam appears to be towards the north of the above one. During the time of Sadasivadevaraya in S.S. 1476 Ananda, Sri Ramaraju Nalla Timmarajugaru is said to have restoned the ruined siddheswara temple of velpunur and set apart a chenu (S8) for the sake of his Diparadhana, nivedyam etc.,

ఇది పై శాసనమునకు వుత్తరంగా నుండు శాసనమని చెప్పబడియున్నది. శా.శ. 1476 ఆనంద సం.మందు సదాశివరాయల దినాలలో రామరాజు నల్ల తిమ్మరాజుగారు వెల్పునూరి సిద్ధేశ్వరుని గుడి శిథిలమైయుండగాను జీర్ణోద్ధారము చేయించి దేవుని నైవేధ్యాది దీపారాధనకుగాను చేను S8 యిచ్చినట్లు యిందు వ్రాయబడియున్నది.

This is a Hale Kannada inscription at Ankalamma temple towards the south of the above one. Since most of the letters of the sasanam appear to be faded away no details regarding the date and nature of the sasanam is available.

ఇది పై శాసనమునకు దక్షిణ, అంకాళమ్మగుడివద్దవున్న హళె కన్నడ శాసనమని తెలియుచున్నది. దీనియందు అక్షరములు శిథిలమై వున్నందున, శాసన శకముగాని, రాజుల పేర్లుగాని తెలియవచ్చుటలేదు.

M.1384 గదిగరెమల గ్రామంలోని శాసనములు (Gadigaremal village inscriptions)

The sasanam is said to be at the southern side of Anjaneya temple towards the East of the village. It contains some slokams like "Namastunga Siraschumbi". A disparity appears to be

prevalent in the geneology of Bukharaju given in this sasanam. Sri Haliya Ramappadevarayalu is said to have restoned the manyam of gadigaremabla village given to five devasthanams previously by his grand father called Sri Bukharaju. This sasanam appears to have been issued during the time of Sri sadasivadevaraya in S.S. 1468 Subhakrutu.

ఈ శాసనము గ్రామానికి తూర్పున ఆంజనేయదేవాలయాన్కు దక్షిణ కట్టపైనున్నట్లు వ్రాయబడియున్నది. శా.శ. 1468 శుభకృతు సం.మందు హళియ రామప్పదేవ మహారాజు పూర్వము తన అప్రవితామహుడైన విజయ బుక్కరాజుచే ఐదు దేవస్థానలకు మాన్యముగా నివ్వబడిన గడిగరెమల గ్రామం మధ్య ఖిళమైవుండగాను మళ్ళా సర్వమాన్యంగా యిచ్చినట్లు యిందు చెప్పబడినది. దీనియందివ్వబడిన వంశక్రమమునందు లోపము వున్నట్లుగ పడుచున్నది.

The sasanam seems to have been created during the reign of Sadasivadevaraya in S.S. 1469 plavanga Since this sasanam happens to be an injured one, only the geneology of Ramadeva maharaju is available in it. This is said to be to the west of the above one.

శా.శ. 1469 ప్లవంగ సం.మందు సదాశివదేవరాయల దినాలలో నీ శాసనము చేయబడినట్లు తెలియుచున్నది. దీనియందు రామదేవ మహారాజుల వంశక్రమము యివ్వబడినది. ఇది పై శాసనమునకు చేరినట్లుగా పశ్చిమాన నున్నట్లు చెప్పబడినది.

Fol.23 & 24a: During the reign of Sadasivadevaraya in S.S. 1475 pramadicha, konayadeva maharaja, son of kondraju, grandson of varadaraju and great grandson of srinatha raju is said to have issued this Dharma sasanam. It is said that Sri Krishna Rajayya garu has established Lakshmidevi firmly in Vemula of Kandanavoli seema. Three pagodas (varahas) of village tax seems to have given by him towards the celebration of floating festival and dasami mohotsavam of perumal.

This is said to be a stone inscription at the bottom of dwaja sthambam towards the north of Velugodu peta.

శా.శ. 1475 ప్రమాదిచ సం.మందు సదాశివదేవరాయల కాలమందు శ్రీ మన్మహామండలేశ్వర శ్రీనాథ రాజుల ప్రజాపాత్రుడైన, వరదరాజుల పాత్రుడైన, కొండయ్యరాజుగారి పుత్రుడైన కోనయ్యదేవమహారాజులుగారు ఈ ధర్మశాసనమును చేసినట్లు చెప్పబడినది. కందనవోలి సీమలో కృష్ణరాజయ్యవారు లేములను లక్ష్మీదేవిని ప్రతిష్ఠ చేసి, పెరుమాళ్ళ దశమి మహోత్సవానకును, తెప్పతిరునాళ్ళకును గ్రామం సుంకవర్తన (వరహాలు 3) ధారవోసి యిచ్చినట్లు వ్రాయబడియున్నది.

ఇది వెలుగోడు పేటలో కేశవస్వామి దేవాలయాన్కు వుత్తరం ద్వజ స్తంభం కడపరచివుండె రాతి శాసనం.

This is said to be the Athmakuru sasanam at veerabhadra temple in the village of pesaravayi. The reigning king mentioned in this sasanam is Sri Rangayyadeva maharaju. In S.S. 1466 krodhi Sri Venkatadrideva Maharaja is said to have excused the barbers of pesaruvayi from the payment of taxes.

ఇది పెసరవాయి గ్రామంలోవుండె ఆత్మకూరు శాసనమని చెప్పబడినది. కోటలో వీరభద్రదేవాలయమందు యీ శాసనమున్నట్లు వ్రాయబడినది. శా.శ. 1466 క్రోధి సం.మందు శ్రీ రంగయ్య దేవమహారాజుల కాలమందు శ్రీ వెంకటాద్రి దేవమహారాజులుగారు పెసరవోయి మంగలవాళ్ళ పన్ను మన్నించినారని యిందు చెప్పబడియున్నది.

This is said to be close to the previous one. Sri Krishna Rangayya garu, the doner of Nandyala Timmarajayyadeva maharaju appears to have issued this sasanam in the year, Vibhava. The details of it are not given.

ఈ శాసనముపై దానికి సమీపమున వున్నట్లు, చెప్పబడినది. విభవ సం.మందు నంద్యాల తిమ్మరాజయ్య దేవ మహారాజులుగారి కార్యకర్తలైన కృష్ణరంగయ్యగారు యీ శాసనమిచ్చినట్లు చెప్పబడినది. కాని దాని వివరములు కానవచ్చుటలేదు.

The sasanam is said to be at Kesavaswami temple towards the East of the Fort. The names of Ramaraju Venkatadriayya devamaharaja and Timmadiraya are mentioned in it. Pesaruvayi village of Kandanavoli seema is understood to be the grant of the sasanam. It is dated S.S. 1515 Vijaya.

ఈ శాసనం కోటకు తూర్పున కేశవస్వామి దేవాలయంవద్ద వున్నట్లు చెప్పబడినది. శాలివాహన శకం 1515 విజయ సం.మందు శ్రీ రామారాజు వెంకటాద్రియ్య దేవ మహారాజులుగారు యిమ్మదిరాయ... నాయంకరానకు పాలించి యిచ్చిన కందనవోలి శీమలో చెల్లివచ్చె పెసరవాయి గ్రామం యిమ్మపడి రాయ.... అని వున్నది.

This sasanam is said to be in Amkalamma temple outside the karimadhula village. During the reign of Sadasivadevaraya in S.S. 1490 kshaya, Sri Timmayyadeva maharaja, son of Narasnigadevamaharaja and grandson of Nandyala Narayyadeva maharaja appears to have issued this sasanam in favour of the goddess Amkalamma of karimadhula village. It is written in it that the donor had granted karimadhula village, the hamlet of potlapati in pendakanti seema to the above deity as bhoodanam. The donor is said to have received the above village previously from Sadasivadevaraya.

ఈ శాసనము కరిమద్దుల గ్రామాన్కు వెలపట అంకాళమ్మ దేవస్థానమునందు న్నట్లు తెలియవచ్చుచున్నది. శా.శ. 1490 క్షయ సం.మందు శ్రీ నంద్యాల నారయ్యదేవ మహారాజులుగారి పౌత్రుడైన, నరసింగదేవ మహారాయలవారి పుత్రుడైన తిమ్మయ్యదేవమహారాజులుగారు కరిమద్దుల అంకాళమ్మ దేవికి యీ ధర్మ శాసనమిచ్చినట్లు వ్రాయబడినది. సదాశివదేవ మహారాయలుగారు నాయంకరాన్కు పాలించి యిచ్చిన పెండెకంటి శీమలోని పొట్లపాటికిచెల్లె కరిమద్దుల గ్రామమును శాసనదాత భూదానముగానిచ్చినట్లు చెప్పబడినది.

The place of existence of this sasanam is not given. Kathi Singayya seems to have free the barbers of karimadhula village from the burden of taxation at the wistigation of gopalayyadeva maharaja.

శ్రీ గోపాలయ్య దేవ మహారాజులుగారి కార్యకర్తలైన కత్తి సింగయ్య కరిమద్దుల గ్రామం మంగలవాళ్ళకు పన్ను మన్నించినట్లు చెప్పబడినది. ఈ శాసనముండుచోటు యిందు పేర్కొనబడలేదు.

This sasanam appears to be at Janardhanaswami temple in Bhanda Atmakuri village. In S.S. 1458 Manmodha at the time of Achyutaraya, Hasanayini garu, subordinate of Salukaraju Timmaraju seems to have given bhodanam to the Deity. It's extent is also given.

ఇది జనార్థక స్వామి దేవాలయమందుండు శాసనము. ఇది భండ ఆత్మకూరి గ్రామములోని దైనట్లు తెలియుచున్నది. శా.శ. 1458 మన్మథ సం.మందు శ్రీ మన్నహామండలేశ్వర సలుకరాజు చిన్న తిమ్మరాజు మహారాజుల అమరనాయకులైన హాసానాయినిగారు స్వామికి ఖం తుయలు భూమిదానంగానిచ్చినట్లు యిందు చెప్పబడియున్నది.

This sasanam is said to be at chavadeswara temple. It deals with the construction of a temple and the endowment of a manyam to it by village Reddi Karnams in S.S. 1647 Visvavasu.

చవడేశ్వర దేవాలయంవద్దవుండు శాసనమిదియే. శా.శ. 1647 విశ్వావసు సం.మందు గ్రామరెడ్డి కరణాలు గుడి కట్టించి మాన్యమిచ్చినట్లు యిందు వ్రాయబడియున్నది.

Fol.25: This sasanam is said to be on the iron lamp post to the west of the temple. The person who established the lamp post at Mhanandeswara sannadhi is not clearly mentioned. The name of Tipparaju, son of Pina Tipparaju and grandson of Gangalraju Chanraju is found mentioned in it. It bears the date of S.S. 1322 Vikruti.

ఈ శాసనము గుడిలో పశ్చిమాన యినుము దీపమాలిక స్తంభంపైనున్నట్లు తెలియుచున్నది. ఈ శాసనకాలము:- శా.శ. 1322. వికృతి సం. దీనియందు గంగల్ రాజు చన్రాజు పౌత్రుడైన, పినతిప్పరాజు కుమారుడైన తిప్పరాజు పేర్కొన్న బడియున్నాడు. అయితే మహానందీశ్వరుని సన్నిధియందు దీపస్తంభము ప్రతిష్ఠ చేసిన వారి నామము యిందు అగపడుటలేదు.

This is said to be a basavanna stone iscription towards the south of Deity. The contents of it are not clear. It contains the names of Narahari setti, Sambisetti etc. It is dated S.S. 1446 Krodhi.

ఇది దేవునికి దక్షిణముగానున్న బసవన్న రాతి శాసనము. దీనికాలము శా.శ. 1446 క్రధి సం. దీనియందలి వివరములు విశదముగాలేవు. నరహారిశెట్టి, సంభిశెట్టి మొదలైనవారి పేర్లు యిందు కలవు.

This is a broken inscription towards the north of Nilakanteswara temple and on the northern side of the Fort. This is said to be in Nandyala village of Ayyaluri Taluk. Chodaraya era 1120 Siddharti appears to be the date of the sasanam. It's letters are said to be injured.

ఇది అయ్యలూరు తా. నంద్యాల గ్రామంలోని కోటకు వుత్తరాన నీలకందేశ్వర దేవాలయాన్కు వుత్తరంగా పగిలియుండు శాసనము. దీనియందు అక్షరములు శిథిలమైపోయి వున్నది. చోడరాయల శకం 1120 సిద్దార్థి సంవత్సరము ఈ శాసన కాలమని వ్రాయబడియున్నది.

This sasanam is said to be towards the east of deity. During the time of Achyutaraya in S.S. 1453 Khara, Sri Vibhuti Bhimayya garu, the follower of Bikshavrtiayya is said to have executed his master's order that the amount due by way of Jangam laggar tax should be given to the deity.

ఈ శాసనము దేవునికి తూర్పున వున్నట్లు చెప్పబడినది. శా.శ. 1453 ఖర సం.మందు అచ్యుత దేవరాయలకాలమున శిద్ధభిక్షావృత్తి అయ్యగారి ఆజ్ఞాధారులైన విభూతి భిమయ్యగారు వీరముష్టి పన్నునుండి వచ్చు పైకమును దేవునికి యిచ్చేటట్టు వ్రాయబడియున్నది.

This sasanam is said to be at Gopalaswamy temple at Fort. During the time of Sri Krishna devaraya in S.S. 1450 Sarvadhari, the persons of Dommari community are said to have donated the vrtis given to them by the villagers in Ayalur village, hamlet of penugonda of pedakanti seema to Nilakanteswara and Kesavaswami.

ఈ శాసనము కోటలో గోపాలస్వామిదేవాలయమందున్నట్లు చెప్పబడినది. శా.శ. 1450 సర్వధారి సం.మందు కృష్ణదేవరాయల దినాలలో పెడకంటి

శీమలోని పెనుగొండ చావడికి చెల్లె ఆయలూరి.... దొమ్మరి వాండ్లకు గ్రామస్థులు యిచ్చిన త్యాగభత్యాలు నీలకంఠేశ్వరునికి కేశవస్వామికి యిచ్చినట్టు వ్రాశి యున్నది.

M.1385 నంద్యాల గ్రామ శాసనాలు (Inscriptions of Nandyala village)

This sasanam is said to be at a place west to Gopalaswamy temple and east to the village. In S.S. 1415 Paridhavi Magha suddha purnima, Immadi Narasingadwamaharaya seems to have given the village as a manyam to Gopalaswamy.

గ్రామాన్కి తూర్పున గోపాలస్వామి దేవాలయాన్కు పడమరవుండె శాసనము. శాలివాహన శకము 1415 పరిధావి - మాఘ శుద్ధ - పూర్ణిమనాడు యిమ్మడి నరసింగదేవమహారాయలు గ్రామం గోపాలస్వామికి సర్వమాన్య అగ్రహారం యిచ్చినట్లుగా వ్రాయబడియు న్నది.

In S.S. 1580 Vilambi Reddys are said to have established a well permanently and granted a chenu for it's upkeep and maintenance. This is said to be at a well towards the south of the previous one.

వెనుకటి శాసనమునకు దక్షిణవైపున్న భావివద్ద వుండు శాసనమిది. శా.శ. 1580 విలంభి సం.మందు రెడ్లు భావిప్రతిష్ఠ చేశి, దానిని జీర్ణోద్ధారణం చేశెటందుకు కొంత చేను యిచ్చినట్లు చెప్పబడినది.

Fol.26: The sasanam is said to be on a paid under margosa tree towards the east of Siddhapuram village. During the reign of Sri Mururaya Gajapati, Kakatipura Paradheswara is said to have established a village in S.S. 1178 Karthika suddha chaturdasi in memory of the opponent of Mooruraya (Krishna devaraya)

జుట్టూరు తా.శిద్దాపురం గ్రామాన్కు తూర్పు సామిప్యముగానుండు వేపమాను అరుగుమీదనుండు శాసనము:- శ్రీమూరు రాయగజపతిదేవ మహారాజు కాలమున కాకతిపుర పరాదీశ్వరుండు శ్రీమతు అళపురిశ్వరి శిద్ధ భోగేశ్వర దేవరకు నైవేద్యకార్తిక శుద్ధ చతుర్దశినాడు మురురాయ

మార్కొండానికి పుణ్యముగాను గ్రామమును కట్టించినట్లు చెప్పబడియు న్నది. దీనికాలము శా.శ. 1178.

The place where this sasanam was found is not given. Yarrachetty's son and Kethamalli Chetty's sons are said to have donated Malla Reddy chenu being at the western part of Chaturseema to Juthuru Gandurnanudeva for conducting Nityanivedyam to Nageswaradeva.

నారాయణశెట్టి మనుమడు, యర్రశెట్టి కొడుకు కేతమలిశెట్టి కొడుకులు దెవశెట్టి, నాగిశెట్టిని నాగేశ్వర దేవరకు నిత్యనైవేధ్యాన్కు కాశ్మీరయమరపుర దాసను జుట్టూరు గుండునామ దేవనికాడ గడ్డిధారా పూర్వాకంగాను చతుశీమ పడుమట మల్లరెడ్డి చేనుస్తళం యిచ్చినట్లుగా వ్రాయబడినది.

M.1386 శిద్దాపురం శాసనాలు (Siddhapuram inscription)

This sasanam is said to be towards the south of Nageswaradeva in Siddhapuram village of Tsukala Taluk. In S.S. 1224 Subhakrtu Brahma Sivacharya appears to have given away Kumbalu palli, Athakuru agraharams in the form of a grant. The recipient of the grant is obliged to perform pujas in return for its enjoyment.

ఈ శాసనము యిసుకాల తా. శిద్దాపురం గ్రామములో నాగేశ్వర దేవునికి దక్షిణముగానున్నట్లు చెప్పబడినది. శా.శ. 1224 శుభకృత సం. శ్రీమతుకలు మాకులైన బ్రహ్మశివాచార్యలు యిసుకాల శీమలోపల్లికి దక్షిణాన్కు కుంబాలుపల్లి ఆతకూరు అగ్రహారాలు నాగేశ్వరుని పూజ చేయుటకుగాను యిచ్చినట్లు తెలియుచున్నది.

This sasanam is said to be at Vighneswara temple towards the north of the village. In S.S. 1486 Rakthakshi Reddy Karnams are understood to have given a manayam to Bikshavrti Nagalrti Veerappa Tyyengar for providing statues needed for kesava Perumal utsavam at Isukala. The extent of the manuyam is deseribed - It belongs to the time of Sadasivadevaraya.

ఈ శాసనము గ్రామాన్కి వుత్తరమున విఘ్నేశ్వర దేవాలయంవద్ద వున్నట్లు వ్రాయబడియున్నది. శా.శ. 1486 రక్షాక్షి సం.మందు సదాశివరాయల దినాలలో మల్లికార్జున మహాదేవునికి అమృత పళ్ళకు చెల్లివచ్చె

యిసుకాలలోను కేశవ పెరుమాళ్ళకు వుత్సవ విగ్రహాలు తెచ్చి యిచ్చిన భిక్షావృత్తి నాగలూడి వీరప్పయ్యగారికి రెడ్డికరణాలు విన్నిపంచేశి మాన్యమిచ్చినట్లు యిందు చెప్పబడినది. మాన్య పరిమితికూడ నివ్వబడినది.

Fol.27: The sasanam is said to be on a pial near the Aswatha tree towards the east of the village. During the reign of Sadasivadevaraya in S.S. 1489 Prabhava Basavantarayani, son of Vasantarayani appears to have issued this sasanam in favour of Vengala Reddi, son of Timmaraddi. The contents of it are not clear.

ఈ శాసనము గ్రామాన్కి తూర్పున రావిచెట్టు అరుగుమీదను వున్నట్లు. చెప్పబడినది. శా.శ. 1489 ప్రభవ సం.సదాశివదేవ మహారాయల కాలమందు శ్రీ.మద్రాజాధి రాజయాతగిరి వసంతరాయనిగారి కుమారుడు బసవంతరా యనిగారు సవంద తిమ్మరెడ్డి కుమారుడు వెంగళరెడ్డికిచ్చిన శాసన విషయము క్రింద నివ్వబడినది. తిమ్మరాజయ్య దేవ మహారాయలుగారు మాకు నాయంకరానకు పాలించి యిచ్చిన శిద్దాపురం శీమలోని దుద్యాల గ్రామం అడివి అయివుండగాను నీవు యీ సం. చేయించిన వేయి వరహాల. పని నిమిత్తం అయిదు వరహాల మడి యిచ్చినాము.

This is said to be a stone inscription on the outlet of the lake. In S.S. 1529 Prabhava Srimathi Rangamma, wife of Gobburugiri Yapparaju devayya appears to have reconstructed the ruined outlet of the lake in memory of Narasaraju in Dudyala village which was once granted by Ramaraju Gopaladevanaharaju.

ఈ శాసనముపై శాసనమనకు వుత్తరమున చెరువు తోము రాతిపైవున్నట్లు చెప్పబడినది. శా.శ. 1529 పరాభవ సం. శ్రీ గబ్బురుగిరి యప్పరాజు దేవమహారాజు అయ్యవారి దేవి శ్రీ రంగమ్మగారు నరసరాజుకు పుణ్యంగా రామరాజు గోపాల రాజయ్య దేవమహారాజుగారు పాలించి యిచ్చిన దుద్యాల గ్రామానను తూము జీర్ణోద్ధారణ చేసి చెరువు తూము కట్టించినట్లు యిందు వ్రాయబడియున్నది.

This sasanam is said to be towards the south of lingayya temple and east of Musalimaduvu village. In S.S. 1425 Rudirodgari Sri

Tathacharya the son of Tirumala is said to have given a donation to potaraju from his vrtie.

కొక్కర వంచతా ముసలి మడువు గ్రామానికి తూర్పు లింగయ్య దేవాలయాన్కి దక్షిణముగానుండు శాసనమిది. శా.శ. 1425 రుధిరోద్గారి సం. మందు ప్రతిష్ఠపనాచార్యులైన తిరుమల కొడుకు తాతాచార్యులుగారు కొక్కచెడు పోతరాజుకు తన ప్రత్తిలో యిచ్చినట్లు చెప్పబడినది.

M.1387 హవెలికన్నోయి శాసనాలు (Havelicannolu inscriptions)

This is said to be under a margosa tree near the Kesavaswami temple in Fort. At the time of Sadasivadevaraya in S.S. 1469 Plavanga Budyala Venkatachalayya Raju seems to have issued this sasanam to the goldsmith called Chinnoju of Musalimaduvu seema. It is said that the donor had given a land capable of producing five brushals of paddy from the manyam given to him previously by Sri Ramapayya macharaja for the sake of Nanda deepam in Kesavaswami Temple.

ఈ శాసనము కోటలో కేశవస్వామి దేవాలయంవద్ద వేపమాని క్రిందవున్నట్లు చెప్పబడినది. శా.శ. 1469 ప్లవంగ సం. సదాశివరాయల కాలమందు దుద్యాల వెంకటాచలయ్య రాజులుగారు ముసలి మడువు శీమలో కంసాలివారు చిన్నోజుకు యిచ్చిన ధర్మశాసనము. శ్రీ రామపయ్య మహారాజులుగారు యిచ్చిన మాన్యంలో కేశవస్వామి నందదీపానకు అయిదు తూములనిచ్చు భూమిని శాసనకర్త యిచ్చినట్లు వ్రాయబడియున్నది.

M.1388 తరతూరు తాలూకా హవెలి కన్నోలు శాసనములు (Haveli Cannolu inscriptions of Tataturu Taluk)

This is said to be towards the north of Kesavaswami temple and east of the village. In the year Ananda, Sri Annarajuayyadeva Maharaju appears to have given certain extent of land to the barbers for rendering their services to Kesava Perumal.

ఈశాసనము గ్రామానికి తూర్పున కేశవస్వామి దేవాలయానకు వుత్తరభాగాన వున్నట్లు చెప్పబడినది. ఆనంద సంవత్సరమందు మాలిపేట అన్నరాజు అయ్యదేవ మహారాజులు గారు కేశవ పెరుమాళ్ళకు సేవచేయుటకుగాను మంగలి వాళ్ళకు ఖర యిచ్చినట్లు వ్రాయబడి యున్నది.

The sasanam is said to be at Veerayya temple towards the south of Chenna Kesava temple. During the time of Sadasivadeva Raya in S.S.1486 Klayukti Sri Tirumala Deva Maharaju, son of Kondraju Ayyadeva Maharaju is said to have issued this sasanam to Sarasaraju. It is said that a certain quantity of paddy was given per day for providing hot water and food to all the persons coming to the temples of Mallikarjuna Devara, Chenna Kesava and Veerabhadra in Taraturu of Kandanavoli seema. The year mentioned in it is said to be lacking in correctness.

ఈ శాసనము చెన్నకేశవ గుడికి పడమట వీరయ్య దేవాలయము వద్దవున్నట్లు చెప్పబడినది. శా.శ.1486 కాళయుక్తి సంవత్సరమందు సదాశివ రాయలదినాలలో శ్రీ అవుకు కొం(డ్రాజ అయ్య దేవమహారాజు కుమారుడు తిరుమలరాజు దేవమహారాయలు గబ్బురి సరసరాజు మహారాజుగారికి కందనవోలి సీమలోని తరతూరు శ్రీ మల్లికార్జున దేవర, చెన్నకేశవ దేవ, వీరభద్ర దేవరక్షేత్రాలకు వచ్చినవారికి నీళ్ళుకాచి, వండిపెట్టడానికి నిత్య ఒక సోల యిచ్చుచుండినట్లు యిందు తెలియవచ్చుచున్నది. ఈశాసనమందలి సంవత్సరము తపావత్తుగానున్నది చెప్పబడినది.

M.1389 విపనగండ్ల తాలూకా హవెలి కన్నోలు గ్రామ శాసనములు
(Haveli Cannolu village inscription of Vipanagandla Taluk)

Fol.28: This is said to be a broken inscription on the eastern side of the village. The inscription contains only one slokam. It seems to belong the reign of Kakatiya Ganapati Deva Maharaja of Warrangal.

ఇది గ్రామానికి తూర్పు భాగమందు శిథిలమై యుండు శాసనమని చెప్పబడినది. దీనియందు శ్లోకము వర్ణితము. ఇది శ్రీ కాకతియ్య గణపతి దేవ మహారాజుల కాలమునకు చెందినట్లు తెలియుచున్నది.

This is an incomplete inscription. The place of it's existing is not available. This sasanam seems to have been rendered in S.S.1174 Paridhavi Palguna Bahula Amavays on Solar Eclipse day on the whole it's contents are not clear.

ఇది పగిలిన రాతిశాసనము. శా.శ.1174 పరీధావి ఫాల్గుణ బహుళ అమావాస్య సూర్యగ్రహణ పుణ్యకాలమందు నిమర్తిగమేశ్వర గంగాదేవి పాదప్రక్షాలన శివయోగ రాజుకున్ను మున్నటిలోను తమ ప్రతిష్ఠ విపనగండ్ల గ్రామము, తమ తండ్రి పేరను దావళ పురమనెడి అగ్రహారము గణపతిదేవ రాజుకున్ను, తమ తాత బొమ్మరిదేవునికి, పినతల్లి సుగ్గుబాయమ్మకు పుణ్యాంగ ధారబోసి యిచ్చిరని యిందుకలదు. ఈ శాసనమందు దానదాత పేర్కొనబడలేదు.

Fol.29: This sasanam is said to be on the steps of the well in the village. It is dated S.S.1511 Sarvadhari which relates to the time of Venkatapatideva Maharaju. The contents of it are not clearly expressed.

ఈ శాసనము గ్రామములో బావిమెట్లపై వున్నట్లు తెలియుచున్నది. శా.శ.1511 సర్వధార సంవత్సరమందు శ్రీ వెంకటపతి దేవమహారాజుల పరిపాలనా కాలమున రామరాజు రంగరాజు దేవమహారాజులుగారు మానాయంకరాన్కు శ్రీమతు మదిగాని బసవరెడ్డి కుమారుడు విపనగండ్ల మూలస్థానం కట్టించి మల్లికార్జున వీరభద్రకిన్నమాకు రంగరాజయ్యవారు అమరానకు పాలించియిచ్చిన దేవస్తానాలు పూర్వమైన క్షేత్రాలు నడుపు మంత్రాల సాహెబుల వారు అన్యాయం చేశి తీస్కుందురగనుక అవి సర్వమాన్యంగాను యిస్తమను విషయము యిందు వర్ణితమై యున్నది.

During the reign of Sultanu Badhusha in S.S.1632 Sri Bomma Reddi, the son of Bhumi Reddi and grandson of Avula Bomma Reddi is said to have built a well together with a gadi in Viapanagandla village of Kandanavoli seema. Donation in the form of land is understood to have offered to him in recognition of his services on the eastern side of the well.

This sasanam is said to be on the banks of the well outside the village and towards the east of the previous one.

ఈశాసనము వెనుకటి శాసనమునకు తూర్పునను, గ్రామమునకు వెలుపట భావిగట్టుపై వున్నట్లు వ్రాయబడినది. శా.శ.1632 - విరోధి సంవత్సర మందు శ్రీ సుల్తాను బాదుషా వారు విజాపుర పరగణా పరిపాలన చేయగా, కందనవోలి సీమలోని విపనగండ్ల గ్రామములో అవుల బొమ్మరెడ్డి

పౌత్రుడైన, భూమిరెడ్డి, బొమ్మరెడ్డి భావి దర్మగాడి కట్టినందుకు భావికి తూర్పున భూమిని తోటరూపముగా నిచ్చినట్లు యిందు వ్రాయబడి యున్నది.

This is said to be a pillar inscription at Hanumantaraya temple to the north of Paramanchala village of Kadamanooru Taluk. In S.S.1457 Jaya Bhojanapalli Kadamooru Anamgaru, son, Avabhalayya Tirumalayya garu appears to have erected a deepa sthambam at Hanumantaraya Sannadi.

కరమూరు తాలూకా పారమాంచాలా గ్రామానికి వుత్తరంగా హనుమంతరాయ దేవాలయము వద్దవున్న స్తంభశాసనము. శా.శ.1467 జయ సంవత్సరమందు భోజనపల్లి కడమూరు అణంగారు కుమారుడు అవుబళయ్య తిరుమలయ్య గారు హనుమంతరాయని సన్నిధిని దీపస్తంభమును నిలిపినట్లు తెలియవచ్చు చున్నది.

This is said to be at Kesavaswami temple towards the south of the village. During the reign of Sadasivadevaraya in S.S.1469 Palvanga Ramaraju Venkatadri ayyadeva Maharaju is said to have given an agraharam to the scholars of Telikacharla of Ganiseema.

ఈ శాసనము గ్రామానికి పశ్చిమభాగాన కేశవస్వామి దేవాలయము వద్దవున్నట్లు తెలియుచున్నది. శా.శ.1469 ప్లవంగ సంవత్సరమందు రామరాజు వెంకటాద్రి అయ్యదేవ మహారాజులుగారు గని సీమలోని తెలికచర్ల విద్వన్మహాజనులకు అగ్రహారం శ్రోత్రియంగా యిచ్చినట్లు చెప్పబడినది.

This sasanam is said to be at the choultry in Fort towards the east of the previous one. During the reign of Sadasivadevaraya in S.S.1476 Ananda this is issued as a settlement dealing with the grant of Agrahara manyams and chenu Telikicherla of gani seema in memory of Basavaraju, Veerapa and others.

ఇది వెనుకటి శాసనమునకు తూర్పున కోటలో చావడివద్ద వున్న శాసనము. శా.శ.1476 ఆనంద సంవత్సరమందు సదాశివ దేవమహారాయల కాలమందు గని సీమలోని తెలికిచెర్ల అగ్రహార మాన్యాలున్ను పర్తానాలు నగ113 చేసిన్న విరుప నిర్ణయంచేశితిగాను మాన్యాలకు యిచ్చేద నిర్ధారణ

వివరము............మంత్రమూర్తి బసవరాజు గారుకున్ను, తల్లిదండ్రాదుల కున్ను, వీరప్పకున్ను సకల పుణ్యంగా యింతేటమ్యార యిచ్చినట్లు వ్రాయబడియున్నది.

This sasanam is said to on the mantapa sthambam at Kesavaswami temple in Parumanchala Kasuba village. In S.S.1436 Reddi Karnams are said to have constructed a temple to Chennekesavadeva at Parumanchala.

ఈ శాసనము పారుమంచాల కసుబగ్రామంలో కేశవస్వామి దేవాలయము వద్దనున్న మంటప స్తంభముపై నున్నట్లు చెప్పబడియున్నది. శా.శ.1436 భావ సంవత్సరంలో పారు మంచాలచెన్న కేశవ దేవునికి నగరి గ్రామరెడ్డి కరణాలు కట్టించినట్లు వ్రాయబడియున్నది.

Fol.30: This is said to be at Nageswara temple towards the west of Nandyala village of Pulimaddla Taluk. During the time of Achyutadevaraya in S.S.1455 Vijaya Tammayya Pahini issued this sasanam. It is said that a donation of three varahas was given to Pulimadda Nagalingam of Talmudi seema by the donor.

ఈ శాసనము పులిమద్ద తాలూకా నంద్యాల గ్రామానికి పశ్చిమాన నాగేశ్వర గుడివద్ద వున్నట్లు వ్రాయబడినది. శా.శ.1455 విజయ సంవత్సరమందు అచ్యుత దేవరాయల కాలమందు తమ్మయ్య పాహిణి దండంబెట్టి యిచ్చిన ధర్మశాసనమేమన అచ్యుతరాయలు నాయంకరాన్కు పాలించి యిచ్చిన తలమడి సీమలోని పులిమద్దనాగయ్య లింగానకు అయి చెలుమచు తోటల్కు చతుర్భాగం అష్టభోగం కొలచును రొక్కము 3 వరహాలు యిచ్చినట్లు చెప్పబడినది.

This is said to be towards the east of the previous one. In S.S.1453 Khara Sri Achyuta devaraya appears to have issued this sasanam at the instigation of Vibhuti Bhimayya garu in favour of Ganachari Mandula Basavayya. It records the grant of Jangam beggars tax and temple tax due from Tammala people to Ganachari Mandula Basavayya for smearing sandal paste to the deity.

యీ శాసనానికి తూర్పున గుడిలో వుండు శాసనములు :-
శా.శ.1453 ఖర సంవత్సరమందు అచ్యుత దేవమహారాయలు శిబ్బాభిక్షవృత్తి అయ్యవారి ఆజ్ఞాధారకులైన విభూతి భీమయ్యగారి ఆనతిని గణాచారి మందుల బసవయ్యకు తమ్మళవారి గుడిపన్ను వీరముష్టిపన్ను దేవుని శ్రీ గంధానకు ధారవోసి యిచ్చినట్లు చెప్పబడినది.

This sasanam is said to be on the door-way of Kesavaswami temple towards the south-east of the previous one. This is issued during the reign of Krishnadevaraya. It is dated S.S.1450 Sarvadhari. It is said that the persons of Dommari race have to pay an annual amount of two varahas to Kesavaswami and Nilakanteswaraswami in case they come and dance in this village.

వెనుకటి శాసనమునకు ఆగ్నేయభాగమున కేశవస్వామి గుడివాకిట వున్నశాసనం. శా.శ.1450 సర్వధారి సంవత్సరమందు కృష్ణరాయల దినాలలో దొమ్మర వాండ్రు యీ గ్రామానికి వచ్చి ఆడిన 2 వరహాలు ఏటా కేశవస్వామి, నీలకంటేశ్వరునికి యిచ్చేటట్టుగా వ్రాశియున్నది.

M.1390 Nandyala Village inscriptions of Kanala Taluk

This is said to be at Nageswara temple towards the east of the village. It belongs to the reign of Kakatiya Pratapa Rudradeva Maharaja. It is dated S.S.1230 Kilaka - Karthikma - Suddha - Pournami - It's contents are not clear.

ఈ శాసనము గ్రామానికి తూర్పున నాగేశ్వర దేవాలయము వద్ద వున్నట్లు తెలియుచున్నది. శా.శ.1230 కీలకు - కార్తీక - శుద్ధ పౌర్ణమి నాడు కాకతీయ ప్రతాప రుద్రదేవ మహారాజుల కాలములో శాసనము చేయబడినట్లుగ పడుచున్నది. దీనియందు అక్షరములు కొన్నిపోయి వున్నందున దీని వివరములు చక్కగా దెలియుటలేదు.

Fol.31 : This is said to be at Fort towards the south of Chennakesava temple. During the reign of Sadasivadevaraya in S.S.1469 Plavanga, Sri Ramaraju Venkatadriraju seems to have given an agraharam to the pandits of Kanala village of Kandavoli seema.

కోటలో చెన్నకేశవ దేవాలయానకు దక్షణం వుండు శాసనము. శా.శ.1469 ప్లవంగ సంవత్సరమందు సదాశివ దేవరాయల దినాలలో శ్రీరామరాజు వెంకటాద్రిరాజు కందనవ్రోలి సీమలోని కానాలగ్రామ విద్వన్మహాజనాలకు అగ్రహారం యిచ్చినట్టుగా వ్రాశియున్నది.

This is said to be towards the north of the previous one. During the reign of Sadasiva devaraya in S.S.1481 Siddharti Sri Krishnamarajayya deva Maharaja, the son of Murthy Rajayyadeva and grandson of Araveti Bukka Rajayyadeva Maharaju is said to have issued this sasanam. Previously the donor was given the right of enjoying taxes from Siravala seema by Ramaraju Venkatadriyya Maharaju. In turn the donor is said to have donate the income of ten varahas due from Telugu Rayani Pedda Kanala otherwise called Krishnaraya Samudram at Tungabhadra for the conduct of Akhanda Diparadhana to Kesava perumal.

పై శాసనమునకు వుత్తరమున వుండె శాసనము. శా.శ.1481 సిద్ధార్థి సంవత్సరము సదాశివ రాయల దినాలలో కందనవోలికి చెల్లె తెలుగురాయని పెద్ద కానాల ప్రతినామమై కృష్ణరాయ సముద్రమనె సర్వమాన్యపు అగ్రహారం శ్రీకేశవ పెరుమాళ్ళ దివ్యపాద పద్మరాధకులైన ఆరవేటి బుక్కరాజయ్య దేవమహారాజుల పౌత్రుడైన మూర్తి రాజయ్య దేవమహారాజుల పుత్రుడైన కృష్ణమరాజయ్య దేవమహారాజులుగారు యిచ్చిన శాసనమిది. శ్రీరామరాజు వెంకటాద్రియ్య దేవమహారాజు నాయంకరానికి పాలించి యిచ్చిన శిరవాళ సీమలోని సుంభాన్కు కృష్ణరాయ సముద్రం సర్వమాన్య అగ్రహారమందు అచ్చివచ్చె 10 వరహాలు విఠలేశ్వర సన్నిధికి తుంగభద్రాలోను మూర్తి రాజయ్య దేవమహారాజులకు పుణ్యంగా చెన్నకేశవ పెరుమాళ్ళ అఖండ దీపారాధనకు ధారపోసి యిచ్చినట్లు వర్ణింప బడియున్నది.

This is said to be at a well towards the south of Cannolu village of Devanur Haveli Taluk. Lokappa garu is said to have given this dharma sasanam to Eroju, the son of Devanur Vadabasubathu. He is said to have constructed a temple for Tiruvengalanatha in Devanur otherwise called Rangamambapuram agraharam and a well

with steps at Mudda seema. He had granted a chenu for the upkeep and maintenance of that well. It is dated S.S.1512 Vikruti.

ఈ శాసనము దేవనూరు హవెలి తాలూకా కన్నోలు గ్రామానికి దక్షిణం భావివద్ద వున్నట్లు చెప్పబడినది. శా.శ.1512 వికృతి సంవత్సరమందు లోకప్పగారు దేవనూరు వడబసుబత్తుని కుమారుడు యిరోజుకు యీ ధర్మశాసన మిచ్చినట్లు తెలియుచున్నది. దేవనూరి ప్రతినామమైన రంగమాంబపుర అగ్రహారాన తిరువెంగళనాధునికి గుడి, ముద్దసీమలో నడభావిని శాసనదాత త్రవ్వించి, దాని పోషణార్ధము చేనును సర్వమాన్యంగా నిచ్చినట్లు వ్రాయబడినది.

This is said to be at Hanumantaraya temple in Haveli Cannolu village of Bannur Taluk. During the time of Sadasivaderaya in S.S.1469 Plavanga Ramaraju Venkatadrideva Maharaja appears to have issued this dharma sasanam in favour of the scholar of Bannurigudi pati otherwise called Kondasamudram of Gani seema. An agraharam is said to have been donated by the donor in memory of his father Rangaraju at the instance of Sadasivadevaraya.

ఈ శాసనము బన్నూరు తాలూకా హవెలి కన్నోలు గ్రామమందలి హనుమంత రాయదేవాలయము వద్ద వున్నట్లు చెప్పబడినది. శా.శ.1469 ప్లవంగ సంవత్సరము సదాశివ దేవరాయల దినాలలో రామరాజు వెంకటాద్రి దేవమహారాజులుగారు కందనవోలి సీమకు చెల్లెగని సీమలోని బన్నూరు గుడిపాటి ప్రతినామమైన కొండ సముద్రంలోని విద్వన్మహాజనాలకు సదాశివ దేవరాయల ఆనతిని తండ్రియగు రంగరాజులుగారి పుణ్యంగా అగ్రహార మును దానధార పూర్వకముగ యిచ్చినట్లు వ్రాయబడి యున్నది.

M.1391 చవుటూరు గ్రామ శాసనములు

(Inscriptions of Chavutur village)

This is said to be at Kesavaswami temple towards the north of the fort. In S.S.1482 Amgirasa Sri Varadayyamgaru is said to have built a temple for Janardhana perumal of chavutur and granted certain extent of the land in addition to the old manyam at the instigation of Kandala Bhavanacharya for the sadi deity.

ఇది కోటకు వుత్తరం కేశవస్వామి దేవాలయము వద్దవున్నట్లు తెలియుచు న్నది. శా.శ.1432 ఆంగిరస సంవత్సరమందు కందాళ బావనాచార్య ఆనతిని వరదయ్యంగారు చవుటూరి శ్రీ జనార్ధన పెరుమాళ్ళ నగరు కట్టించిన పూర్వవృత్తిగాక ఖ 110 యిచ్చినట్లు చెప్పబడినది.

Fol.32: This sasanam is said to be towards the north of the above one. In S.S.1469 Plavanga Ramaraju Venkatadri Maharaju appears to have donated Chavutur village as an agraharam in memory of his father Sri Rangaraja to Sri Rangacharya. It belongs to the time of Sadasivadevaraya.

ఈ శాసనము పై శాసనమునకు వుత్తరంగా వున్నట్లు చెప్పబడినది. శా.శ.1469 ప్లవంగ సంవత్సరము సదాశివరాయల దినాలలో రామరాజు వెంకటాద్రి రాజుగారు కందాళ శ్రీరంగాచార్యుల అయ్యవారికి తండ్రియైన శ్రీరంగరాజుకు పుణ్యంగా చవుటూరు గ్రామం అగ్రహారంగాను యిచ్చినట్లు చెప్పబడినది.

This inscription is said to be at Veerabhadra temple towards the south of Haveli Cannolu village of Vuppuladadae taluk. In S.S.1469 Plavanga Vuppuladadae agraharam in Gani seema is said to have been donated to Thotapalli Sarvabhatla basuvabhatlu.

ఇయ్యది వుప్పులదడె తాలూకా హవెలి కన్నోలు గ్రామానికి దక్షణం వీరభద్ర గుడివద్ద వున్నట్లు తెలియుచున్నది. శా.శ.1469 ప్లవంగ సంవత్సరము సదరి శాశినరాజులు గని సీమలో వుప్పులదడె అనెడి అగ్రహారం తోటపల్లి సర్వాభట్ల భసువాభట్లగారికి దారవోసి యిచ్చినట్లు యిందువ్రాయ బడియున్నది.

M.1392 గాడిదిమల్ల తాలూకా హవెలి కన్నోలు గ్రామ శాసనములు
(Haveli Cannolu village inscriptions of Gadidimalla Taluk)

This is an incomplete inscription having most of it's letters wiped out. It is dated S.S.1212 Vikruti. This is sadi to be in Veerabhadra temple.

ఈ శాసనము అసమగ్రము. దీనియందలి అక్షరములు శిథిలమైయున్నవి. శాసనకాలము శా.శ.1212 వికృతి. ఇది వీరభద్ర దేవాలయంలో వున్నట్లు తెలియుచున్నది.

The sasanam is said to be outside the northern part of Veerabhadra temple. It is dated 1473 Virodhikrutu. It deals with the Jangam beggar's tax, the details of which are vaguely exhibited.

వీరభద్ర దేవాలయానికి వెలుపట వుత్తరభాగమందు వుండు శాసనమిది. శా.శ.1473 విరోధికృతు సంవత్సరము అజాతి భిక్షావృత్తి అయ్యవారు విరపురాంతుల్కు నిరోపంగాడిది మళ్ళ గ్రామస్థలాన్కు ముష్టులపన్ను సర్వమాన్య శాయని ధరించిన నిమిత్తం ఆ గ్రామంతెరువు యవ్వరును పోనక్కరలేదని వ్రాయబడి యున్నది.

This sasanam appears to be at Kesava swami temple towards the south of the above one. During the days of Sadasivadevaraya in S.S.1469 Plavanga Sri Ramaraju Venkatadri Raju garu is said to have granted Srirangaraju Samudra agraharam of Kandanavoli seema to Srinivasacharya.

ఈ శాసనము పైశాసనానికి దక్షణం కేశవస్వామి దేవాలయంలో వున్నట్లు చెప్పబడినది. శా.శ.1469 ప్లవంగ సంవత్సరము సదాశివరాయుల దినాలలో రామరాజు వెంకటాద్రి రాజుగారు తిరుమల కొమార శ్రీనివాసాచార్యులకు కందనవోలి సీమలో చెల్లె గాడిదమళ్ళకు ప్రతినామమైన శ్రీరంగరాజు సముద్రం అనె అగ్రహారమిచ్చినట్లు వ్రాయబడియున్నది.

M.1393 Inscription fo Cannolu

This folio (32b) contains four incomplete inscriptions. The first inscription is said to be at the northern gate way of Abdulla Saheb's house which contains Hijaree 1052. The second appears to be at the entrance of Asabulla Saheb's mashid towards the east of the former. Hijare 1151 is quoted in it is as the date of the construction of the Mashid.

The third inscription is said to be at the door-way of Asabulla Saheb's mashid. It contains Hijaree 1188, the date of death of Asabulla Saheb.

The fourth inscription is an incomplete inscription, the contents of which are not available.

ఈ ఫోలియోంలో (32బి) నాలుగు చిన్న శాసనములు గలవు.

1. పేటలో అబ్దులా సాహెబు గుమ్మమున కుత్తరం వాకిలి వద్ద వున్నశాసనము. దీనియందు పారశీలో సంవత్సరమున్ను 1052 హిజరి అని కలదు.

2. పైశాసనమునకు తూర్పున అసబుల్లా సాహెబుల్లా సాహెబు మశీదు వాకిలి మీద వుండు శాసనము. మశీదు కట్టించినది 1151 హిజరీ అని యిందు వ్రాయబడినది.

3. అసబుల్లా సాహెబు మశీది వాకిలి మీద మశీది కట్టించినది సంన్ను 1151 అతడు మృతమైనది సంన్ను 1188 హిజరి.

4. కోటలో చిత్తెఖానా దరవాజగోడకు శిథిలమైన తెనుగు శాసనం శ్రీ మద్రాజాదిరాజ అనె బిరుదావళి.

Fol.32(b)-33(a): This is said to be at Hanumantaraya temple in Muddanur Kaluva of Kannamadakal Tq. During the time of Sadasivadevaraya in S.S.1482 Roudri Sri Tipparaju Panimaraju, son of Ramaraju and grandson of Pochiraju Tipparaju is said to have granted Kannamadakala village of Muddanur Kaluva to Anantacharya which he had once from Sadasivadevaraya. Further details given in this sasanams are not clear.

ఈ శాసనము కన్నమడకల తాలూకా ముద్దనూరు కాలువలోని హనుమంతరాయని దేవస్తానం వద్దవుండినట్లు చెప్పబడినది. శా. శ.1482 రౌద్రి సంవత్సరము సదాశివదేవ రాయలదినాలలో అనంతా చార్యులకు శ్రీ మన్మహామండలేశ్వర పోచిరాజు తిప్పరాజు పౌత్రులైన రామరాజుగారి పుత్రులైన తిప్పరాజు పాణిమరాజుగారి శ్రీ రామనవమియందు రఘునాయ కుల సన్నిధిని సదాశివ రాయలు పాలించి యిచ్చిన ముద్దనూరు కాలువ సీమలోని కన్నమడకల అనె గ్రామమును యిచ్చినట్లు చెప్పబడినది.

This is said to be the north of the above one. In S.S.1465 Sobhakrtu Sri Tiruvengalachary Anantacharyulu is said to have given a grant from his agraharam towards the conduct of pujas to Kannamadakala gopalaswamy.

పై శాసనానికి వుత్తరాంగానుండు శాసనమిది. శా.శ.1465 శోభకృతు సంవత్సరలంలో యటూరి తిరువెంగళాచార్యులు అనంతాచార్యులు గారు తన అగ్రహారములో కన్నమడకల గోపాలస్వామి పూజలకుగాను యిచ్చినట్లు వ్రాయబడియున్నది.

This is said to be towards the south of the above one. During the days of Sadasivadevaraya in S.S.1466 Sri Ramaraju Venkatadri Raju is said to have donated an agraharam. The person to whom it was donated is not available.

ఈ శాసనము పైశాసనమునకు దక్షణమునమున్నట్లు వ్రాయబడియున్నది. శా.శ.1466 సదాశివ దేవరాయల దినాలలో రామరాజు వెంకటాద్రి రాజుగారు అగ్రహారం యిచ్చినట్లుగా నిందు చెప్పబడినది.

This is said to be towards the south of Gopalaswamy temple at Fort in Siravolla village. During the time of Sadasiva devaraya in S.S.1469 Plavanga Sri Chinna Avubalayyadeva Maharajulu garu, son of Narasingaraju and grandson of Singaraju is said to have granted Veera Narasingapura agraharam (Vallampati) in memory of Narasinga-raju Raghunatharaju Avuabalaraju. The donee is not known.

ఇది శిరవోళ్ళ గ్రామకోటలో గోపాలస్వామి గుడికి దక్షణ భాగానయున్న శాసనము. శా.శ.1469 ప్లవంగ సంవత్సరమందు సదాశివ రాయల దినాలలో నందెల శింగరాజుగారి పౌత్రులైన, నరసింగరాజు గారి పుత్రులైన చిన్న అవుబళయ్య దేవ మహారాజులుగారు శిరవాళ సీమలోని వల్లంపాటి ప్రతినామమైన వీరనృసింహ పుర సర్వమాన్య అగ్రహారమును నరశింగరాజు రఘునాధ రాజు అవుబళరాజు గారికి పుణ్యంగా యిచ్చినట్లు వ్రాయబడినది.

This is said to be towards the south of the above one. During the time of Sadasiva devaraya in S.S.1469 Plavanga Sri Avubaladeva Maharaju seems to have removed the taxes levied on the barbers of that village.

ఇది పై శాసనమునకు దక్షణంగానుండు శాసనమని చెప్పబడినది. శా.శ.1469 ప్లవంగ సదాశివ దేవరాయల దినాలలో అవుబళ దేవ మహారాయల మంగళవారి పై విధింపబడిన పన్నును మన్నించినట్లు కానవచ్చుచున్నది.

This is said to be the north of the previous one. In S.S.1477 - Rakshasa Sham priests are said to have offered their property to the residents of that agraharam.

వెనుకటి శాసనమునకు వుత్తరంగా నుండిన శాసనమిది. శా.శ.1477 రాక్షస సంవత్సరమందు విప్రవినోది బ్రాహ్మణులు అగ్రహారికులకు తమ స్వాస్తినిచ్చినట్లు వ్రాయబడినది.

This seems to be an injured stone inscription lying under the mimosa suma tree (Jammi) to the south-east of Siravolla village. In S.S.1449 Sarvadhari Makha Suddha Saptami Sri Krsihanaraya appears to have given a agraharam to the brahmins in Siravolla seema.

వుప్పులూరి తాలూకా శిరవోళ్ళ గ్రామానికి ఆగ్నేయ భాగమందు జంచి మాను క్రింద శిథిలమైన శాసనము. శా.శ.1449 సర్వదారి సంవత్సరము మాఘ శుద్ధ సప్తమినాడు కృష్ణరాయలు శిరవోళ్ళ సీమలో బ్రాహ్మణులకు అగ్రహారం యిచ్చినట్లుగా జెప్పబడినది.

Fol.34: The inscription is said to be at Hanumantaraya devasthanam towards the east of Siravolla village of Chedulla dinnae Taluk. At the time of Sadasivadevaraya in S.S.1469 Plavanga Sri Chinna Avuabalayyadeva Maharaja, son of Narasingaraju and grandson of Nandela Singaraju appears to have given an agraharam to the brahmins.

ఈశాసనము చెదుళ్ళ దిన్నె తాలూకా శిరవోళ్ళ గ్రామానికి తూర్పున హనుమంతరాయ దేవస్థాన మందున్నట్లు చెప్పబడినది. శా.శ.1469 ప్లవంగ సంవత్సరము సదాశివ దేవరాయల దినాలలో ఆత్రేయ గోత్రూద్భవులైన నందెల శింగరాజుగారి పౌత్రుడు నరశింగరాజుగారి పుత్రుడు అయిన నందెల చిన్న అవుబళయ్య దేవమహారాజులు బ్రాహ్మణులకు అగ్రహారం యిచ్చినట్లుగా తెలియుచున్నది.

This inscription appears to be towards the west ofthe previous one. It belongs to the time of Sadasivadevaraya sham priests are said to have made a donation in S.S.1482 Roudri.

ఇది వెనుకటి దానికి పశ్చిమమున వుండిన శాసనము. శా.శ.1482 రౌద్రి సంవత్సరము సదాశివ దేవరాయల దినాలలో విప్రవినోదులు బ్రాహ్మణులు దానంచేశినట్లుగా వ్రాయబడినది.

This is said to be on the embankment of margosa tree being east to Siravolla village of Peruru Taluk. During the reign of Sadasivadevaraya in S.S.1469 Plavanga Nandela Chinna Avubalayya Maharaja is said to have donated an agraharam.

పెరూరు తాలూకా శిరవోళ్ళ గ్రామానికి తూర్పున వ్యాపమాను కట్టపైనుండు శాసనము. శా.శ.1469 ప్లవంగ సదాశివ రాయల దినాలలో నందెల చిన్న అవుబళయ్య రాజు అగ్రహారం యిచ్చినట్లుగా వ్రాయబడినది.

It contain details regarding twenty grants of the Gooram Kondan Purgana in the ceded district which are expressed in Marati language. (For details Vide Marati descriptive catalogue).

But the last two folios contain two letters of Sadatulla Khan, the then Nawab of Arcot which are in Persian. He seems to have written the first letter to his Governor's ordering them to give lands to Kisher Banchi towards the proper maintenance of Kamaxi temple. It bears the seals of his Governors.

The second one appears to have been written by him to his governors instructing them to grant two thousand Hoons of coinage and thousand putti of grain per annum to two temples including Ekambareswara temple on condition that this grant should be utilised only for the purpose specified for which the annual accounts have to be submitted to the Nawab regularly.

Volume 262

Substance - Paper Size 9.6" x 7.8" pages - 208. Lines in a pge 24. Character - Telugu. Condition - Fair.

It contains some inscriptions, Kaifiyats and verses in praise of god.

Fol.1: Blank

Fol.2: Blank

Fol.3: Narayana Rao's collections in the ceded districts. copies of inscriptions in the Adavani, Kumply and Bellary districts.

నారాయణరావు ఆదవాని, కంపిలి, బళ్లారి తాలుకాల నుండి సేకరించిన కొన్ని గ్రామాదులలోని శిలాశాసన నకలు.

Fol.4: Blank

Fol.5(a): It contains persian versses written on the Fort-door in praise of Asam Alikhan consequent on his succession to the throne.

దీనియందు ఆసమ్ ఆలీఖాను రాజ్యమును స్వీకరించిన తరువాత యివ్వబడిన శాసనమిందు కలదు. కోటవాకిలిపై పర్షియను భాషలోనున్న యీ శాసనముపై జెప్పిన రాజును స్తుతించునట్లు తెలియుచున్నది.

Fol.5(b): It contians a sasanam in Kanareesa expressed in Telugu script, the details of which are not clear.

తెనుగు లిపితో వ్రాయబడిన కన్నడ శాసనమిది. దీని వివరములు చక్కగా దెలియ వచ్చుటలేదు.

This is said to be a broken stone inscription on the way to Fort. The sasanam which is incomplete contains the name of Tirumalayy with it's date as S.S.1488 Rkataxi Kartika Suddha Purnima.

కోటకు పోవుమార్గమందున్న పగిలిన రాతిశాసనము. ఇది అసంపూర్ణమైన దగుటచే దీనియందు తిరుమలయ్య అను పేరును, శాసనకాలము శా.శ.1483 రక్తాక్షి సంవత్సరము కార్తీక శుద్ధ పూర్ణిమ అను వివరములు దప్ప తక్కినవేమియు కానరావు.

Fol.6: This is a Kannada inscription, the contents of it are not known since the letters of it are lazy.

ఈ కన్నడ శాసనమందలి అక్షరములు చక్కగా లేనందున దీనియందలి విషయము తెలియవచ్చుట లేదు.

This is also a Kannada inscription, the letters of which are missing here and there. As a result of it the details in full are not available. It is said to be towards the north of the lake.

చెరువునకు వుత్తరమువైపు వుండిన కన్నడ శాసనమిది. దీనియందు అక్షరములు కొన్నిచోట్ల కానరానందున, శాసనమందలి విషయములు తెలియవచ్చుట లేదు.

M.1421 బాలకిల్లె (Balakille)

Fol.6(b): Herin can be seen three inscriptions the details of which appear to be incomplete. They are as follows.

1. Stone inscription towards the south of Balikella. 2. Pillar inscription in Yallamma temple to the south of Balakilla and 3. Stone inscription near the previous one the letters of which are vanished.

ఇందు మూడు శాసనములు గలవు. వాటిని గూర్చిన వివరములు లేమిచే శాసనములు అసమగ్రములై యున్నట్లు, కానవచ్చుచున్నది. 1. బాలెకిల్లాకు దక్షణ భాగమందున్న, బండపైని శాసనము. 2. బాలెకిల్లెకు దక్షణమున యల్లమ్మ దేవాలయములోని స్తంభ శాసనము, 3. పై శాసనమునకు సమీపమునందున్న బండరాతి శాసనము. దీనియందలి అక్షరములు చదువనలవి కావని చెప్పబడినది.

Fol.7: This is said to be the pillar inscription on the way leading to Balakille. Nothing except the date of it is available as Sarvadhari Sravana Bahula Panchami.

ఇయ్యది బాలెకిల్లెకు పొయ్యే మార్గములో వున్న స్తంభశాసనము. దీనికాలము సర్వధారి సంవత్సరము శ్రావణ బహుళ పంచమి అను విషయము తప్ప తక్కినవేమియు కానరావు.

This seems to be at the temple of Hanumantaraya which is dated as Roudri - Vaisakha - Suddha - Dasami. The details of it are wanting.

హనముమంతరాయ దేవాలయమందున్న యీ శాసన కాలము రౌద్రి - వైశాక - శుద్ధ దశమి అని చెప్పబడినది. దీని వివరములు లోపించు చున్నవి.

This Kannada inscription appears to be at Fort. The contents of which are expressed in the form of Telugu script.

ఈ శాసనము కోటవద్ద వున్నట్లు చెప్పబడి యున్నది. ఈ శాసనమందలి లిపికి తెనుగు, భాషకు కన్నడము వాడబడి యున్నది.

Fol.7(b): This is said to be a stone inscription to the south of the outside door of the Fort. It is dated S.S.1481 Siddarti - Ashada Suddha Dwadasi. It belongs to the reign of Sri Sadasivadevaraya of Vijayanagar. The donor of it is Siddhiraju, Rangaraju. It contains an account of the donations and the details relating to it. The sasanam breaks in four places as such it's details are devoid of continuation.

కోటకు వెలుపట వాకిటికి దక్షణాన గుండుకు వుండే శాసనము. శాసన కాలము: శా.శ.1481 శిద్ధార్తి సంవత్సరము ఆషాడ శుద్ధ ద్వాదశి. శాసనమందలి దాత శ్రీరంగరాజుగారు. ఇది శ్రీవీర ప్రతాప సదాశివ దేవరాయలు గారికాలమునకు చెందినది. ఈ శాసనమందు కొన్ని చోట్ల పదములు లోపించుటచే యిది అసంపూర్ణముగా నున్నది.

Fol.8: This is said to be a stone inscription at the Fort. The contents of it are in Kannada. It is incomplete due to omissions in several places.

ఇయ్యది కోటవద్ద వున్న బండరాతి శాసనము. దీనియందలి వివరములు కన్నడ మందున్నవి. కొన్ని పదములు దీనియందు లోపించుటచే యిది అసమగ్రముగా నున్నది.

Fol.9: Blank

Fol.10: Blank

M.1422 ఆదవానిలోని తామ్రశాసనములు

(Coper inscriptions of Adavani)

Fol.11: This is the transcript of the copper inscription. It contains only the figure of a boar surrounded by a circle.

ఇయ్యది రాగిరేకుల శాసన నకలు. యిందు వరాహ ముద్రతప్ప తక్కినవేమియు కానరావు.

Fol.12-15 : This is the transcript of the above sasanam which appears in both languages namely in Sanskrit with Nagari script and in Kannada in Telugu script. In both of them numerous mistakes appear to have crept in. On account of this, a comprehensive picture of this sasanam dealing with it's details is not available. It is dated S.S.1431 (A.D.1509) Suskla - Sravana - Suddha - Panchami. In it is traced the descendants of Hariharaya of Vijayanagar belonging to Sangama dynasty. It appears that Mummadi Proudadeva-raya has made a donation on the said date.

ఇది పై శాసనపు నకలు. ఇయ్యది సంస్కృత భాషలో నాగరి లిపియందును కన్నడమున తెనుగు లిపియందును వ్రాయబడినది. వీటియందు దొసగులు మెండు. కావున దీనియందలి వివరములు పూర్తిగా దెలియరావు. సంగమ రాయల వంశమునకు చెందిన హరిహరరాయల పుత్ర, పౌత్రలిందు పేర్కొనబడిరి. శా.శ.1431 (క్రీ.శ.1509) శుక్ల సంవత్సరము - శ్రావణ - శుద్ధ పంచమి కాలమందు చంద్రమేళశ్వర సన్నిధానమందు దానమిచ్చి నట్లు తెలియుచున్నది.

Fol.15(b)-16(a) : Blank.

Fol.16(b)-17(a) : This appears to be the transcript of the second copper plate inscription. The wordings of it are in Kannada expressed in ancient Nagari script. The saka year of this sasanam is not available. The donor of it is Mummadi Proudadevaraya. Moudgalya Brahmin scholars are the donees. Bhaskara Kshetram is the place where the donation took place.

ఇయ్యది రెండవ తామ్రశాసనపు నకలు. దీనియందు కన్నడ భాషలో వివరములు ప్రాచీన నాగరి లిపిన వ్రాయబడినది. శక సంవత్సరము

తెలియ వచ్చుటలేదు. శ్రీ ముమ్మడి ప్రౌఢదేవరాయలే ఈ శాసనకర్త. మేద్గల్య గోత్ర బ్రాహ్మణ విద్వాంసులు దీని ప్రతిగ్రహీతలు. ఈదానము శుక్ల సంవత్సరము శ్రావణ మాసము ద్వాదశి పుణ్యకాలమందు భాస్కర క్షేత్రము వద్దచేయ బడినట్లు తెలియవచ్చు చున్నది.

Fol.17(b): Blank

Fol.18: This sasanam contains verses from Quran in Persian. It appears to be on the door of Jama Mosque inside the Fort. It is dated Hijaree 1077.

ఇది కోటలోని మశీదునందు వ్రాయబడియున్న పర్షియను శాసనము. కురాను నందలి వాక్యమువలే కొన్ని యిందు కనపడుచున్నవి. దీనికాలము హిజరి 1077.

The contents of this sasanam is also in the form of Persian verses. In it Alif Khan is mentioned as to have constructed a shop adjacent ot the mosque during the reign of Ibrahim Adilhah and dedicated it to the said mosque. It is dated Hijaree 994.

ఈ శాసనమందలి విషయములు పర్షియను భాషయందు వ్రాయబడినది. ఆలిఫ్ ఖాను ఇబ్రహీం ఆదిషా పరిపాలనా కాలమందు మశీదునకు సమీపమున ఒక అంగడిని కట్టి దానిని ఆ మశీదు నీకు సమర్పించినట్లు యిందు చెప్పబడినది.

Fol.18(b): It contains two Persian inscriptions the particulars of which are not clear. The date of them is Hijaree 1091.

ఈ పర్షియన్ శాసనముల వివరములు విశదముగా కావు.

Fol.19(a): These verses deal with the digging of a well by Masud Khan. It is dated Hijaree 1075.

మసూద్ ఖాన్ భావిని త్రవ్వించిన విషయమిందు కలదు.

Fol.19(b): Blank

Fol.20: These verses are said to be inside a mosque. The place of it is not known.

Fol.21-23: Syed Mashid Khan appears to have constructed a Mashid. The following Persian verses are said to be on the different arches of it.

సయ్యద్ మశిద్ ఖాను మశీదును కట్టించిన విషయ వివరములు దానిపై పర్షియనులో వ్రాయబడి యున్నట్లు చెప్పబడియున్నది.

Fol.24: Blank

Fol.25-33(a)1: These folios contain Hale-Kannada stone inscriptions relating to some villages in Adavani and Bellary Taluks. The details of these inscriptions are expressed in Telugu script.

ఇందు ఆదవాని, బళ్లారి తాలూకాలలోని కొన్ని గ్రామముల యొక్క హళెకన్నడ శిలాశాసనముల వివరములు తెనుగు లిపిన వ్రాయబడియున్నవి.

Fol.33(b)-34(b): In between these folios transcripts of three Persian inscriptions are furnished. First inscription appears to be on a black stone placed on the Fort, the second on a black stone at Tungabhadra to the west of the Fort and the third on a black stone lying before the Fort.

ఈ ఫోలియోలందు మూడు పర్షియను శిలాశాసనముల నకళ్లు యివ్వబడియున్నవి. మొదటిది కోట దరవాజాపైపున్న నల్లరాతి మీది శాసనము. దీనికాలము హిజరి 1058. రెండవదైన నల్లరాతి శాసనము కోటకు పశ్చిమవైపున తుంగభద్రవద్దవున్నట్లు చెప్పబడినది. మూడవది కోట ముందర పడివున్న నల్లరాతి శాసనము. వీటి వివరములు పర్షియను లిపిలోగలవు.

Fol.35-38 a: The transcripts of the Kannada inscriptions are available.

యిందు కన్నడ శాసనపు నకళ్లు కలవు. వాటియందు లిపి తెనుగు.

Fol.38 b and 39: Blank

Fol.40-71 a: The transcriptions of the Kannada stone inscriptions belonging to some villages in Bellary Taluk are furnished in between these folios. The script is Kannada.

వీటియందు బళ్లారి తాలుకాలోని కొన్ని గ్రామములయందలి కన్నడ శిలాశాసనముల నకళ్లు యిందు ఇవ్వబడియున్నవి. వీటియందు లిపి కన్నడము.

Fol.71 b-72 a : Blank

Fol.72 b-75 a : Transcriptions of Kannada inscriptions are available.

కొన్ని కన్నడ శాసనపు నకళ్ళిందివ్వబడినవి.

Fol.75 b : Blank

Fol.76-78 : These folios are filled with the contents of Kannada inscriptions. The script used to express them is Telugu.

యిందు కొన్ని కన్నడ శాసన వివరములు తెనుగు లిపితో వ్రాయబడియున్నవి.

Fol.79 : Blank

Fol.80-84 : These folios contain the transcripts of Hale Kannada stone inscriptions. The script is Telugu.

హళె కన్నడ శిలాశాసనముల నకళ్లు యిందు తెనుగు లిపిలో వ్రాయబడియున్నవి.

Fol.85-92 : Sannads of Bellary Taluk are furnished in them. The script is Kannada for some of them. Others are in persian and Modi.

ఇందు బళ్లారి తాలుకాకు సంబంధించిన సన్నదులు కొన్ని కన్నడమునందును, కొన్ని పర్షియను, మహారాష్ట్ర భాషలందును కలవు.

Fol.93-101 b : Copies of Hale Kannada stone inscriptions and copies of Dana pattas relating to some villages in Bellary and Gulyam Taluks are availabe in the said folios.

బళ్లారి తాలుకాలోని కొన్ని గ్రామములందును, గుళ్యం తాలుకాలోని కొన్ని గ్రామములందునువున్న దానపత్రముల నకళ్లును, హళె కన్నడ శిలాశాసన నకళ్లును యిందు యివ్వబడియున్నవి.

M.1423 సిడిగిన మొన (Sidiginamana)

Fol.101 b-103 b: This is said to be the transcript of the copper inscription of Telugu at Sidiginamona village belonging to Bellary. It is dated S.S. 1156 Jaya - Aswija suddha dasami. It belongs to the reign of Bukkarayalu. Sambati Tippa Rajayya king of Guthi Durgam seems to have issued a Dana patta to yallana gowd, the chief of the first batch of persons that came to settle in sidiginamona village on former's permission.

It contains the list of persons set up on behalf of each and every occupation for the organisation of Sidiginamona village of Bellar Taluk. Further an account dealing with the extent and purpose of the manyams granted to the above persons in return for their respective services to that village is furnished.

ఇయ్యది బళ్లారి యిలాకాలోని శిడిగిన మొన్న అను గ్రామములోని తాంబ్రశాసనపు నకలు. దీనికాలము శా.శ. .1156 ·జయనామ సం.ఆశ్వీజ శుద్ధ దశమి. బుక్కరాయల కాలమునాటిది. గుత్తి దుర్గంబునకు చెల్లె రాజ్యము నేలుచుండిన సంబటి తిప్పరాజయ్యగారి అనుమతిపై సగరశీమ నుండి వచ్చి గుత్తిదుర్గం రాష్ట్రములో శిడిగిన మొన గ్రామమును కట్టించినవారిలో ముఖ్యుడైన యల్లనగౌనికి తిప్పరాజయ్య యిచ్చిన దాన పత్రమిందలి విషయము. యిందు ఆ గ్రామమునకు యెత్తిన అయంగాళ్ల వివరములును, వారికివ్వబడిన మాన్యముల పరిమాణమును కూడ కాననగును.

M.1424 బుధిహాళు (Budhihalu)

Fol.103 b-104 a: This is an incomplete Kannada inscription. It seems to be on a white rock near the garuda pillar in front of Pranadevara temple at Boothihalu village

of Bellary Taluk. The probable date of this sasanam appears to be S.S. 1440 (A.D. 1518) Bahudanya - Sravana Nothing is known from it except the name of Krishnarajayya Nataraja.

బళ్లారి తాలూకులో బుది హాళు గ్రామ మందలి ప్రాణదేవర గుడి ముందర గరుడ స్తంభంవద్ద నుండిన తెల్లబండమీది శాసనమిది.

దాని యందలి వివరములు అసమగ్రము. శ్రీ కృష్ణ రాజయ్యా మహారాజు పేరుతప్ప తక్కిన వివరములేమియు కానరావు. ఇది కన్నడ శాసనము. దీని కాలము శా.శ. 1440 (క్రీ.శ. 1518) బహుధాన్య సం. శ్రావణ అని తెలియవచ్చుచున్నది.

VOLUME 263

Substance - paper size 10"x7^{12}". Pages - 132. Lines in a page - 25. Character - Telugu & Kannada. Condition - Fair.

This volume is only a collection of fifty stone and paper inscriptions in the said district. Most of them are in Kannada.

Fol.1 : Blank

Fol.2 : Copies of the documents in the possession of the residents of Hampi, Virupaksha, Kampili, Kamalapuram and other places.

హంపి, విరూపాక్షం, కంపిలి, కమలాపురం మొదలైన స్థలాలలోని స్థలజ్ఞులవద్దవున్న కాగిత పత్రముల నకళ్లు.

M.1400 బుక్కసాగరము (Bukkasagaram)

Fol.3-7 a : These Folis contain the transcript of the Kannada document possessed by Hanumanta charla of Bukkasagaram. It contains a list of kings belonging to Raya dynasty with a mention of their years of reign.

ఇయ్యది బుక్కసాగరంలోని హనుమంతాచార్లవద్ద వుండిన కాగిత పత్రపు నకలు. దీనియందలి వివరములు కన్నడమున గలవు. యిందు రాయల వంశమునకు జెందిన రాజుల పేర్లును, వారి పరిపాలనా కాలములును కూడ యిందు చెప్పబడియున్నది.

Fol.7 a-7 b : This seems to be the transcript of the document in the hands of Ramanna. The contents of it are in Kannada words are wanting in some places.

రామన్నవద్ద నుండిన కన్నడ పత్రపు నకలు:- యిందు పదములు కొన్ని కానవచ్చుటలేదు.

M.1426 చిట్టివేలి తాలుకాలో కొన్ని గ్రామములలోవుండె శిలాశాసనములు

(Stone inscriptions of some villages in chittiveli Ṭaluk)

Fol.8 :

Fol.9 : This seems to be one among the stone inscriptions at pondalur village of Chittiveli Taluk. This is said to be in Siva temple

towards the north of the village. On S.S. 1182 (A.D. 1260) rowdri - Chaitra - Śuddha Ekadasi, Purandalur and other villages of Adi Rajendra choda mandalam are said to have donated to parvatamala Basavagolaka matam.

ఇది చిట్టివేలి తాలుకాలో పొందలూరు గ్రామములో వుండె శిలాశాసనములలో నొకటి. ఇయ్యది ఊరికి వుత్తరమున శివాలయంలోని శాసనము. శా.శ. 1182 (క్రీ.శ. 1260) రౌధ్రి సం. చైత్ర - శుద్ధ ఏకాదశి పుణ్యకాలమందు పర్వతామల బసవగోళక మఠమునకు ఆదిరాజేంద్రచోడ మండలము పోకనాటి పొత్తపినాటిపురందలూరు అనెడి యూరు చతుశ్శీమ సహితం ధారాపూర్వకంగానిచ్చినట్లు యిందు వ్రాయబడియున్నది.

Fol.10 a: This seems to be towards the south of the previous one. It seems to have been issued on the order of Ramarajayya to pondaluri Yalloju on S.S. 1483. Dundubi - chaitrabahula Dwadasi day. It belongs to the reign of Sadasivadevaraya. It is issued in return for the praise worthy services rendered by barber kondoju to Ramarajayya. The purpose of it is to excuse the barbers of putakuru villages and potta pinati seems in the matter of taxation.

పై శాసనమునకు దక్షిణవైపునందున్న శాసనము:- సదాశివదేవ మహారాయల కాలమందు శా.శ. 1483 దుందుభి సం. చైత్ర బహుల ద్వాదశిన రామరాజయ్యగారి కట్టడ ప్రకారం పొందలూరి యల్లోజుకు యిచ్చిన శాసనము. రామరాజయ్యను మంగుల కొండాజు పనిచేసి మెప్పించినందుల కిది యివ్వబడినది. పినాటి శీమలోను, పూటకూరు గ్రామమందును వుండిన మంగల, దొమ్మరివార్ల పన్నులను ఆ చంద్రార్కముగా మన్నించుటకు యిది చేయబడినది.

This is said to be a inscription in Varadaraja temple on the western side of the village. In S.s. 1434 (A.D. 1512) Angirasa - Kartika Suddha uttana dwadasi day, Sri Appayya garu, son of Timmaya is said to have reconstructed varadanarayana nayagar perumalnagar

of pondolur in potanati seema that was then in ruins in memory of his father.

గ్రామానికి పశ్చిమ భాగం వరదరాజుల దేవాలయ రంగమంటపాన్కు ఉత్తరంవైపున్న రాతికి శాసనం. శా.శ. 1434 (క్రీ.శ. 1512) అంగిరస సం. కార్తిక శుద్ధ వుత్తాన ద్వాదశి పుణ్యకాలమందు నాదింఌ్ల తిమ్మయ్యగారి కుమారుడు అప్పయ్యగారు పొత్తపినాటి శీమలో పొందలూరి వరద నారాయణ పెరుమాళ్ళు నగరు శిథిలయివుండగాను తమ తండ్రికి పుణ్యంగా పునఃప్రతిష్ఠ చేసినట్లు చెప్పబడినది.

Fol.10 b-10 a: This is said to be west of the above one. It is dated S.S. 1492 (A.D. 1570) pramoduta pushya bahula - Thrtiya. During the reign of sadasiva devaraya over Vijayanagar, Tirumalarajayya, son of yallamarajayya and grandson of konaraju Deva choda maharaju appears to have issued the choodana sasanam in the name of his parents. He is said to have granted some lands in srnginimala village of pottapinati seema for the conduct of of Diparadhana, procession of Varadaraja perumal's idol at the time of festivals etc.,

ఇందుకు పశ్చిమవైపు శాసనము. శా.శ. 1492 (క్రీ.శ. 1570) పుష్య బహుల తృతీయ అను నేటి సదాశివదేవరాయలకాలమందు కొనరాజు దేవచోడ మహారాజులుగారి పౌత్రుడైన, యల్లమరాజుగారి పుత్రుడైన తిరుమలరాజయ్యగారు యిచ్చిన భూదాన ధర్మశాసనమిది. తిరుమలరాజు గారు తమ తల్లిదండ్రులకు పుణ్యంగా వరదరాజ పెరుమాళ్ళ తిరునాళ్ళ మహోత్సవ, దీపారాధనము నిమిత్తం పొత్తపినాటి శీమలోని శృంగిణి మలగ్రామమందు కొన్ని భూములు ఆ చంద్రార్క స్థాయిగాను దానంచేసి యిచ్చినట్లు యిందు చెప్పబడియున్నది.

Fol.11 b: Two inscriptions one at Vishnu temple and the other at Siva temple are said to have existed in this direction. But due to the irritibility of the script, the contents of it are not clear.

M.1427 Inscriptions of Tangaturu

This appears to be the stone inscription towards the south of garbagudi in the temple. In S.S. 1328 Vyayamagha suddha dasami Sri Chenna Reddi Anna Reddy son of perumal Reddy and brother of Vema Reddy appears to have given the donation so as to utilise the proceeds therefrom annually for the regular conduct of festivals on full-moon (punnama) days to kaileswara-devara of Tangaturu.

దేవాలయములో గర్భగుడికి తూర్పునవున్న రాతిశాసనము.

శా.శ. 1328 వ్యయ సం. మాఘ శుద్ధ దశమి కాలమందు వేమారెడ్డిగారి తమ్ముడు, పెరుమాళ్లరెడ్డిగారి కుమారుడు చెన్నారెడ్డి అన్నారెడ్డిగారు తమ తండ్రిగార్కి కృతముగాను పొత్తపినాటిలోను తంగటూరను కైలేశ్వర దేవరకు పున్నమనాటి తిరునాళ్ళ మహోత్సవాల నిమిత్తం (20) పంటలు భూదానము ఆ చంద్రార్కస్థాయిగానిచ్చినట్లు తెలియచున్నది.

Fol.12: This is to be a stone inscription to the south of Siddheswara temple. During the reign of Kakatiya pratapa Rudradeva maharaju, Gonkkaya Reddy and others are said to have given a donation to siddhanatha devara of Tangaturu for the regular performance of Diparadhana. Due to the absence of some letters in it, the nature of donation given by their subjects towards the pomp and luxury of the above deity is not clear.

శిద్ధేశ్వరుని దేవాలయమునకు దక్షిణమువైపున రాయిపై శాసనము. శ్రీ కాకతీయ ప్రతాపరుద్రదేవ మహారాజు కాలమందు గొంక్కయరెడ్డి మున్నగువారు తంగటూరు శిద్ధనాథదేవర దీపారాధనకుగాను దానమిచ్చి నట్లు చెప్పబడినది. వీరి యేలుబడిలో నుండిన పెక్కండ్రు అంగరంగ వైభోగాన్కు యిచ్చిన దాన వివరములు విశిదముగా లేవు.

M.1428 పొత్తపిశీమ శాసనములు (Inscriptions of Pottapi seema)

Fol.12 b: This seems to be the inscription on stone in front of Gopalaswamy temple. In S.S. 1468 (A.D. 1546) Parabhava - Ashada bahula prathama, China Sangayadeva maharaju appears to have put up a stone inscription in the presence of Ramarajayyadeva maharaju on the order of Sadasivadeva maharaju. It is intended to forgive barbers in pottapi of their taxes.

గోపాలస్వామి దేవాలయం ముందరవున్న రాతిశాసనం. శా.శ.1468 (A.D.1546) పరాభవ - ఆషాఢ - బహుళ ప్రథమ కాలమందు శ్రీ సదాశివదేవ మహారాయల ఆనతిని రామరాజయ్య దేవమహాల ముందలను గురువ రాజు చినసంగయ దేవమహారాజులు గారు పొత్తపి మంగవారి పన్ను సర్వమాన్యంగా మన్నించునట్లు శిలాశాసనము వేయించిన దిందల విషయము.

Fol.13: This seems to be on the eastern wall of the temple. In S.S.1640 (A.D.1718) Vilambi Jyeshta Suddha Panchami Timma Reddy, Subbayya Vobhanna and Gurappa the village Karnams are said to have issued a bhoodana sasanam on the order of Anantaraju Deva Chola Maharaju. The purpose and details of the sasanam too are furnished.

దేవాలయ తూర్పు గోడపైని శాసనము. శా.శ.1640 (క్రీ.శ.1718) విలంబి జ్యేష్ఠ శుద్ధ పంచమి కాలమందు అనంతరాజు దేవచోళ మహారాజు ఆనతిని తిమ్మారెడ్డి, కరణం సుబ్బయ్య వాబన్న, శూద్రకరణ, గురప్ప అనువారందరును చేరి యీ భూదాన శాసనమును చేసినట్లు చెప్పబడినది.

This is said to be a pillar inscription in Siva temple. During the reign of Vira Sadasivadeva maharaya in S.S.1493 (A.D.1571) Prajotpatti. Chaitra Suddha Purnima, Sri Varadayadeva Chola Maharaju, son of Pocharajayya Chola Maharaju seems to have issued a stone inscription. It is said to contain the details regarding the digging of a canal in the backyard of Channamarusu of Pottapi

village in Siddhamatam seema relating to Udayagiri durgam. Since letters are wanting in some places, the contents are not clear.

శివాలయం ముందర స్తంభంపై శాసనము. శా.శ.1493 (క్రీ.శ.1571) ప్రజోత్పత్తి సంవత్సరము చైత్ర శుద్ధ పంచమినాడు శ్రీ వీరసదాశివ మహారాయల కాలమందు పోచరాజయ్య దేవచోళ మహారాజు కుమారుడగు వరదయదేవ చోళ మహారాజుగారు యిచ్చిన శిలాశాసనమిది. చన్నమర సుంగారి పెరిటను కాలువ త్రవ్వించెటందుకు కట్టడ చేసిన వివరము లిందుగలవు. అక్షరములు కొన్నిచోట్ల యిందు కానరావు.

Fol.14: 1. This seems to be a broken stone inscription at the lake towards the west of the village, the details of which are not known.

2. This is said to be an injured inscription east of the above one. Since some of the words in it are lost here and there, the sasanam does not convey the proper meaning which it ought to.

పై శాసనమునకు తూర్పున శితిలమైన శాసనము. దీనియందు కొన్ని అక్షరములు శిథిలమై పోవుటచే శాసన వివరములు చక్కగా దెలియవచ్చుట లేదు.

Another broken stone inscription appears to be towards the east of the previous one, the contents of which are not available.

Fol.14(a): 1. Sasanam which appears to be on the southern side of the village contains a slokam only.

2. An inscription at the northern side of the village contains nothing but a slokam.

3. This seems to be a broken stone inscription in Siva temple east of the village. Nothing is known from it except the name of Kama chola Devamaharaju.

ఈ ఫోలియోలోని మూడు శాసనములుండు స్థలములపేర్లు చెప్పబడినవే కాని వాటి వివరములు తెలియవచ్చుటలేదు.

Fol.15: This sasanam appears to be towards the north-west of the village. During the reign of Vira Venkatapatideva

Maharaju over Chandragiri in S.S.1530 Sri Timmaraju, son of Kondraju deva chola maharaju is said to have issued the bhoodana sasanam in favour of Basa Bhattu, son of Papa Bhattu. It records the plots of lands granted in the eastern and western sides of the village to the eternal and hereditary enjoyment of the later.

ఊరికి వాయువ్య భాగమందున్న శాసనము శా.శ.1530 వర్తమాన సంవత్సరము పుష్య శుద్ధ దశమినాడు వీర వేంకటపతిరాయ దేవ మహారాజు కాలమందు కొంద్రాజు దేవచోళ మహారాజు తిమ్మరాజుగారు పొత్తపివద్ల పాపాబత్తుని కుమారుడు బసాబత్తునికి యిచ్చిన భూధాన ధర్మశాసన క్రమమెట్లను పొత్తపిగ్రామానను రావికొమ్మల స్థళానకు తూర్పుకుప్పలమిట్ట పడమట చౌటపడ స్తళానకు మాడుకుట్టలమడి సర్వమాన్యంగా నిచ్చినట్లు చెప్పబడినది.

M.1429 లేమార్పూరు (Lamarpuru)

Fol.15(b)-16(a): This seems to be at the northern side of Lemarpuru Kothanda Ramaswamy temple. In S.S.1641 (A.D.1719) Vikari - Karthika - suddha Purnima, Sri Anantaraja, son of Venkata Ramaraja Deva Chola maharaja is said to have given a dana sasanam in the name of the former. It contains the details of the donation made to Kothanda Ramaswamy.

లేమార్పూరు కోదండ రామస్వామి దేవాలయములో వుత్తరం వైపుశాసనము. శా.శ.1641 (క్రీ.శ.1719) వికారి సంవత్సరము కార్తీక శుద్ధ పూర్ణిమ నాడు వెంకటరామరాజు దేవచోళ మహారాజుగారి పుత్రుడైన అనంతరాజు గారు తన తండ్రిగారికి కోదండరామ స్వామికిచ్చిన భూదాన వివరములిందు కలవు.

This inscription on the other side of the above stone inscription. In S.S.1641 (A.D.1719) Vikari Kartika Suddha Purnima, Sri Ranga Reddi Venkata Reddi garu, son of Bucchi Reddi is said to have reconstructed the tips of Kothanda Ramaswamy temple and offered

ornaments to the deities of Sita, Rama and Lakshsmana in the name of his parents. He seems to have also established the image of Anjaneya in that temple.

పై రాయికి వెనుక వైపు శాసనము. శా.శ.1641 (క్రీ.శ.1719) వికారి సంవత్సరము కార్తీక శుద్ధ పూర్ణిమనాడు బుచ్చిరెడ్డిగారి పుత్రుడైన రంగారెడ్డి వెంకటరెడ్డి గారు తమ తల్లిదండ్రులకు పుణ్యంగాను కోదండ రామస్వామి కోవెల శిఖరములను కట్టించి, రామ లక్ష్మణ సీతా అమ్మవార్లకు సర్వాభరణములును, ఆంజనేయుని చేయించి ప్రతిష్ట చేసినట్లు యిందు వ్రాయబడియున్నది.

This is said to be a stone inscription at the shrine (Garbagudi) of Madhavaraya temple. The Saka era of it is not available. Sri Saluva Timmaya Deva Mharaju appears to have given this dharma sasanam to Basavayya, son of Mallayya in dedication to Siva on Bahudhanya Matla Bahula Amavasya. The donor appears to have given the donation in the form of lands to Lemarpuru Vigneswara of Pottapi, the details of which are formed herein.

ఊరికి పశ్చిమం మాధవరాయని దేవాలయ గర్భగుడి వద్దవున్న రాతిశాసనం. సలువ తిమ్మయ్య దేవమహారాజులు గారు బహుధాన్య సంవత్సరము మాఘ బహుల అమావాస్యనాడు మల్లయ్యగారి కుమారుడు బసవయ్యగారికి యీశ్వరార్పితం చేసి సమర్పించిన భూధాన శాసన వివరములిందు గలవు. ఈ శాసనదాత పొత్తపి భూమిలోని లెమార్పూరు విఘ్నేశ్వర దేవర నిమిత్తం తల్లిదండ్రుల పుణ్యంగా పై భూదానమిచ్చినట్లు చెప్పబడినది.

M.1430 నడింపల్లి (Nadimpalli)

Fol.17: An injured inscription is said to be near the well towards the east of Nadimpalle village and west of Chitiveli village, the first three sentences of which are furnished.

చిటివెలి గ్రామానకు పశ్చిమమున, నడింపల్లె గ్రామానకు తూర్పున కపిలె భావివద్ద పడివున్న శిథిల శాసనము. ఇది శైథిల్యమగుటచే దీనియందలి వివరము కానరావు.

M.1431 చినవోరెంపాటి గ్రామ శిలాశాసనములు
(Chinavorempati stone inscriptions)

Fol.17(b): It contains three inscriptions the details of which are not clear since the letters are lazy.

దీనియందు వ్రాలు చక్కగాలేనందున చెప్పబడిన మూడు శాసనముల వివరములు తెలియవచ్చుట లేదు.

Fol.18: This seems to be a stone inscription attached to the wall of Veerabhadra temple west of the above one. It is dated S.S.1558. No more details regarding it are available.

యిందుకు పశ్చిమం శిథిలమైన వీరభద్ర దేవాలయగోడ రాతికి శాసనము. దీనికాలము శా.శ.1558 తప్ప తక్కిన వివరములేవియు గానరావు.

Two inscriptions are mentioned the details of which are wanting.

Fol.18(b)-19(a): In between these folios two inscriptions are available the details of which are not clear.

Fol.19(b): This seems to be the Kannada inscription towards the north of Chennakesava temple west of the village. It is dated A.D.1237 Vilambi. The details of it are furnished.

గ్రామానకు పశ్చిమాన చెన్నకేశ్వర దేవాలయమునకు వుత్తరమునవున్న శాసనము. ఈ శాసనకాలము క్రీ.శ.1239 విళంబి సంవత్సరము జ్యేష్ఠ శుద్ధ పూర్ణిమ. దీని వివరములు కన్నడ భాషలో వ్రాయబడియున్నది.

Fol.20: This seems to be towards the east of the above one. It is dated A.D.1565 Kondayadeva Raju guru appears to have made this dana sasanam for the conduct of Amavasya and Dasami festivals to Neelakanteswara and Chennakesava perumal respectively in Penagrala village of Pulagurunati seema, hamlet of Siddhavattam seema.

పై దానికి తూర్పున శాసనము. దీనికాలము క్రీ.శ.1565. కొండయదేవ రాజుగారు శిద్ధవట్టం సీమకు చెల్లె పులగురునాటి సీమలోని పెనగ్రాల

గ్రామమందున్న . నీలకంఠేశ్వరునికిన్ని, చెన్నకేశవ పెరుమాళ్ళకున్ను అమావాస్య, దశమి మహోత్సవాలు జరుప నిమిత్తం ఈ శాసనము చేసినట్లు తెలియుచున్నది. దాని వివరములిందు వర్ణితము.

This is said to be in a field south-west of the previous one. This sasanam seems to have been issued by four Reddies. The donation mentioned in it is a land measuring three kuntas. The place of the granted land is furnished.

దీనికి నైఋతి వైపున పొలములో శాసనము. నలుగురు రెడ్లు యీ శాసనపత్రము చేసినట్లు వ్రాయబడి యున్నది. మూడు కుంటల నేలను దానపూర్వకంగా నిచ్చినట్లు వ్రాయబడి యున్నది.

Fol.21: In Bahudhanya - Vaisakha - suddha Prathama, Sri Bairapa Reddy, son of Gudiapa Reddy seems to have built two bathing pools one for Kapileswara deva and other for Chennakeswara deva. It is said to be north of the last one.

పై శాసనమునకు వుత్తరమున వుండె శాసనము. బహుధాన్య సంవత్సరము వైశాఖ శుద్ధ ప్రథమనాడు గుడియపడరెడ్డి కుమారుడైన భైరపరెడ్డి కపిలేశ్వర దేవునికి జలకానకు, చెన్నకేశ్వర దేవునికి జలకానకు త్రవ్వి కట్టించినట్లు వ్రాయబడియున్నది.

This inscription appears to be the east of the village at a distance of half a mile. During the reign of Achyutadeva Maharaya, Sri Ayyapara Nayankulu garu is said to have donated Marapa Reddy tank, and the chenu under it in Penahrala village to Kapileswra deva in the name of Achyutaraya. It is dated S.S.1454 (A.D.1532) Nandana - Chaitra.

ఊరికి తూర్పున కాలు పరువు దూరాన శాసనము శా.శ.1454 (క్రీ.శ.1532) నందన సంవత్సరము చైత్ర శుద్ధ ద్వితీయ శ్రీ అచ్యుతదేవ మహారాయలు గారు కాలమందు చంద్రగిరి దుర్గానకు చెల్లె పులుగులనాటి సీమలోని పెనవ్రాల గ్రామమందున్న మారపరెడ్డి గుంటను ఆ గుంట

క్రింది మడిని, చేనున్ను శ్రీ అయ్యాపర నాయంకులుగారు కపిలేశ్వర దేవరకు ఆచంద్రార్కస్థాయిగా సమర్పించినట్లు వ్రాయబడి యున్నది.

This seems to be towards the east of the above one. Bairapa Reddy, grandson of Katama Reddy is said to have dug three wells in the names of Kuyilayya, Chennayya and Gudemma. This sasanam left behind the responsibility of taking care of the said wells and the flower gardens underlying them.

కేతమరెడ్డి మనమడు భైరపరెడ్డి కుయిలయ్య నుయ్యి, చన్నమయ్య నుయ్యి, గుడెమ్మ నుయ్యిలను త్రవ్వించి వెనుకటి వారు పై నూతులను, పుష్పాలతోటలను కాపాడునట్లు యీ శాసనము చేసినట్లు చెప్పబడినది. పై శాసనమునకు తూర్పున శాసనము.

Fol.22: The place of the existence of this sasanam is not available. Sri Mallayadeva Maharaju, son of Gangayadeva Maharaju is said to have issued this sasanam to the scholars of Gangarajapuram. It records the granting of Gangarajapura agraharam which stood on donor's father's name and a lake built on this same name in Pernunrala village to the donees of this sasanam. The nature of enjoyment of this grant is both hereditary and eternal. It is dated S.S.1389 (A.D.1467).

శాసనముండిన చోటు దీనియందు చెప్పబడిలేదు. దీనికాలము శా.శ.1389 (క్రీ.శ.1467) గంగయదేవ మహారాజుల కుమారుడు మల్లయ దేవమహారాజు లుగారు గంగరాజపురం విద్వన్మహా జనాలకు యిచ్చిన ధర్మశాసనం. శాసనకర్త పులుగరునాటి సీమలోని పెనవ్రాలలో తండ్రిగారి పేరన కట్టించిన చెరువును, గంగరాజ పురాగ్రహారమున్ను తల్లిదండ్రులకు పుణ్యంగా ప్రతిగ్రహీతలకు పుత్రపౌత్రం పర్యముగాను, ఆచంద్రార్కస్థాయిగాను సర్వమాన్యంగా నిచ్చినట్లు చెప్పబడియున్నది. ఈ దానము ననుసరించిన విషయములు మఱికొన్ని యిందు వర్ణితము.

Fol.22(b): This sasanam is dated S.S.1606 (A.D.1684). The contents of this sasanam is not clear as the letters in it are lazy.

Fol.22(b)-23(a): Sasanam inscription close to the Hanumantaraya idol. During the reign of Veerapratapa Sadasivadeva Maharaya in S.S.1481 Madaraju Nagaraju, nephews of Alaya Ramrajayya deva Maharaju appears to have issued this sasanam in favour of Tirumala Tatacharya. The details of it are wanting.

హనుమంతరాయని విగ్రహం దగ్గరి శాసనం. శా.శ.1481 (క్రీ.శ.1559) శిద్ధార్థి సంవత్సరము ఆషాఢ బహుల ఏకాదశిన వీరప్రతాప సదాశివ దేవమహారయల కాలమందు ఆళయ రామరాజయ్య దేవమహారాజుగారి మేనల్లుడు మాడరాజు నాగరాజుగారు తిరుమల తాతాచార్యుల అయ్యగారికి యీ శాసనమును సమర్పించినట్లు చెప్పబడినదే కాని వాటి వివరములు చెప్పబడలేదు.

M.1432 చియ్యవాడ (Chiyyavada)

Fol.23(a): This sasanam appears to be at Chiyyavada village. It is dated S.S.1326 (A.D.1404) Parthiva Kartika Suddha Panchami. Kamparaju appears to have offered of Chiyyavada village of Pulagurnadu in favour of Tiruvengalanatha.

ఈ శాసనము చియ్యవాడ గ్రామమందున్నట్లు తెలియుచున్నది. దీనికాలము శా.శ.1326 (క్రీ.శ.1404) పార్థివ సంవత్సరము కార్తీక శుద్ధ పంచమి. తిరువెంగళనాధ చక్రవర్తి అయ్యవారి బాసుర గంతారు సాళువ యరకంపరాజు పులగురునాటిలోని చియ్యవర గ్రామమును తిరువెంగళనాధుని ఆరగింపుల నిమిత్తం సర్వమాన్యంగా దానము చేసినట్లు చెప్పబడినది.

M.1433 బొమ్మవర గ్రామములోని శాసనములు

(Inscriptions of Bommavaram village)

It appears to be the stone inscription in front of the ruined Hanumantaraya temple west of the village. Under the orders of Ramranayanimgaru in the presence of Nagama nayani, Tasiripaki Naidu is said to have issued a sasanam for the conduct of Akhanda Diparadhana to Bommavaram Hanumanta rayadeva The sasanam

established a convention that the sum thus realised by way of Poundage fined in Bommavaram village and its subordinate villages should be utilised solely for the said purpose.

రామవాయవింగారి ఆవతిని, వాగనాయనిగారి ముందర తాశిరి పాకినాయుడు బొమ్మవరం హనుమంత దేవునికి అఖండ దీపారాధన నిమిత్తం యిచ్చిన శాసనము. బొమ్మవరానను, బొమ్మవరమునకు లోబడిన పల్లెలలోను బందెలు యెత్తిన రొక్కద్రవ్యం హనుమంత దేవుని అఖండ దీపారాధనకు ఉపయోగింప బడవలయునని చెప్పబడియున్నది.

Fol.23(b)-24(a): This is said to be towards the north of the above one. During the reign of Sadasivadeva Maharaya of Vijayanagar in S.S.1480 (A.D.1558) Kalayukti Ashada Suddha Panchami, Guruvaraju China Sangayadeva Maharaju appears to have made this sasanam for the removal of barber and dommari taxes in Bommavaram.

పై శాసనమునకు వుత్తరమునునుండు శాసనము. శ్రీవీరప్రతాప సదాశివ దేవరాయల గారికాలమందు శా.శ.1480 (క్రీ.శ.1558) కాళయుక్తి సంవత్సరము ఆషాఢ శుద్ధ పంచమినాడు గురువరాజు చిన సంగయదేవ మహారాజుగారు బొమ్మవరం మంగళవారి పన్ను దొమ్మరి హరిపన్నులను సర్వమాన్యంగా మన్నించినట్లు యీ శాసనము చేసినట్లు వ్రాయబడినది.

This is said to be under the water-course of the lake north-west of the village.

In S.S.1363 (A.D.1441) Durmati Pushya Bahula Amavasya at the time of Solar Eclipse Mallayadeva Maharaja is said to have turned out this sasanam. In it he is mentioned as having set apart a paddy field of the kuntas under the lake towards the conduct of Diparadhana and Somavara Nivedyam to Bommavaram Bogeswaradeva.

ఊరికి వాయవ్యభాగాన చెరువు తూముక్రింద శాసనము. శా.శ.1363 (క్రీ.శ.1441) దుర్మతి సంవత్సరము పుష్య బహుళ అమావాస్య

సూర్యగ్రహణ కాలమందు మల్లయదేవ మహారాజులుగారు బొమ్మవరం భోగేశ్వర దేవుని దీపారాధనకు, సోమవార నైవేధ్యాలకు గాను చెరువుక్రింద పదికుంటల వరిమడిని దానమిచ్చినట్లు వ్రాయబడి యున్నది.

This inscription seems to be on the wall outside the injured Siva temple south of the village. It is dated S.S.1422 (A.D.1500) Roudri Vaisakha Suddha Purnima. Nothing is clear in it except the name of Desi Reddy.

గ్రామానికి దక్షణం యీశ్వరాలయమునకు వెలుపట గోడపైని శాసనము. శా.శ.1422 (క్రీ.శ.1500) రౌధ్రి సంవత్సరము వైశాఖ శుద్ధ పూర్ణిమనాటి శాసనమిది. దేశిరిడ్డి పేరుతప్ప తక్కిన వివరము యిందు తెలియరావు.

This is a stone inscription facing Bommavaram Yallamma temple east of the preceeding one. In S.S.1557 (A.D.1634) Bhavanama Vaisakha Suddha Purnima Basuvayya appears to have revived the manyam once granted to goddess Yallamma and set apart a chenu of ten kuntas as per the conditions specified on the grant of the said manyam.

దీనికి తూర్పున బొమ్మవరం యల్లమ్మ దేవాలయం ముందర నిలువురాయి శాసనము. శా.శ.1557 (క్రీ.శ.1634) భావనామ సంవత్సరము వైశాక శుద్ధ పూర్ణిమనాడు యోంఢ్ర బసువయ పూర్వం యల్లమ మాన్యం ఖిలపడిపవుండగాను, ఎల్ల ఏర్పడకున్నందున ఎల్ల ఏర్పాటుచేసి యల్లమాన్య మునకు యిచ్చిన ధర్మశాసనమిది. శాసనకర్త పూర్వమువలె అక్కన్న గారి పాపన్నకు పదికుంటల చేనును నడిపించునట్లు చెప్పబడినది.

Fol.25(a): This contains a broken stone inscription towards the east of the village. The transcript of it is furnished herein.

ఇందు గ్రామానికి తూర్పున పగిలినరాతి శాసనపు నకలు వ్రాయబడి యున్నది.

Fol.25(b): It contains four small inscriptions, the contents of which are not clear.

ఈ ఫోలియోలో నాలుగు చిన్న శాసనములున్నవి. వాటి వివరములు తెలియవచ్చుట లేదు.

Fol.26(a): It contains a sasanam which is dated S.S.1212 Khara Vaisakha; the details of it are not clear for the contents available are short of completion.

ఈ శాసనకాలము శా.శ.1212 ఖర సంవత్సరము వైశాఖ ఇందివ్వబడిన యీ శాసన వివరములు అసమగ్రము.

Fol.26(b): This seems to be a stone inscription underlying Eswara temple north of the village. It is dated S.S.1482 (A.D.1560) Roudri Sravana Suddha Dasami. Timmanaidu appears to be the donor of this sasanam. It details with regards to it's purpose are not clear.

ఇయ్యి గ్రామమునకుత్తరం యీశ్వర దేవాలయమువద్ద రాతిశాసనము. దీనికాలము శా.శ.1482 (శా.శ.1560) రౌద్రి శ్రావణ శుద్ధ దశమి. ఈ శాసనదాత తిమ్మనాయడు. దీనియందు అక్షరములు కొన్నిచోట్ల శైథిల్యమగుటచేత యీశాసనము చేయుటలో కారణమేమో తెలియవచ్చుట లేదు.

Fol.27(a): This is said to be a stone inscription west of Eswara temple and south of Puttalamma temple. In it Veerayya Nagalingayya is mentioned as having dedicated the Jangam beggar's tax due from Poli village towards the conduct of Nivedyam and Diparadhana for Vigneswara. It is dated Nala Margasira Suddha Dwadasi.

యీ దేవాలయమునకు పడమట పుట్టాలమ్మ దేవాలయానకు దక్షణమున వున్న శిలాశాసనము. దీనికాలము నళ సంవత్సరము మార్గశిర శుద్ధ ద్వాదశి. వీరశైవ సిద్ధభిక్షావృత్తి అయ్యవారి శిష్యుడైన వీరయ్య నాగలింగయ్య పౌలిగ్రామమందుండి లభించు వీరముష్టి పనున్నను విఘ్నేశ్వరుని దీపారాధన, నైవేద్యాలకు సర్వమాన్యం చేసి యిచ్చినట్లు వ్రాయబడియున్నది.

M.1434 మన్నూరులోని శాసనములు (Inscriptions of Mannuru

Fol.27(b): This is mentioned as the stone inscription attached to the Mukha mantapam of Chennakesava Swami temple

in the village. In S.S.1489 (A.D.1567) Prabhava Sravana Suddha Dwadasi, Tirumalayya, son of Timmayya is said to have granted some paddy fields of Siddhavatam Putakuru in the name of Appavanniappa garu for the use of Chennakesava perumal temple.

గ్రామాన చెన్నకేశవ పెరుమాళ్ దేవాలయ ముఖ మంటపం పైరాతి శాసనము. శా.శ.1489 (క్రీ.శ.1567) ప్రభవ సంవత్సరము శ్రావణ శుద్ధ ద్వాదశి కాలమందు సదాశివ దేవరాయలున్ను, గుత్తి తిరుమలరాజయ్య వారున్ను రాజ్యం చేయుచుండిన శిద్ధవటం పూటకూారు మార్గెళ సీమలను మన్నూరి చెన్నకేశవ పెరుమాళ్ళ కైంకర్యముగ అప్పవన్ని అప్పంగారికి పుణ్యంగా కనపర్తి తిమ్మయ్యపుత్రుడు తిరుమలయ్య సర్వమాన్యంగా నిచ్చినట్లు తెలియుచున్నది.

This is supposed to be a stone inscription near the well west of the said temple. In S.S.1448 (A.D.1525) Partiva Pushya Suddha Purnima, Vallabhanayini Paumarma Reddi and others are said to have made this sasanam in favour of Vudi kapula Tippana. The grant given to the latter appears to be twenty kuntas of wet land and sixty kuntas of dry land. The purpose for which it is made is not clear.

దేవాలయానకు పడమర భావివద్ద నిలవరాతి శాసనం. శా.శ.1448 (క్రీ.శ.1525) పార్థివ సంవత్సరము పుష్య శుద్ధ పూర్ణిమ నాడు వల్లభనాయునిగారు పాపమార్మ రెడ్డి, తాళపాక తిప్పిరెడ్డి మొదలగు వారు వూడి కాపుల తిప్పనకు వరిమడి మాన్యం 20కుంటలు, వెలచేను 60 కుంటలును సర్వమాన్యముగ యిచ్చినట్లు చెప్పబడినది. కాని యీ మాన్యమిచ్చుటకు కారణమేమో తెలియవచ్చుట లేదు.

Fol.28: This stone inscription appears to be at the choultry towards the south of the village. It belongs to the reign of Rangaraya Maharaya and is dated S.S.1495 (A.D.1573) Srimukha Makha

Suddha Dwadasi. The sasanam seems to have been made on the order of Veera Saiva Biksha Vritiayya, the details of which are furnished herein.

గ్రామానికి దక్షణం వూరిచావడి వద్ద రాతిశాసనం. శా.శ.1495 (క్రీ.శ.1573) శ్రీముఖ సంవత్సరము మాఘ శుద్ధ ద్వాదశినాడు శ్రీరంగరాయ మహారాయలు గారు పెనుగొండ నేలుచుండిన కాలమందు వీరశైవ శిద్ధ బిక్షావృత్తి అయ్యవారి ఆనతిన యీశాసనము చేయబడినట్లు చెప్పబడినది. శాసన వివరములిందు వర్ణితము.

Another inscription bearing Tamil letters is said to be in front of Chennakesava swami temple. The details of it are not furnished here by virture of it's injured condition.

చెన్నకేశవ దేవాలయం ఎదుట అరవ గ్రంథాక్షర శాసనము శైథిల్యమై యుండినందున, దాని వివరములిందు వ్రాయబడలేదు.

M.1435 ఊటకూరిలో శాసనములు (Vutakuri inscriptions)

Fol.28(b): This is said to be a stone inscription in the Mukha mantapam of Vudmareswara temple south of Kondapalle and north of the village, the details of which are not clear.

గ్రామానక్కు వుత్తరం కొండపల్లెకు దక్షణమునవున్న వూడమరేశ్వర దేవాలయ ముఖమంటపము పైని రాతిశాసనము. ఇందివ్వబడిన వివరములు చక్కగాలేవు.

The details of an injured inscription with Tamil scirpt that seems to be east of the above temple are not available.

This stone inscription appears to be in Nageswara temple of the village. In S.S.1382 Siddha Veerayya Pedda Lingayya, the Jangam beggar appears to have rendered this dharma sasanam in virture of Jangam beggar community. It emphasises that the money due from Vutakuru by way of Jangam beggar tax every year to be utilised for celebrating festivals to Vutakuri Veereswaradevara.

యీ శిలాశాసనము గ్రామమున నాగేశ్వర దేవాలయ ప్రాకారంలో తట్టు బలి పీఠం వద్దవున్నట్లు చెప్పబడినది. శా.శ.1382 సంవత్సరమందు సిద్ధవీరయ్య పెదలింగయ్య వీరముష్టులకు పుణ్యంగాను వూటకూరి నగరంవారు యిచ్చేవర్తనను వూటకూరి విఘ్నేశ్వర దేవరకు ప్రతిసంవత్సర మహోత్సవ నిమిత్తం వినియోగించునట్లు యీ ధర్మశాసనము చేయబడినది.

Fol.29: This seems to be a stone inscription in tobacco garden north of the temple. During the reign of Sadasivadevaraya in S.S.1484 (A.D.1562) Dundubi Vaisakha Suddha Dwadasi, this sasanam seems to have been issued to barber Kondoju to exempt the barbers in the matter of taxation.

దేవాలయానికి వుత్తరం పొగతోటలో నిలవరాతి శాసనము. శా.శ.1484 (క్రీ.శ.1562) దుందుభి సంవత్సరము వైశాఖ శుద్ధ ద్వాదశినాడు శ్రీ వీరప్రతాప సదాశివ దేవమహారాయల కాలమందు మంగలిపన్ను, సర్వమాన్యం చేసియిచ్చిన యీ శాసనము మంగల కొండోజుకిచ్చినట్లు చెప్పబడియున్నది.

Stone inscription facing Hanumanta temple south of the village. It is dated S.S.1579 (A.D.1657) Hevalambi sravana Suddha Trtiya. Pedda Chinnaya and Chinna Chinnaya are said to have established Hanumanta perumal firmly for the benefit of Anantarajayya, son of Yallamarajayya deva chola maharaju.

గ్రామానికి దక్షణం హనుమంత దేవాలయం యదుట శిలాశాసనము. శాసనకాలము శా.శ.1579 (క్రీ.శ.1657) హేవళంభి సంవత్సరము శ్రావణ శుద్ధ తృతీయ హస్తవరం పెదచిన్నయ్య, చిన్న చిన్నయ్యలను వారు యల్లమ రాజయ్యదేవ చోళ మహారాజులుగారి పుత్రుడైన అనంతరాజుగారి పుణ్యంగాను హనుమంత పెరుమాళ్ళను ప్రతిష్ఠ చేసినట్లు చెప్పబడినది.

This stone inscription appears to be north of Eswara temple. In S.S.1428 (A.D.1505) Krodhi Kartika Suddha Purnima, Ganeswara's son is said to have offered a paddy field underlying the lake purchased for this purpose to Alaga perumal.

This stone inscription appears to be north of Eswara temple. In S.S.1428 (A.D.1505) Krodhi Kartika Suddha Purnima, Ganeswara's son is said to have offered a paddy field underlying the lake purchased for this purpose to Alaga perumal.

యీశ్వర దేవాలయమునకుత్తర వైపున శిలాశాసనము. శా.శ.1428 (క్రీ.శ.1505) క్రోధి సంవత్సరముక కార్తీక శుద్ధ పూర్ణిమనాడు గణేశ్వరుని కొడుకు చెరువు క్రింద పదికుంటల వరిమడిని క్రయంగాను కొని అళఘ పెరుమాళ్ళకు ఆచంద్రార్క స్థాయిగా దానము చేసినట్లు చెప్పబడినది.

M.1436 కంపెలి తాలూకాలోని శాసనములు

(Inscriptions of Kampali Taluk)

Fol.30:

Fol.31-59: In between these folios, the Kannada inscriptions relating to Kampeli Taluk are available. For their details vide Kannada descriptive catalogue.

పై జెప్పమడిన ఫోలియోలందు కంపెలి తాలూకాకు సంబంధించిన కన్నడ శాసనములు వ్రాయబడి యున్నవి. వివరములకు కన్నడ డి.కేటలాగు చూడుడు.

Fol.60(a): Blank

Fol.60(b): This seems to be the transcript of the stone inscription in front of Gopalaswamy temple. During the reign of Ramadevaraya over Penugonda in Prabhava, Sri Vummadi Papinayani, son of Pedda Papinayani seems to have created this sasanam. It deals with his grant of manyam to Gopalaswamy in Anupalle village. The Saka year of it is not clear.

గోపాలస్వామి దేవాలయమునకు యెదుటనున్న శిలా శాసనపు నకలు. ఇందు శాలివాహన శక సంవత్సరము తెలయవచ్చుటలేదు. శ్రీరామదేవరా యలగారి కాలమున ప్రభవ సంవత్సరమందు పెద్ద పాపినాయని గారి కుమారుడు వుమ్మడి పాపినాయనిగారు గోపాలస్వామికి అనుపల్లి గ్రామ మందు మాన్యమిచ్చినట్లు వ్రాయబడినది.

Fol.61: Copy of the white stone inscription west of the village. S.S.1481 (A.D.1559) Siddharti Margasira Suddha Dasami, Sanakaya Tirumalarajayya is said to have issued this sasanam under the orders of Tirumalarajayya garu. In it Eswaradeva is favoured with the donation of a chenu.

గ్రామానికి పశ్చిమాన తెల్ల శిలాశాసనపు నకలు. శా.శ.1481 (క్రీ.శ.1559) శిద్ధార్థి సంవత్సరము మార్గశిర శుద్ధ దశమి కాలమందు తిరుమల రాజయ్యగారి ఆనతిన సనకాయ తిరుమల రాజయ్యగారు యీశ్వర దేవునికి చేను దానముచేసిన వివరములిందు కలవు.

Fol.61(b)-62(a): This seems to be the transcript of the black stone inscription being north of Yarra Timmaraju village. The contents of it are not clearly visible.

Fol.62(b)-63(a): The contents of the inscriptions furnished in these folios are not legible.

M.1437 పాడు (Padu)

Fol.63(b)-64(b): This is said to be the copy of the white stone inscription near the Garuda pillar towards the north of Vigneswara temple of Padu village. In S.S.1429 (A.D.1507) Eswara Ashada Suddha Ekadasi, Narappa Gonvindayya, son of Raja Rajayya appears to have offered Midaturi village to Buradala Vigneswaradeva. The details of it are given here.

పాడు గ్రామములోని విఘ్నేశ్వర దేవాలయానకు వుత్తరం గరుడ స్తంభంవద్ద వున్న శిలాశాసన నకలు. శా.శ.1429 (క్రీ.శ.1507) యీశ్వర సంవత్సరము. ఆషాడ శుద్ధ ఏకాదశి కాలమందు రాజరాజయ్యగారి పుత్రుడైన నారప గోవిందయ్యగారు బురడాల విఘ్నేశ్వరునికి మిడతూరి గ్రామమును దానముగా నిచ్చిన వివరములిందు వర్ణింప బడియున్నది.

Fol.63(a): In it is given a Kannada stone inscription relating to Kongalapalle Taluk.

Fol.65(b): The sasanam available here is dated S.S.1711 (A.D.1789) Soumya Chaitra Suddha Dasami. Narayanagaru appears to be the donor of this sasanam, the details of which are furnished here.

ఈ శాసనకాలము శా.శ.1711 (క్రీ.శ.1789) సౌమ్య సంవత్సరము చైత్ర శుద్ధ దశమి నారాయణగారు దీనికర్త. యీ భూదాన శాసన వివరములిందు వర్ణితమై యున్నవి.

Fol.66(a): The contents of this inscription is not clear.

M.1438 ఊడికి (Udiki)

Fol.66(b): Transcript of the inscription on the boundary wall of Kesavaswami temple in Yadiki village of Juluru taluk. It is dated S.S.1444 (A.D.1522) Chitrabhanu Bhadrapada Suddha Dwadasi. Pedda Timmayya garu is said to have issued a dharma sasanam to Timmarusayya garu, the details of which can be seen herein.

జూలూరు తాలుకాలోని యాడికి గ్రామమందున్న కేశవస్వామి దేవాలయం పైని శాసనపు నకలు. దీనికాలము శా.శ.1444 (క్రీ.శ.1522) చిత్రభాను సంవత్సరము భాద్రపద శుద్ధ ద్వాదశి కాలమందు పెద్ద తిమ్మయ్యగారు యిచ్చిన ధర్మశాసన వివరముల వర్ణితమిందు కాననగును.



Volume 264

Substance - Paper Size 8¾ x 7¼. Folios 104. Lines in a page - 18. Character - partly Telugu. Condition - very much injured.

The number of inscriptions said to be available in this volume is eighty five. They are written in four scripts namely Telugu, Kannada, Persian and Modi. Since almost all the folios are very much injured, the sasanams in them are lacking continuity and completion of details.

Fol.1: Transcripts of the stone inscriptions.

M.1439 కొత్తచెరువు (Kotta Cheruvu)

Fol.2-3(a): This is said to be the transcript of the stone inscription near the well at Kotta Cheruvu of Anantapur Taluk. It is dated S.S.1489 (A.D.1567) Prabhava. Sadasivadevaraya is said to be the reigning king at the time of issuing the sasanam. Nagappa nayani garu seems to have entrusted Ramayya with this dharma sasanam, the details of which is not clear.

అనంతపురం తాలూకాలో కొత్తచెరువు బావి యొద్దున వుండిన శిలాశాసన నకలు. ఇది శ్రీ సదాశివ దేవరాయల కాలమునందు శా.శ.1489 (క్రీ.శ.1567) ప్రభవ సంవత్సరము నాటిది. అప్పినాయని నల్లప్పనాయని నాగప్పనాయని గారు రామయ్యకు ధర్మశాసనము యిచ్చినట్లు చెప్పబడినది. దీనియందు అక్షరములు శైథిల్యమగుటచే, దాని వివరములు తెలియవచ్చుట లేదు.

Fol.3(b): Blank

M.1440 ధరాపురము (Dharapuram)

Fol.4(a): This seems to be a city of the inscription in Dharapuram. It is dated S.S.1680 (A.D.1758) Bahudhanya Kartika. It's details are imperfect owing to the illegibility of the letters in it.

ధరాపురంలోని శాసన నకలు. శాసనకాలము శా.శ.1680 (క్రీ.శ.1758) బహుధాన్య సంవత్సరము కార్తీక. అక్షరములు చక్కగాలేనందున, దీని వివరములు తెలియ వచ్చుటలేదు.

Fol.4(b): Blank

M.1441 తాడమర్రి తాలుకాకు సంబంధించిన దానపత్ర, శిలాశాసన నకళ్ళు (Transcripts of the stone inscription, Dana-pattas etc relating to Tadamarri Taluk)

Fol.5(a):

Fol.5(b): Blank

Fol.6: This is said to be the copy of the stone inscription on a pial adjacent to the Garuda pillar of Hanumantaraya temple in Tadimarri. It is dated S.S.1621 (A.D.1699) Pramadi Chaitra Suddha Dwadasi. The details of it are not cleary known owing to the injured condition of the folio.

ఇయ్యది తాడిమర్రిలో హనుమంతరాయ దేవాలయ గరుడస్తంభ అరుగుపై నుండు శిలాశాసన నకలు. దీనికాలము శా.శ.1621 (క్రీ.శ.1699) ప్రమాధి సంవత్సరము చైత్ర శుద్ధ ద్వాదశి శాసనము వ్రాయబడిన ఫోలియో శైథిల్యమగుటచే అందలి వివరములు చక్కగా దెలియవచ్చుట లేదు.

Fol.7(a): The stone inscription is dated S.S.1628 (A.D.1706). It deals with the repairs carried out to the Fort at Tadimarri village and the construction of a deep moat full of water running round it by Kondappa nayani, son of Venkatappa nayani.

ఈ శిలాశాసన కాలము శా.శ.1628 (క్రీ.శ.1706) వెంకటప్పనాయని పుత్రుడైన కొండప్పనాయనిగారు తాడిమర్రి గ్రామాన నుండు కోటను బాగుచేసిన వివరములిందు వ్రాయబడినవి.

Fol.7(b): This seems to be towards the west of the temple at Fort. In S.S.1448 (A.D.1526) Kshaya Chaitra Suddha Ekadasi, Sankarappa is said to have issued this bhoodana

sasanam in favour of barber Chennappa, the player on pipe in Tadimarri Chennakesavadeva temple. It records the extent of the chenu given to the hereditary and eternal enjoyment of the latter for making his services available to the above temple.

ఈ శాసనము కోటలో దేవాలయమునకు పడమటి వైపున్నట్లు చెప్పబడినది. శా.శ.1448 (క్రీ.శ.1526) క్షయ సంవత్సరము చైత్ర శుద్ధ ఏకాదవి కాలమందు శంకరప్ప తాడిమర్రిలో మంగలచెన్నప్పకు ఆచంద్రార్కస్థాయి గాను పుత్రపారం పర్యంగాను సర్వమాన్యంగానిచ్చిన చేను పరిమితి నిందు చెప్పబడియున్నది.

Fol.8-9(a): Transcript of the dana-patta relating to Tadimarri. In. S.S.1637 (A.D.1715) Manmadha Vaisakh, Krishnamacharya, son of Tirumalacharya and grandson of Venkatacharya was favoured with a dharma sasanam of Tirumalappa nayani, son of Kondappa nayani and grandson of Venkatapati nayani. It speaks of Tirumalappa nayani as having granted the village of Raghavapalle, hamlet of Mustum village to the eternal and hereditary enjoyment of the donee.

తాడిమర్రి తాలూకాలోని దానపత్ర నకలు. శా.శ.1637 (క్రీ.శ.1717) మన్మధ సంవత్సర వైశాఖ మాసమందు వెంకటపతి నాయని పౌత్రుడైన యిమ్మడి కొండప్పనాయని పుత్రుడైన తిరుమలప్ప నాయనిగారు పెరుగంటి వెంకటాచార్యుల పౌత్రుడైన, తిరుమలాచార్యుల పుత్రుడైన కృష్ణమాచార్యులకు ముష్టూరు అనుగ్రామానికి నడిచె మజరా రాఘవపల్లి అను గ్రామమును ఆచంద్రార్కస్థాయిగాను పుత్రపౌత్ర పారంపర్యంగాను అనుభవించుటకు సర్వమాన్యం చేసి యిచ్చినట్లు యిందు చెప్పబడినది.

Fol.9(b): Blank

Fol.10: Two inscriptions one in modi script and the other in Persian are available in this folio which is very much injured.

Fol.11 : Here can be seen an incomplete and injured inscription in Persian scirpt.

M.1442 యాడకి (Yadaki)

Fol.12-13(b) : This seems to be the transcript of the dana-patta at the hands of the priest, Raghavacharya of Yadaki village. During the reign of Sadasivadevaraya in S.S.1481 (A.D.1559) Siddharti Ashada Suddha Ekadasi Timmanayani garu, son of Timmanayani is said to have given this dana-patta to Tirumalayya, son of Avubalayya. The purpose of it is not clear owing to the injured condition of that folio.

యాడకి తాలూకాలో సదరు గ్రామమందున్న అర్చకులు రాఘవాచార్యుల వద్దవున్న దానపత్ర నకలు. శ్రీ సదాశివ దేవరాయల కాలమందు శా.శ.1481 (క్రీ.శ.1559) సిద్ధార్థి సంవత్సరము ఆషాఢ శుద్ధ ఏకాదశి కాలమందు తిమ్మానాయనిగారి పుత్రుడైన తిమ్మానాయనిగారు అవుబళయ్య కుమారుడగు తిరుమలయ్యకు దానపత్ర మిచ్చినట్లు చెప్పబడినది. ఫోలియో శిథిలమై యుండుటచే దీని వివరములు పూర్తిగా దెలియరాకున్నవి.

M.1443 మిడతూరు (Midathuru)

